ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us:
www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-12-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 304 పేజీలు: 12 వెల: 6.50



గురువారం సాయంత్రం ఢిల్లీలోని పాలం విమానాశ్రయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఘనస్వాగతం పలికిన ప్రధాని మోడీ

# ఢిల్లీలో పుతిన్

- రష్యా అధ్యక్షునికి పాలం విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ
- సాదర ఆలింగనంతో తన గౌరవాన్ని ప్రకటించిన ప్రధాని
- ప్రత్యేక వాహనంలో కలిసి ప్రయాణించిన ఇద్దరు అధినేతలు
- రాత్రి పుతిన్‌కు అపూర్వరీతిలో విందు ఇచ్చిన మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ఏడుదశాబ్దాలుగా రెండుదేశాలమధ్య ఆర్థిక, వాణిజ్య, రక్షణ సంబంధాలు ధృఢంగా ఉన్న క్రమంలో రష్యా అధ్యక్షుడు భారత్‌లో పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. గురువారం సాయంత్రం 6.35 గంటలకు పుతిన్ ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ ఎదురేగి ఎయిర్‌పోర్టులో పుతిన్‌ను ఆలింగనం చేసుకుని ప్రత్యేక వాహనం వద్దకు తోడ్కొని వచ్చారు. అనంతరం ఇరువురు అగ్రనేతలు ఒకే కారులో అక్కడినుంచి బయలుదేరారు. ప్రధాని సొంతకారులోనే పుతిన్ రావడం ఆశ్చర్యంకలిగించింది. గత ఏడాది జులైలో ప్రధానిమోడీ రష్యా పర్యటన సందర్భంగా పుతిన్ చూపిన గౌరవాభిమానాలకు ధీటుగా భారత్‌లో మోడీ పుతిన్‌కు సాదర స్వాగతం పలికారు. రాత్రి ప్రధానిమోడీ రష్యా అధ్యక్షుడికి ప్రైవేటు విందును ఏర్పాటుచేసారు. శుక్రవారం రాష్ట్రపతి >>2

ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో

## నేడు పుతిన్, మోడీ చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** 2 రోజుల పర్యటన కోసం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీలోని పాలం ఎయిర్‌పోర్ట్‌లో ఆయనకు ప్రధాని నరేంద్ర మోడీ ఘన స్వాగతం పలికారు. ఇద్దరు నేతలు శుక్రవారం భారత్ రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర భేటీలో పాల్గొంటారు. ఈ సమావేశానికి హైదరాబాద్ హౌస్ వేదిక కానున్నది. దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఈ భవనంలో ప్రపంచ నేతలు, రాయబారులు సమావేశవుతుంటారు. ఈ భవనం ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన హైదరాబాద్ చివరినవాబ్ మీర్‌ఉస్మాన్ అలీఖాన్‌కు చెందింది. ఈ భవనాన్ని నిజాం రాజు ఎంతో ఇష్టంగా కట్టించుకున్నారు. చరిత్రలోకి >>2

# 6 కంపెనీలకు ఎస్ఐపిబి ఆమోదం

విశాఖ పరిధిలో రూ. 1.69 లక్షల కోట్లు, అమరావతిలో రూ. 87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ. 73వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలు

సిఎం అధ్యక్షతన జరిగిన సమావేశంలో కీలక నిర్ణయాలు


గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఎస్ఐపిబి సమావేశం దృశ్యం

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించే దిశలో రాయితీలు ప్రోత్సాహకలు అధికంగా ఇవ్వాలని సిఎం చంద్రబాబు తెలిపారు. జాతీయ,అంతర్జాతీయంగా అత్యంత భారీగా పెట్టుబడుకు అనుకూల రాష్ట్రం ఎపి అన్నారు. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సిఐఐ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 50 శాతానికిపైగా ఆమోద ప్రక్రియలోకివచ్చాయని, 45 రోజుల్లోగా వీటికి శంకుస్థాపన జరిగేలా చూడాలని సిఎం చంద్రబాబు అధికారులనుఆదేశించారు. సిఎం అధ్యక్షతన గురువారం సచివాలయంలో >>2

## అమరావతికి త్వరలోనే అధికారిక గుర్తింపు

చట్ట సవరణకు చకచకా అడుగులు

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఇక అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు అఫీషియల్ రాజధాని కానున్నది. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రాజధాని ఉండాలని అమరావతికి శంఖుస్థాపన చేశారు. ప్రపంచ స్థాయి రాజధానిగా చేయాలని.. అమరావతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. కానీ అధికారికంగా ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధాని అని ఎపి పునర్వవస్థీకరణ చట్టంలోలేదు. ఈ నేపథ్యంలో అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణచట్టంలో సవరణచేయడానికి ఇప్పటికే కేంద్రం న్యాయ శాఖ అమోదం >>2

అఖండ-2 వాయిదా 2లో


గురువారం నెల్లూరులో కురిసిన భారీ వర్షానికి చెరువుల్లా మారిన రోడ్లు, నీటమునిగిన వాహనాలు


# నెల్లూరు జిల్లాలో కుండపోత

జలదిగ్బంధంలో నగరం

దిత్వా ప్రభావంతో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** గురువారం ఉదయం ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చి ఉరుములు మెరుపులతో భారీ నుంచి అతి భారీ వర్షం పడింది. దీంతో ఎటుచూసినా నగరం మొత్తం జలమయం అయిపోయింది. ఇప్పటికే 2 రోజులు నుండి కురుస్తున్న వర్షాలకే లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవ్వగా గురువారం ఉదయం పడిన వర్షానికి వాగులు మొత్తం పొంగిపోయాయి. ప్రాణనష్టంలేకుండా ఉండేందుకు ప్రజలకు >>2



గురువారం రాత్రి ప్రధాని మోడీ తన అధికార నివాసంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయిన దృశ్యం

# నేడు పుతిన్, మోడీ చర్చలు

>> వెళ్లే.. బ్రిటీష్ పాలకులు తమ రాజధానిని కోల్‌కతా నుంచి ఢిల్లీకి తరలించారు.ఆ సమయంలో పలువురు రాజులు తమకు కొత్త రాజధానిలో భవనాలు ఉండాలని భావించారు. ఇందు కోసం అలీఖాన్ ప్రస్తుత రాష్ట్రపతి భవన్ పక్క ఉన్న ప్రిన్సెస్ పార్క్ ప్రాంతంలో స్థలం కావాలని బ్రిటీష్ పాలకులను కోరారు. అయితే, ఈ అభ్యర్థనను అంగీకరించిన బ్రిటీష్ ప్రభుత్వం.. కింగ్స్ వే (రాజ్‌పథ్) వివరలో కింగ్ జార్జ్ వీ విగ్రహం చుట్టూ హైదరాబాద్, బరోడా, పాటియాలా, జైపూర్, బికనీర్ పాలకులకు భూమిని కేటాయించింది.

నిజాం రాజు, బరోడా రాజు తమ ప్యాలెస్‌ల నిర్మాణ బాధ్యతలను అప్పటి ప్రఖ్యాత ఆర్కిటెక్ట్‌గా పేరుపొందిన ఎడ్విన్ లుటియెన్స్‌కు అప్పగించారు. దాంతో ఆయన 8.2 ఎకరాల స్థలంలో హైదరాబాద్ హౌస్‌ను సీతాకోకచిలుక ఆకృతిలో నిర్మించారు. రెక్కలు పక్క రోడ్లతో కలిసిపోయేలా తీర్చిదిద్దారు. ఈ భవనం దేశ రాజధాని నగరంలో అత్యంత గొప్ప కట్టడంగా ఒకటిగా నిలిచింది. 1920లోనే సుమారు 2లక్షల పౌండ్ల వ్యయంతో నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనం విలువ రూ.170 కోట్లు. ఈ భవనంలో తన వైభవానికి తగ్గకుండా నిజాం నవాబు కట్టించారు.

ఈ భవనంలో 36 గదులు, ఆరు బైల్ బాత్‌రూంలు, ప్రాంగణాలు, తోరణాలు, అద్భుతమైన మెట్ల మార్గాలు, ఫౌంటెన్స్‌తో లుటియెన్స్ నిర్మించారు.ఈ భవనంలో వైస్రాయ్ హౌస్ నుంచి కేవలం మధ్యలో ఒక గోపురం డిజైన్‌ను తీసుకున్నారు. ఈ ప్యాలెస్‌లో మహిళల కోసం ప్రత్యేక గదులతో కూడిన ఒక అంతఃపురం సైతం ఉండేది. 1947లో భారతకు స్వాతంత్య్రం వచ్చిన తర్వాత హైదరాబాద్ సంస్థానం 1948లో భారత్‌లో విలీనమైంది. ఆ తర్వాత హైదరాబాద్ నిజాం నవాబు ఎంతో ఇష్టంగా కట్టించుకున్న ఈ భవనం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.

1974లో విదేశాంగ శాఖ స్వాధీనం చేసుకొని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దింది. అశోక్ రోడ్‌లో ఉన్న ఈ భవనం ఆ తర్వాత ప్రధానమంత్రి అతిథి గృహంగా మారగా.. ఈ భవనం అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, యూకే ప్రధాని గోర్డాన్ బ్రౌన్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వంటి ప్రపంచ నేతలకు ఆతిథ్యం ఇచ్చింది. తాజాగా ఈ హైదరాబాద్ హౌస్ మరోసారి విశేషంగా మారింది. రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య శుక్రవారం చర్చలు జరగనున్నాయి.

# ఢిల్లీలో పుతిన్

>> ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలుసుకున్న తర్వాత సదస్సు ప్రారంభం అవుతుంది. భారత్ నిర్వహించే అత్యున్నతస్థాయి సదస్సులు ద్వైపాక్షిక భేటీలకు వేదికగా ఉన్న హైదరాబాద్ హౌస్‌లోనే పుతిన్, మోడీల భేటీజరుగుతున్నది. ఉదయాన్నే రాజ్‌ఘాట్‌కు వెళ్లి మహాత్మాగాంధీకి నివాళులర్పించిన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక భేటీ జరుగుతుంది. 27 గంటలపాటు కొనసాగే పుతిన్ పర్యటనకు కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లుచేసిన సంగతి తెలిసిందే. సదస్సునుంచే రష్యా అధ్యక్షుడు పుతిన్ తమ దేశ ఛానల్ రష్యా ప్రభుత్వ టివి ఆర్‌టీవీ భారత ప్రసారాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. సదస్సు, ఇతర ముఖ్య కార్యక్రమాల తర్వాత పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో పుతిన్ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందుకు పుతిన్ హాజరవుతారు. పుతిన్ సుదీర్ఘకాలం తర్వాత రావడంతో ఆయన వెంట అతిపెద్ద బిజినెస్ టైకూన్ల గ్రూప్‌ను కూడా తీసుకొచ్చారు. రష్యాతో జరుగుతున్న వాణిజ్యంలో గత కొంతకాలంగా ఉన్న లోటు భర్తీ అయ్యేందుకు ప్రస్తుత పుతిన్ పర్యటన దోహదంచేస్తుందని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. రక్షణ, ఇంధన, వాణిజ్యరంగాల్లోనే ఉన్న కీలక సమస్యలు, సవాళ్లపై ఈ భేటీలో చర్చిస్తారు. అలాగే లెక్కకు మించిన సంఖ్యలో ఎంఒయులు కూడా జరుగుతాయని అంచనా. షిప్పింగ్ రంగంలోనే ఒప్పందాలు అత్యధికంగా ఉంటాయని తెలుస్తోంది. పుతిన్‌వెంట వచ్చిన రక్షణమంత్రి ఆండ్రీ బెలూసోవ్ భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌యుద్ధం కారణంగా రష్యాతో జరిగిన ఎస్-400 డీల్‌లో సరఫరా జాప్యం కావడంపై చర్చలు జరుపుతారు. ఐదు వందల కోట్ల డాలర్ల డీల్‌ను 2018లోనే సంతకంచేసారు. ఆపరేషన్ సింధూర్‌లో ఈ ఆయుధాలే కీలకపాత్రపోషించాయి. భారత్‌కు తమ దేశం ఎస్‌యు-57 ఐదోతరం యుద్ధవిమానాలు సరఫరాకు ఒప్పందం జరుగుతుందని క్రెమ్లిన్‌ప్రతినిధి డిమిత్రీ పెస్కోవ్ వెల్లడించారు. పాశ్చాత్యదేశాల యుద్ధవిమానాలకు ధీటుగా వీటిని రూపొందించారు. రాఫెల్, ఎఫ్-21, ఎఫ్/1-18, యూరోఫైటర్ టైఫూన్ వంటి వాటికంటే శక్తివంతంగా రూపొందించారు. అలాగే అమెరికా ఆంక్షల కారణంగా రష్యా ముడిచమురు కొనుగోళ్లు తగ్గడంపైనా భేటీలో చర్చకు వస్తుందని అంచనా. అమెరికా తన ఆంక్షలతో రష్యా ముడిచమురు కొనుగోలుచేసినందుకు 50శాతం అదనపు సుంకాలు విధించిన క్రమంలో ఇపుడు పుతిన్ పర్యటన అత్యంత విజయవంతంగా ఈచర్చల ప్రస్తావనకు వస్తుందని విదేశాంగనిపుణులు చెపుతున్నారు. ఢిల్లీపోలీసులు పుతిన్ పర్యటన సందర్భంగా ఐదువేల మందితోబందోబస్తు ఏర్పాటుచేసారు. సెంట్రల్,న్యూఢిల్లీ జిల్లాల్లో మొహరించారు. ఐదు అంచెల భద్రతా వ్యవస్థను స్వాట్ టీమ్స్, యాంటి టెర్రర్ స్క్వాడ్‌త, స్నిఫర్స్, క్విక్ రియాక్షన్ టీమ్‌లు, యాంటీడ్రోన్ మెకానిజమ్, హైడెఫినిషన్ సిసిటివి గ్రిడ్‌లు, టెక్నికల్ సర్వైలెన్స్ వ్యవస్థలతో మొత్తం పుతిన్ పర్యటనలో ఎలాంటి చిన్న సంఘటన కూడా జరగకుండా ఏర్పాట్లుచేసారు.

## ముందే పోలవరం సిద్ధం: మంత్రి నిమ్మల

**ఏలూరు/పోలవరం, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఆంధ్రుల జీవనాడి, రాష్ట్ర ప్రజలకు వరం అయిన పోలవరం ప్రాజెక్టును ముందుగా నిర్ణయించిన గడువు 2027 డిసెంబరు కన్నా ముందుగానే, అదే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలు నాటికే పూర్తిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు పనులను, పురోగతిని ఆయన గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు పవిత్ర గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేసే విధంగా అధికారులు, ఇంజనీరింగు నిపుణులు, నిర్మాణ ఏజెన్సీలు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశానికి ముందు ప్రాజెక్టు పరిధిలోని గ్యాప్ 1 లో ప్రధాన డ్యామ్ రాక్ ఫిల్లింగ్ పనులు, గ్యాప్ 2 లో డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు, కుడి కాలువ అనుసంధానం పనుల్లో భాగంగా జంట సొరంగాల్లో జరుగుతున్న క్లిష్టమైన లైనింగ్ పనులను మంత్రి స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన సమాధానాలకు, గడువు ఆధారంగా జరుగుతున్న పనులకు పూర్తి సంతృప్తి చెందారు. వారిని మనస్ఫూర్తిగా అభినందించి 2027 డిసెంబరు కంటే ముందుగా పుష్కరాలకు పూర్తి చేస్తే ఒక చరిత్ర సృష్టించిన వాళ్ళమవుతామని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ దయాఫ్రంవాల్ నేటికి 950 మీటర్లు నిర్మాణం జరిగి 75 శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. 20142019 హయాంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేసిన 72 శాతం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 17 నెలల కాలంలో పూర్తి చేసిన 12 శాతం పనులు కలుపుకొని నేటికి పోలవరం ప్రాజెక్ట్ పనులు 88 శాతం పూర్తి చేసినట్లు ఆయన వివరించారు.



గురువారం నెల్లూరులో కురిసిన భారీ వర్షానికి నీటమునిగిన కాలనీలు

# నెల్లూరు జిల్లాలో కుండపోత

>> ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్న అధికారులు ఇప్పటికే కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఉన్నారు. గత రెండు రోజులు నుండి ఎడతెరపి లేకుండా నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ఆత్మకూరు బస్టాండ్, విజయమహల్ గేటు, రామలింగాపురం, మాగుంట లేఔట్ నందు నిలిచిన వర్షపు నీరును ఎప్పటికీ అప్పుడు యుద్ధప్రాతిపదికన మోటార్ల సహాయంతో వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించి వాహన చోదకులకు, ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వెంటనే అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో నెల్లూరు, జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరు నగరం, గ్రామీణంలో బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం పడుతోంది. దీంతో నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లాలోని వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో చెరువులు నిండి జాతీయ రహదారిపైకి వరద ప్రవాహం చేరింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. నెల్లూరులోని పేరారెడ్డిపల్లి, బీసీ కాలనీల్లోని ఇళ్లలోకి వరద చేరింది. దీంతో వాళ్లని సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్నారు. ఇలాగే మరో రెండు రోజులు వర్షం పడితే జిల్లాకు తీవ్ర నష్టం చేకూరే అవకాశం ఉంది. ఇప్పటికే అధికారులు అప్రమతం అవ్వడంతో నెల్లూరులో కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు జిల్లా అధికార బృందంతో పర్యటిస్తూ ఎక్కడ నీళ్లు నిల్వ ఉండకుండా వెంటనే చర్యలు తీసుకుంటున్నారు.

# అధికారిక గుర్తింపు

>> తెలిపింది. ఈ సవరణ బిల్లు కేంద్ర మంత్రివర్గ సమా వేశంలో ఆమోదం పొంది.. ఈ నెల లోనే పార్లమెంటు శీతకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం. పార్లమెంటు ఆమోదం పొందిన తర్వాత అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అధికారికంగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. కాగా దాదాపు ఐదేళ్లుగా స్తంభించిపోయిన అమరావతి రాజధాని చట్టబద్ధత ప్రక్రియను ఓ కొలిక్కి తీసుకురావడానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి అధికారికంగా చట్టబద్ధత కల్పించేందుకు ఎపి పునర్విభజన చట్టం2014లోని సెక్షన్ 5(2)ను సవరించాలి. ఈ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. న్యాయ శాఖ ఆమోదం పొంది.. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి బిల్లు సిద్ధంగా ఉంది. కాగా, 2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వం రాజధానుల బిల్లు తీసుకొచ్చింది. అయితే దీన్ని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసి.. అమరావతిని ఆంధ్రప్రదేశ్ అధికారిక, ఏకైక రాజధానిగా గుర్తించాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఈ విషయమై సిఎం చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోడీతో పలుమార్లు చర్చించారు. దీంతో అమరావతి చట్టబద్ధత ప్రక్రియలో వేగం పుంజుకుంది. కాగా, ఎపిలో ప్రభుత్వం మారితే రాజధాని అమరావతి ఉంటుందా లేదా అమరావతి రైతులను ఇన్ని రోజులు వెంటాడింది. రాష్ట్ర ప్రజల్లో కూడా ఇదే సందేహం ఉంది. ఎట్టకేలకు రాజధాని చట్టబద్ధతకు అడుగులు పడుతున్న వేళ అమరావతి రైతులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు రెండో దశ భూసేకరణ తప్పదని ఇటీవల సిఎం చంద్రబాబు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్‌సిటీ వంటి వాటికి భూములు అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో రెండో దశ భూసేకరణకు సంబంధించి చర్చించారు. 7 గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది.

## గ్రామ స్వరాజ్య స్థాపనకు కూటమి ప్రభుత్వం అడుగులు
### సంస్కరణలతో 10 వేల మందికి పదోన్నతులు: డిసిఎం పవన్

**చిత్తూరు, డిసెంబరు 4 ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం రాష్ట్రంలోని ఎన్డీఎ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని డిప్యూటీ సిఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ అన్నారు. చిత్తూరులో గురువారం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పాల్గొని చిత్తూరులో నిర్మించిన డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయంను ప్రారంభించడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసులను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపనలో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించి డివిజన్ స్థాయిలో డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో రాష్ట్రానికి సహాయ సహకారాలు అందుతున్నాయని, సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీఎ కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో పలు సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖకు చెందిన డిడిఓ, డిఎల్‌పిఓ, ఏఎపిడి, డ్వామా ఇతర అధికారులు సేవలు అందించనున్నారన్నారు. జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ విభాగాలను ఏకీకృతం చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారిని డిప్యూటీ డైరెక్టర్‌గా మార్చడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ సంస్థలను పటిష్టం చేయడానికి ఒక ప్రత్యేక ఐటి వింగ్‌ను ఏర్పాటు చేశామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ విఆర్ కృష్ణతేజ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై పాలనాపరమైన సంస్కరణల్లో భాగంగా జిఓఎంఎస్‌నెం.57, 58లను తీసుకురావడం జరిగిందన్నారు. మండల స్థాయిలో అభివృద్ధి శాఖకు ఎంపిడిఓలు, రెవెన్యూ శాఖకు తహసిల్దారు, పోలీసు శాఖకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు వుంటారన్నారు. వీరికి సంబంధించి రెవెన్యూ, పోలీసు శాఖలకు మాత్రమే డివిజనల్ కార్యాలయాలు వుంటాయని, ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులతో ఇకపై పంచాయతీరాజ్ శాఖకు సైతం ఒక డివిజనల్ స్థాయి అధికారి వుంటారన్నారు.

# అన్ని వర్గాలను మోసగిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం : జగన్

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి పేరిట ఏపీ చంద్రబాబు ప్రభుత్వం అన్ని వర్గాలను దారుణంగా మోసగిస్తుందని వైసిపి అధినేత వైఎస్.జగన్ అన్నారు.రాష్ట్రంలో చంద్రబాబు చేసానని చెబుతున్న అభివృద్ధి ఎక్కడా కన్పించదన్నారు.రాష్ట్రంలో అవాస్తవాలు,వాస్తవాలు ఏలా ఉన్నాయో ప్రజలకు వివరించాల్సి అత్యవశ్యకత ఉందన్నారు. నాణేనికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది ” అని . గురువారం ఉదయం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో‘ సేవ్ ఆంధ్రా‘ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు.

నాణేనికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు.

# చిలకలూరిపేట వద్ద రోడ్డు ప్రమాదం
## అక్కడికక్కడే నలుగురు మృతి

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), డిసెంబరు 4. ప్రభాతవార్త:** గుంటూరు నుంచి ఒంగోలు వెళుతున్న కారు చిలకలూరిపేట బైపాస్ వద్ద ట్రాలీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోయారు. కారులో ఆరుగురు ప్రయాణిస్తున్నారు. ఇద్దరికి తీవ్ర గాయాలయి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మరణించిన వారిని భౌతికకాయాలను స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించి నివాళులర్పించారు .రూరల్ సీఐ సుబ్బనాయుడు ఆధ్వర్యంలో మరణించిన వారి వివరాలు తెలుసుకుంటున్నారు .సంఘటన జరిగిన వెంకటనే సంఘటన స్థలానికి రూరల్ సీఐ సుబ్బరాయుడు రూరల్ ఎస్సై అనిల్ కుమార్ నాదెండ్ల ఎస్సై పుల్లారావు వెళ్లి ట్రాలీ నుంచి కారును బయటకు తీశారు. ఇద్దరు అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్నారు. వారిద్దరు చనిపోయిన వారిలో ఉన్నారు.

# అత్యంత విలక్షణంగా రాజధాని భవన నిర్మాణాలు
## రాజధానిలో గవర్నర్ నివాసం లోక్ భవన్ నిర్మాణానికి అథారిటీ ఆమోదం

**విజయవాడ డిసెంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిని ఓ క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దనున్నట్టు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించే ప్రతీ భవనం విలక్షణంగా ఉండాలని ఆయన సూచించారు. నిర్మించే ప్రతీ భవనం ప్రస్ఫుటంగా కన్పించే విధంగా, పచ్చదనంతో అలరారేలా నిర్మించాలని పేర్కొన్నారు. రాజధాని నగరంలో భవనాల డిజైన్ల కోసమే గతంలో విస్తృతంగా అధ్యయనం నిర్వహించామని సిఎం స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశమైంది. సీఆర్డీఏ, ఎడిసి ప్రతిపాదించిన కొన్ని అంశాలకు ఆమోదాన్ని తెలియచేసింది. అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో గవర్నర్ నివాస సముదాయం లోక్‌భవన్ నిర్మాణం కోసం చేసిన ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. రూ.169 కోట్ల వ్యయంతో లోక్ భవన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. రూ. 165 కోట్ల వ్యయంతో ఎపి జ్యూడిషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అలాగే 2024-25 వార్షిక గణాంకాల నివేదికలకు ఆమోదంతెలిపింది. అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు నాబార్డునుంచి రూ.7,380 కోట్ల రుణాన్ని తీసుకునేందుకు సిఎం అధ్యక్షతన సీఆర్డిఏ అథారిటీ అంగీకారాన్ని తెలిపింది. ఇ3 సీడ్ యాక్సెస్ రహదారిని ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారితో అనుసంధానించేందుకు రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అథారిటి ఆమోదాన్ని తెలియచేసింది.

**తెలుగు ప్రజల ప్రాజెక్టుగా ఎన్టీఆర్ విగ్రహం..**

రెండో విడత భూసమీకరణకు సంబంధించిన నోటిఫికేషన్, ఎల్పీఎస్ ప్రణాళికలకు ముఖ్యమంత్రి ఆమోదాన్ని తెలిపారు. ప్రస్తుతం రాజధాని పరిధిలో చేపట్టిన నిర్మాణాల్లో 85 పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వ భవనాలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అఖిల భారత సర్వీసు అధికారులు, జడ్జిలు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస భవనాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా, ఎల్పీఎస్ లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన లాంటి వేర్వేరు పనులు వేగంగా జరుగుతున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యతపై ఎక్కడా రాజీ వద్దని తేల్చిచెప్పారు.

# అఖండ 2 విడుదల వాయిదా: ప్రకటించిన నిర్మాణ సంస్థ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 వాయిదా పడింది. ఈ సినిమా విడుదలపై కొన్ని గంటలుగా సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం సమస్యల్లో చిక్కుకున్నట్లు సమాచారం. గురువారం రాత్రి ప్లాన్ చేసిన ప్రీమియర్ షోలను చిత్ర బృందం రద్దు చేయడంతో బాలయ్య అభిమానులు భారీ షాక్‌కు గురయ్యారు. ఈ చిత్రం విడుదలను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. కాగా, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఈ సినిమా ప్రీమియర్లతోపాటు టికెట్ ధరల పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అఖండ 2 సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జిఎస్‌టీతో కలిపి), మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 (జిఎస్‌టీతో కలిపి) ధర పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. డిసెంబరు 4న రాత్రి 8 గంటల షోకు కూడా అనుమతి ఇచ్చింది. ప్రీమియర్ షో టికెట్ ధరను రూ.600గా (జిఎస్‌టీతో కలిపి) నిర్ణయించారు. అయితే, పెంచిన ధరలు కేవలం మూడు రోజులే అమల్లో ఉంటాయి. కాగా, పెంచిన ధరల ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం మూవీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు వెళ్లనుంది. చిత్ర పరిశ్రమలో సినీ కార్మికుల సంక్షేమం కోసం ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. ఫిల్మ్ డెవలమెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డిసి) ఇందుకోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరిచింది. ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఖాతాను లేబర్ కమిషనర్

# 6 కంపెనీలకు ఎస్‌ఐపిబి ఆమోదం

>> 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం జరిగింది.ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద 6 కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్‌ఐపిబి) ఆమోదం తెలిపింది. రూ.20,444 కోట్ల విలువైన పెట్టుబడులకు 13వ ఎస్‌ఐపిబి ఆమోదం తెలిపింది. దీంతో 56,278 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఎస్‌ఐపిబి ఆమోదం తెలిపింది. అలాగే విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలపై సిఎం సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు మాట్లా డుతూ...

‘ఎపి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని చూసే ప్రముఖసంస్థలు పెద్దఎత్తున ఎపికివస్తున్నాయి. కంపెనీలు స్థాపించడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. ఆయా కంపెనీలకు అవసరమైన నీరు, విద్యుత్, భూమి వంటి సౌకర్యాలను కల్పిస్తున్నాం. వాటి విషయంలో పారదర్శకత పాటిస్తుండడం వల్లనే ప్రాజెక్టులు ఎపికి వస్తున్నాయి. గత పాలకులు సింగపూర్ లాంటి దేశాన్నే ఇబ్బందులు పెట్టారు. ఆ దేశ కంపెనీలను ఇబ్బంది పెట్టారు. అలాంటి పరిస్థితులుంటే రాష్ట్రానికి పెట్టుబడులు రావు. అంతర్జాతీయ స్థాయిలో చెడ్డ పేరువస్తుంది. మనం ఆ బ్యాడ్ ఇమేజ్ ని చెరిపేస ఎపికి బ్రాండ్‌ఇమేజ్ తీసుకువచ్చాం. అందుకే ఇటీవల మనం నిర్వహించిన పెట్టుబడులసదస్సుకు మంచి స్పందన వచ్చింది” అని సిఎం అభిప్రాయపడ్డారు.

**ప్రభుత్వ యంత్రాంగం కూడా నైపుణ్యాలు పెంచుకోవాలి..**

‘ఆమోదం పొందిన యూనిట్లు, పరిశ్రమలు నిర్దేశిత గడువులోగా ఏర్పాటు చేయాల్సిందే. దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలి. వివిధ రంగాల్లో ఏపీని అభివృద్ధి చేయాలని చూస్తున్నాం. అలాగే రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం కూడా పూర్తిగా టెక్నాలజీపై గ్రిప్ పెంచుకోవాలి. లేకుంటే మనం వెనుకబడిపోతాం. ఇదే కాకుండా... భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలోని యువతను సిద్ధం చేయాలి. ఈ మేరకు వివిధ రంగాల్లో వారిని నైపుణ్యాలు అందించేలా చూడాలి. లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ, గ్రీన్ ఎనర్జీ యూనివర్సిటీ వంటివి ఏర్పాటు చేయాలి. క్వాంటం వ్యాలీకి అడ్వైజరీ బాడీని నియమించండి. మెంటరింగ్, మోనిటరింగ్, వెంచర్ క్యాపిటల్ కోసం ఇది పనిచేయాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనేది స్టార్టప్‌లకు ఓ మెంటార్ గా వ్యవహరిస్తుంది. క్వాంటం వ్యాలీలో నిర్మించే 6 క్వాంటం టవర్లలో రెండు టవర్లను క్వాంటం అల్గారిథం డెవలప్మెంట్ కోసం... మరో రెండు టవర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డెవలప్మెంట్ కోసం కేటాయించండి. పర్యాటక కేంద్రాలకు ప్రచారం కల్పించండి. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఆతిథ్య రంగంలోనూ, పర్యాటక రంగంలోనూ రావాలి. విశాఖ కాపులుప్పాడలో హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ల కోసం 50 ఎకరాలు కేటాయించండి. దీనికి అవసరమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ప్రాజెక్టు స్థాయిని బట్టే ప్రోత్సాహకాలు అందాలి. లార్జ్, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులుగా వర్గీకరించాలి. మనం ఇచ్చే ప్రోత్సాహకాలు ఎస్క్రో ఖాతాకు జమ చేసే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలి.”అని సిఎం సూచించారు.

**సావరిన్ ఫండ్ ఏర్పాటు చేద్దాం..**

‘ప్రభుత్వ రంగ సంస్థలే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. యూఎఇ, దుబాయ్, సహా మరికొన్ని దేశాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు లక్షల కోట్ల రూపాయలతో సావరిన్ ఫండ్ ఏర్పాటు చేసుకున్నాయి. దీంతో ప్రభుత్వ కంపెనీలతోనే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఎపి కూడా ఆ స్థాయికి రావాలి. రూ.500 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం సావరిన్ ఫండ్ ఏర్పాటు చేయాలి. లైవ్ స్టాక్ పరిశ్రమ రూ. 8 లక్షల కోట్లకు చేరాలన్నదే మన లక్ష్యం. ఆ దిశగా మార్గదర్శకాలు రూపొందించండి. హార్టికల్చర్ ఉత్పత్తులను ఎగుమతులు చేసేలా రైల్, రోడ్, ఎయిర్, వాటర్ కనెక్టివిటీ కూడా పెరగాలి.”అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**పరిశీలన తర్వాతే అనుమతులు: మంత్రి నారా లోకేష్..**

ఎస్‌ఐపిబి సమావేశంసందర్భంగా మంత్రి నారా లోకేష్‌మాట్లాడుతూ... ‘పెట్టుబడులుపెట్టే ప్రతి కంపెనీని పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతివ్వాలని మంత్రి చెప్పారు. ఇదే సమయంలో పరిశ్రమ ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని మంత్రి లోకేష్ సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని.. ప్రభుత్వ సమయం, కంపెనీల సమయం వృధా కాకుండా పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని లోకేష్ సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు టిజి భరత్, పి.నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, అనగానిసత్యప్రసాద్ హాజరయ్యారు. మంత్రులు బిసి జనార్ధన్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నా యుడు వర్చువల్‌గా హాజరయ్యారు. సిఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

05-12-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, కృష్ణ పక్షం
కృ.పాడ్యమి రా.12.58
రోహిణి ఉ.11.47, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : సా.4.29-5.53
దు.ఉ.8.27-9.22,
2) మ.12.21-1.06
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** పరిస్థితులు అనుకూలించవు. దుర భ్యాసాల వైపు మనస్సు మళ్ళకుండా జాగ్రత్తలు వహించండి.క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**వృషభం:** స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటమే పరోక్ష లాభంగా పరిణమిస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.దీర్ఘకాలిక ఋణాలు తీరతాయి.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాల వరంగా ఉపయుక్తం లేని బాధ్యతలు పెరుగుతాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**కర్కాటకం :** నిర్మాణాత్మకమైన నిర్ణయాలను అమలు చేయుటకు తగిన వ్యక్తులు కలుస్తారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**సింహం:** బరువైన కొన్ని బాధ్యతలను దించుకుంటారు. వెనువెంటనే కాకపోయినా మీ నిజాయితీకి గుర్తింపు వస్తాయి.

**కన్య:** వ్యాపారపరముగా చెప్పుకోదగిన లాభాలు రాకపోయినా నష్టాలు ఉండవు. ఉద్యోగములో స్థానము పదిలము.

**తుల :** ఆర్థిక సర్దుబాటులలో మీ వ్యూహాలు ఫలిస్తాయి. ప్రజా సంబంధాలు మెరుగ్గా ఉంటాయి. శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** మీ శక్తి సామర్థ్యములు ప్రతిభ, ఆకస్మికముగా చాలామందికి గుర్తుకు వస్తాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మంచి అవకాశమును గురించి గతములో చేసిన ప్రయత్నములు ఇప్పుడు అక్కరకు వస్తాయి. వాహన సౌలభ్యం కలదు.

**మకరం:** కోర్టు వ్యవహారములు రాజకీయ వ్యవహారములకు అనుకూలము. దూర ప్రాంతములలో వారికి సాయం చేస్తారు.

**కుంభం:**గృహ నిర్మాణ సంబంధమైన విషయములు స్వల్పమార్పులకు చోటు చేసుకుంటాయి. కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి.

**మీనం :** కుటుంబములోని వారి ఆరోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధకర్పులు సూచించు చున్నది. వస్తువులు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

05-12Pg3exHMNWJQETKP 3_05-12Pg3exHMNWJQETKP.qxd 05/Dec/25 12:14 AM Page 1



## కోర్టు అనుమతితో గ్లోబల్ ఆస్పత్రి సీజ్: డిఎస్పీ మహేంద్ర

**మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 4 ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్ దందా కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. మదనపల్లె కేంద్రంగా గ్లోబల్ ఆస్పత్రిలో నిర్వహించిన కిడ్నీ రాకెట్ కేసులో ఇప్పటికే అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు, డయాలసిస్ టెక్నీషియన్స్ మెహరాజ్, బాలరంగడు లను, వైజాగ్ కు చెందిన పిల్లి పద్మ, సత్య, సూరిబాబు, కడప కు చెందిన ఓటి అసిస్టంట్లు కొండయ్య, సుమన్ లను పోలీసులు అరెస్ట్ చేశారు.

కిడ్నీ రాకెట్ దందాకు కేంద్రం గా నిలిచిన గ్లోబల్ ఆస్పత్రిని సీజ్ చేసేందుకు పోలీసులు కోర్టు అనుమతి కోరారు. కోర్టు నుంచి అనుమతి రావడంతో గురువారం డిఎస్పీ మహేంద్ర, సీఐ లు మహ్మద్ రఫీ, రాజారెడ్డి, ఎస్ఐ రహీమ్, టీబి మెడికల్ అఫీసర్ డాక్టర్ శ్రీధర్ లు వెళ్లి గ్లోబల్ ఆస్పత్రిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్లోబల్ ఆస్పత్రిలో చట్ట విరుద్ధంగా కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరగడంతో వైజాగ్ కు చెందిన యమున అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందేనన్నారు. ఈ కేసులో ఇప్పటికీ 8 మందిని అరెస్ట్ చేశామని, సర్జరీ చేసిన బెంగుళూరు కు చెందిన డాక్టర్ అనంద్ పార్థసారథి పరారీలో ఉండడంతో గాలింపు చేపట్టామన్నారు.

# పెద్ద ఎత్తున ముందుకు వస్తున్న ఇన్వెస్టర్లు

### ఎస్ఐపిబి సమావేశంలో రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

### 13 సమావేశాల్లో రూ.8.20 లక్షల కోట్ల పెట్టుబడులు

### ప్రత్యక్షంగా 7,62,148 మందికి ఉద్యోగాలు



మంత్రులు కందుల దుర్గేష్, టిజి భరత్

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాత వార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సీబీఎన్ బ్రాండ్ తో పెద్ద ఎత్తున ఇన్వెస్టర్లు ముందుకు రాగా 18 నెలల్లోనే 20 లక్షల కోట్ల వరకూ పెట్టుబడులు సాధించగలిగామని మంత్రులు కందుల దుర్గేష్, భరత్ వెల్లడించారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ విభాగంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐపీబీలో ఆమోదం పొందిన పెట్టుబడులను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ జరిగిన 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందన్నారు. మొత్తం 26 సంస్థలకు రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 56,278 మందికి ఉద్యోగాలు దక్కుతాయని స్పష్టం చేశారు. ఇవే కాకుండా ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాల కింద మరో ఆరు కంపెనీలకు కూడా ఆమోదం తెలిపామని వెల్లడించారు. ఇటీవల విశాఖ సీఐఐ సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఇవాళ ఆమోదం తెలిపామన్నారు. అదే విధంగా విశాఖ పెట్టుబడుల సదస్సు లో కుదుర్చుకున్న ఎంఓయూల పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రివ్యూ చేశారని దీని కోసం ఓ పోర్టల్ ను కూడా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎంఓయూలు సాకారమై ప్రాజెక్టులు గ్రౌండింగ్ చేసేందుకు నేరుగా ముఖ్యమంత్రి, సీఎస్, మంత్రివర్గ ఉపసంఘం, ఆయా శాఖలకు చెందిన మంత్రులు కూడా నిరంతరం పర్యవేక్షి స్తారని పేర్కొన్నారు. దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో పాల్గొనేందుకు వెళ్ళేలోగా వీలైనన్ని ఎంఓయూలు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని సీఎం నిర్దేశించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. మొత్తం కుదుర్చుకున్న ఎంఓయూల్లో 50 శాతం మేర పెట్టుబడులకు ప్రాసెస్ ప్రారంభమైపోయిందని అన్నారు. ఇప్పటి వరకూ పెట్టుబడుల సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో రూ.7.69 లక్షల కోట్ల మేర పెట్టుబడులు, ఆయా కంపెనీలకు సంబంధించిన ప్రాసెస్ కూడా ప్రారంభమైందని తెలిపారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో రూ.1.69 లక్షల కోట్లు, అమరావతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు రూ.87 వేల కోట్లు, తిరుపతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు.73 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు.

ఇప్పటి వరకూ 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 7,62,148 మందికి ఉద్యోగాలు ప్రత్యక్షంగా లభించనున్నాయన్నారు.

20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామనే హామీని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఘంటాపథంగా తెలిపారు. ఇప్పటి వరకూ వచ్చిన కంపెనీల్లో ప్రపంచ ఐటీ దిగ్గజం గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిట్టల్, రేమాండ్స్, రిలయన్స్ లాంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి, టూరిజం, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, హెల్త్, ఆటోమొబైల్, ఏరో స్పేస్, డిఫెన్స్ తదితర రంగాల్లో పెట్టుబడులు తాము ఆకర్షిస్తున్నామన్నారు.

## పరకామణి చోరీ, కల్తీనెయ్యి కేసులపై మాజీ సిఎం వ్యాఖ్యల దుమారం!

### - న్యాయస్థానాల్లో విచారణలో ఉండగా వివాదం

**తిరుపతి,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీ కాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించిన కానుకలను పరకామణి భవనం నుండి చోరీ చేసిన రవికుమార్ కేసు విషయంలో, గత వైసిపి ప్రభుత్వ హయాంలో లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కేసులు న్యాయస్థానాల్లో విచారణలో ఉండగా మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బాధ్యత గల ఓ రాజకీయపార్టీ అధినేతగా ఉంటూ ఆయన విమర్శలు గుప్పించడం వివాదాస్పదమతోంది. మాజీ సిఎం జగన్ ఏడాదిన్నర తరువాత నోరుమెదపడం వెనుక ఆంతర్యమేమిటనేది కొందరు మేధావులు,నిపుణులు ప్రశ్నిస్తున్నారు. సంచలనంగా మారిన ఆ రెండు కేసుల్లో ప్రస్తుతం దర్యాప్తు,విచారణ వివరాలు మొత్తం అటు సుప్రీంకోర్టులో ఇటు హైకోర్టులో ఉండగా ఆయన గురువారం విమర్శలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో ఇప్పటికే మాజీ ఛైర్మన్‌లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డితోబాటు కొందరు మాజీ అధికారులను కీలకంగా ప్రశ్నించింది. 2023వ సంవత్సరం ఏప్రిల్‌లో తిరుమల పరకామణి భవనంలో గుమస్తా సివి రవికుమార్ 920 అమెరికన్ డాలర్లు చోరీ చేశాడని,దానివిలువ 72వేల రూపాయలు విలువమాత్రమేనని అప్పటి టిటిడి పెద్దలు వెల్లడించారు. దొంగతనం జరిగిన రోజే విధుల్లో ఉన్న అప్పటి ఏవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ సిసికెమెరాలద్వారా గుర్తించి అతనిని పట్టుకున్నాడు. పై అధికారుల ఆదేశాలతో తిరుమల వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తదనంతరం తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు తిరుపతిలోని రెండవ అదనపు న్యాయస్థానంకు చేరింది. ఆ తరువాత అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ మెగా లోక్‌అదాలత్‌లో కేసు రాజీచేసుకునే స్థాయికి ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్‌పై ఒత్తిడి చేశారనేది ప్రధాన ఆరోపణ. దీనిపై శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం సమగ్ర విచారణకు సిఐడి డిజిని ఆదేశించింది. సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్ తమ సిబ్బందితో తిరుమల,తిరుపతికి చేరుకుని చోరీ జరిగిన ఘటనకు సంబంధించి ఆధారాలు, సాక్ష్యాలను, రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. గతనెల 6వతేదీ నుండి డిసెంబర్ 1వతేదీ వరకు నిందితుడు సివిరవికుమార్ తో బాటు ఆయన భార్యను మరో 35మందిని క్షేత్రస్థాయిలో విచారణ చేసి అనేక వివరాలు రాబట్టారు. అతని ఆస్తులు , కేసురాజీ వెనుక ఉన్న పెద్దల వివరాలు రాబట్టి సీల్డుకవర్‌లో హైకోర్టుకు సమర్పించారు. ఈ కేసుపై నేడు(శుక్రవారం)న్యాయమూర్తి విచారణ చేసి తదుపరి సిఐడికి ఆదేశాలివ్వనున్న సమయంలో గురువారం మాజీ సిఎం జగన్ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. పరకామణి వివాదం ఆశ్చర్యం కలిగించే కేసు అని, ఈ కేసులో దొరికింది 9డాలర్లుమాత్రమేనని , ప్రాయశ్చిత్తంగా 14కోట్ల రూపాయలు ఆస్తులను టిటిడికి ఇచ్చారని ఆయన చెప్పడం ఎక్కడకు దారితీస్తుందనేది ఇప్పుడు ఆసక్తికర పరిణామం. ఇక కల్తీనెయ్యి వ్యవహారంలో సిబిఐ సిట్ అధికారులు లోతుగా దర్యాప్తుచేపట్టి కీలకమైన పాత్రధారులను డెయిరీ నిపుణులను, టిటిడి మాజీ మార్కెటింగ్‌జిఎం సుబ్రమణ్యంను, మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఎ చిన్నఅప్పన్నను,రసాయనాలు సరఫరా చేసిన కాంట్రాక్టర్ అజయ్‌కుమార్‌ను అరెస్ట్‌చేసి జైల్లో పెట్టింది.

## పాఠశాల రికార్డుల సవరణకు మార్చి 31 వరకు అవకాశం

**విజయవాడ,డిసెంబరు 4,పభాతవార్త ప్రతినిధి:** పాఠశాలల్లోని రికార్డులను సవరించే అధికారాన్ని మండల,డిప్యూటీ విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, గ్రేడ్ 2లకు కల్పిస్తూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఈ అవకాశం కల్పించింది. అపార్ ఐడీల కోసం విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రికార్డుల్లో మార్పులకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొంది. ఇంటి పేరు,విద్యార్థులు,తల్లిదండ్రుల పేర్లు,ఇతర వివరాలు ఆధార్‌తో సరిపోలకపోవడంతో అపార్ ఐడీ కేటాయింపులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు పాఠశాల రికార్డులను సవరించేందుకు ఎంఈఓ,డిప్యూటీ ఈఓ,హెచ్‌ఎంలకు పాఠశాల విద్యాశాఖ అధికారం కల్పించింది. ప్రభుత్వ ఎయిడెడ్,ప్రైవేటు ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలకు ఎంఈఓ,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు, ఎయిడెడ్, ప్రైవేటు ఉన్నత పాఠశాలలకు డిప్యూటీ విద్యాధికారికి ఈ అధికారాలు కల్పించింది.

## సుప్రీం కోర్టు ఉత్తర్వులు బేఖాతర్, 42 ఇళ్లు కూల్చివేత!

### న్యాయం చేయాలంటూ సిఎం చంద్రబాబు నివాసం వద్ద బాధితుల ఆందోళన

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడలోని భవానీపురం జోజినగర్ కరెంట్ ఆఫీసు రోడ్డులోని 42 ఇళ్లను అధికారులు కూల్చివేసిన తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది.ఈ ఘటనపై బాధితులు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం వద్ద బాధిత ప్రజలు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులు,వెనుక ఉన్న ప్రజాప్రతినిధులపై చర్యలను తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.తక్షణం తమకు పునారావాసం కల్పించడంతో పాటుగా అదే స్థలాల్లో ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కోరారు.సుప్రీంకోర్టు స్టే విధించినప్పటికీ..ఆ ఉత్తర్వులు వచ్చేలోగానే ఆఘమేఘాల మీద అధికార యంత్రాంగం ఇళ్లను కూల్చివేసింది.ఎ. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..విజయవాడలోని భవానీపురం జోజినగర్ కరెంట్ ఆఫీసు రోడ్డులోని 42 ఇళ్లను అధికారులు కూల్చివేశారు. శ్రీ లక్ష్మీ ॥ రామ కోఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్ సొసైటీ స్థలదారులకు అనుకూలంగా కోర్టు తీర్పు రావడంతో బుధవారం ఉదయం సుమారు 200 మంది పోలీసుల బలగాల నడుమ భవనాలను నేలమట్టం చేశారు. 2001లో అబ్దుల్ మజీద్ అనే వ్యక్తి 2.17 ఎకరాల స్థలాన్ని విక్రయించారు. పలువురు ఆ స్థలాన్ని కొనుగోలు చేసి అందులో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇంటిపన్ను, నీటి పన్ను, కరెంట్ బిల్లులు సైతం చెల్లిస్తూ వచ్చారు. మరికొందరు ఆ స్థలం ద్వారా బ్యాంకులో రుణాన్ని సైతం పొందారు. 2017లో శ్రీ లక్ష్మీ ॥ రామ కో - ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పేరిట 42 ఇళ్ల యజమానులకు విజయవాడ కోర్టు నుంచి నోటీసులు అందాయి. స్థలం ఖాళీ చేయాలని నోటీసులో పేర్కొనడంతో బాధితులందరూ కోర్టును ఆశ్రయించారు. వాదనల అనంతరం శ్రీ లక్ష్మీ ॥ రామ కోఆపరేటివ్ బిల్డింగ్స్ సొసైటీకి అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో బాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నిన్న ఉదయం సుప్రీంకోర్టు స్టే విధించినా బలవంతంగా ఇళ్లను కూల్చివేశారు. దీంతో బాధితులకు పోలీసులకు మధ్య తోపులాట, ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ ఘటనలో ఇద్దరు అస్వస్థతకు గురికాగా, వారి పరిస్థితి విషమించడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ ఇద్దరి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఇళ్ల కూల్చివేతతో ప్లాట్ల యజమానుల్లో కూడా భయం ఏర్పడింది.

### మూలపేట పోర్టు నిర్మాణ పనులకు గడువు పెంపు

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా మూలపేట దగ్గర నిర్మాణంలో ఉన్న పోర్టును పూర్తి చేసేందుకు 2026 నవంబరు వరకు గడువు పొడిగించేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన కాలానికి ఎలాంటి అదనపు ఖర్చును క్లెయిమ్ చేసేందుకు గుత్తేదారు సంస్థకు అవకాశం లేదని పేర్కొంది. రూ.2,949.70 కోట్ల అంచనాలతో పోర్టు నిర్మాణ పనులు చేపట్టందాఉకు ప్రభుత్వంతో విశ్వ సముద్ర పోర్ట్స్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. నిర్మాణాన్ని ప్రారంబించినప్పటి నుండి 30 నెలల్లో పనులు పూర్తి చేయాలి.

## 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ

మంత్రి నారాయణ

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక రాజధాని నిర్మాణం ఆలస్యమైందని ఏపీ నగర,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ తెలిపారు. కాంట్రాక్టర్లుకు బకాయిలు చెల్లించి పనులు ప్రారంభించేనాటికి వర్షాలు ముంచెత్తాయి. అంతర్జాతీయ రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సీఎం నిర్ణయించారని వివరించారు.పల్నాడు జిల్లాలో రైతులు ఇచ్చిన భూమిలో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తాం. గతంలో భూ సమీకరణ సమయంలో విధానాలే ఇక్కడా అమలు చేస్తాం. ట్రంకురోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. నాలుగు, ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాం. ఇక్కడ కూడా ఏడాదిలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నాం ?అమరావతి మండలం యండ్రాయిలో రెండో విడత భూసమీకరణలో తీసుకుంటున్న 7 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రెండో భూసమీకరణ చేపడుతున్న ప్రాంత రైతులతో పల్నాడు జిల్లా యండ్రాయిలో మంత్రి నారాయణ సమావేశం అయ్యారు. యండ్రాయి, వైకుంఠపురం, పెద్దమత్తూరు, కర్లపూడి రైతులతో పాటు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమావేశంలో పాల్గొన్నారు. భూసమీకరణపై రైతుల అభిప్రాయాలను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు. భూసమీకరణపై రాజధాని రైతుల విషయంలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ట్రంకు రోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఏడాదిలోపు స్పోర్ట్స్ సిటీ నిర్మాణం.

## ఎయిడ్స్ నియంత్రణ సంస్థల ర్యాంకింగులో రాష్ట్రానికి తొలి స్థానం!

### వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:**హెచ్ఐవీ నియంత్రణ, బాధితులకు వైద్య సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, దేశంలోనే తొలిసారి ప్రథమ ర్యాంకు సాధించిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరుతో పోలిస్తే రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ న్యాకో నిర్దేశించిన ఇండికేటర్లలో అద్భుతమైన పనితీరు కనబరిచి, మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందని ప్రకటించారు. 33 ఇండికేటర్ల (పనితీరు సూచికలు)కు కేటాయించిన 138కి 105 మార్కులను ఏపీ సాధించిందని చెప్పారు. న్యాక్ (నేషనల్ కంట్రోల్ ఆర్గనైజేషన్) విడుదల చేసిన అర్ధ సంవత్సర వార్షిక నివేదికలో పేర్కొన్న ర్యాంకింగ్ జాబితాలో ఆంధ్రప్రదేశ్ పేరు ముందుందని వెల్లడించారు. ఇదే ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు పనితీరు ప్రతిపాదికన న్యాక్ విడుదల చేసిన త్రైమాసిక నివేదికలో ఏపీ రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. దీనిని అధిగమిస్తూ తొలి స్థానంలో నిలిచేలా పనితీరు కనబరిచిన ఎయిడ్స్ నియంత్రణ సంస అధికారులు, ఉద్యోగులను మంత్రి సత్యకుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో అభినందించారు.

## తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామనాలి : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**విజయవాడ,డిసెంబరు 4,పభాతవార్త ప్రతినిధి:** తెలుగు చదువుకుంటేనే ఏపీ,తెలంగాణాలో ఉద్యోగం ఇవ్వాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మచిలీపట్నం లోని కృష్ణా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న కృష్ణా తరంగ్ 2025' ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. 'ఇటీవల రామోజీరావు జయంతి సందర్భంగా తెలుగు భాషలోనే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలని ఈ రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులను కోరాను. దీనికి వారు చేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో ఉంటే...అదే రామోజీరావుకు ఘన నివాళి. భారతీయ భాషలను కాపాడాలని ప్రధాని మోడీ ఆలోచన చేస్తున్నారు. ఆంగ్లేయులు వారి భాషను అధికార భాషగా చేసుకొని పాలన చేశారు. మనం తెలుగు వాళ్ళం కాబట్టి తెలుగును పరిపాలన భాషగా చేయాలి. మెడికల్,ఇంజనీరింగ్ భోధన మాతృభాషలో జరిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మన వాళ్ళు ఇంగ్లీష్ మాట్లాడటం రాకపోయినా పేపర్ మీద రాసుకుని మాట్లాడతారు. ఆంగ్లంలో మాట్లాడితేనే గొప్ప అని భావిస్తున్నారు. ముందాఉ మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. తర్వాత సోదర భాషలు నేర్చుకోవాలి'అని వెంకయ్యనాయుడు అన్నారు.

# నకిలీ మద్యం వ్యవహారంపై 6న కోర్టులో చార్జీషీట్ దాఖలు

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:**నకిలీ మద్యం వ్యవహారంపై సిట్, ఎక్సైజ్ అధికారులు ఈ వారంలో ప్రాథమిక ఛార్జిషీట్ దాఖలుకు సన్నద్ధమవుతుంది,ఈ వారంలోనే చార్జీషీట్‌ను కోర్టులో దాఖలు చేసేందుకు అవసరమైన ముందస్తు రంగాన్ని సిద్ధం చేసుకుంటుంది. చట్ట ప్రకారం పదేళ్లలోపు శిక్ష పడే కేసులకు 60 రోజుల్లోగా దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్‌ను కోర్టులో ఫైల్ చేయాల్సి ఉంది. దీంతో డిసెంబరు 6వ తేదీలోగా అభియోగపత్రం దాఖలు చేయాలన్న ఆలోచనలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారు. ములకలచెరువు కేసులో ఉన్న పలువురు నిందితులను కస్టడీకి తీసుకుని విచారించాల్సి ఉంది. ఇంకా కొందరు అరెస్టు కావాల్సి ఉంది. తొలుత ప్రాథమిక ఛార్జిషీట్ వేసి, ఆ తర్వాత అనుబంధ పత్రాలు దాఖలు చేయాలని తలపోస్తున్నారు. అక్టోబరు 6న భవానీపురం ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన కేసులో ఇప్పటివరకు సాగిన దర్యాప్తు ఆధారంగా ఎక్సైజ్ కోర్టులో అభియోగపత్రం వేయనున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 25 మందిని నిందితులుగా చేర్చారు. మూతలు సరఫరా చేసిన మనోజ్‌కుమార్, ధారబోయిన ప్రసాద్, సీసాలు సమకూర్చిన సెంథిల్ తదితరులు అరెస్టు కావాల్సి ఉంది.ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులు తమ ఫోన్లలో చెరిపేసిన ఆధారాలను ఫోరెన్సిక్ నిపుణులు తిరిగి రాబట్టారు. నిందితుల మధ్య సాగిన యూపీఐ చెల్లింపులు, వాటి తాలూకూ స్క్రీన్‌షాట్లు, పలు ఫోటోలు బయటపడ్డాయి.

# తిరుమల సమాచారం

## విద్యతోబాటు సనాతనధర్మం నైతికవిలువలపై బోధన చేయాలి :టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానాల ఆధ్వర్యంలోని విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యతోబాటు హిందూ సనాతనధర్మం, నైతికవిలువలు, భక్తిభావం, వ్యక్తిత్వవికాసం, నైపుణ్యాభివృద్ధి అంశాలపై బోధన చేయాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ కోరారు. దీనివల్ల ఆదర్శవంతమైన పౌరులుగా తయారవుతారన్నారు. విద్యాబోధనతోబాటు విద్యార్థులను తరచుగా క్షేత్రస్థాయి పరిశీలనకు తీసుకెళ్తే వారిలో మరింత విజ్ఞానం పెరుగుతుందన్నారు. శ్రీవేంకటేశ్వర సర్వశ్రేయస్‌ట్రస్ట్, విద్యాదానం ట్రస్ట్, ప్రాణదానట్రస్ట్‌లపై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒవీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ గూడూరు జగదీశ్, సిఎంఒ డాక్టర్ కుసుమకుమారి, పద్మావతిచిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, డిఇఒ వెంకటసునీల్,సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవితో కలసి గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఇఒ సింఘాల్ సమీక్షించారు.

టిటిడి విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సృజనాత్మక ఆలోచనల్లో లోపాలను సరిచేసేలా ప్రయోగశాలల ఏర్పాటు, నైపుణ్యాభివృద్ధికి నిపుణులతో శిక్షణ,అవసరమౌన మౌళిక సదుపాయాలు సమకూర్చాలని ఆదేశించారు. టిటిడి ఆస్పత్రుల్లో రోగులకు ఆస్పత్రుల వారీగా మందుల కొరత ఉన్న విషయాలను ,అవసరమైన మందులు సరఫరాచేసుకుని అందుబాటులో వుంచాలన్నారు. తిరుమలలోని వేంకటాద్రి వసతిసముదాయం(పిఎసి-5)లోఅవసరమైన వైద్యసేవలందించేందుకు సిబ్బందిని నియమించాలన్నారు.

## హిందూ ధర్మప్రచారాన్ని మరింత విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లాలి

### - శ్రీవారిసేవా గ్రూప్‌ట్రైనర్లశిక్షణలో టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారాన్ని మరింత విస్తృతంగా శ్రీవారిసేవకులు జనాల్లోకి తీసుకెళ్ళాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ సూచించారు. 2000వసంవత్సరంలో 200మంది సేవకులతో ప్రారంభమైన శ్రీవారి సేవ ప్రస్తుతం 17లక్షలుమందికి చేరుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా గ్రూప్ సూపర్‌వైజర్లకు ట్రైన్ ది ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు చెప్పారు. తిరుమలలోని శ్రీవారిసేవాసదన్ 2లో గ్రూప్ సూపర్‌వైజర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ,ఐఐఎం అహమ్మదాబాద్, ఏపి ప్రణాళిక విభాగం నిపుణులతో కలసి ఇఒ ఎకె సింఘాల్ పాల్గొని కీలకమైన విషయాలు తెలిపారు.ఈ శిక్షణలో తరగతి శిక్షణ ,క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా అధ్యయనం చేసిన అంశాలను గ్రూప్ సూపర్‌వైజర్లు తమ ప్రాంతాల్లోని శ్రీవారిసేవకులకు నేర్పించి వారిని ఉత్తమ సేవకులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఇఒ తెలిపారు.

## పేదప్రజలు ఆర్థికంగా ఎదగాలని సిఎం కృషి :మంత్రి బాలవీరాంజనేయస్వామి



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదప్రజలు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో సిఎం చంద్రబాబు నాయుడు పి4 ప్రాజెక్ట్ అమలు చేస్తున్నారని రాష్ట్రమంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఇప్పటికే పరిశ్రమలు తీసుకువచ్చేందుకు విశాఖపట్నంలో చేపట్టిన కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళేందుకు చంద్రబాబునాయుడు కృషికి తోడు దేవునిశక్తినివ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడి ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో అంకితభావంతో, సేవానిరతితో కోట్లాదిమంది భక్తులకు ఇతోధిక సేవలందిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యతచూపింది. ఇందులో భాగంగా టిటిడిలో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులకు పెద్ద మొత్తంలో బీమా సదుపాయం కల్పించేందుకు కసరత్తుచేపట్టింది. ఈ బీమా కోసం ప్రధాన బ్యాంక్ భారతీయ స్టేట్ బ్యాంక్ ముందుకు వచ్చింది. టిటిడిలో దాదాపు 6,300మంది వరకు వివిధ హోదాల్లో శాశ్వత ఉద్యోగులు తిరుమల శ్రీవారి ఆలయం, వసతి కల్పన విభాగం, పరకామణి, అన్నప్రసాదం, ఉద్యానవనవిభాగం,ఆర్థికవిభాగం, దర్శన టిక్కెట్లు ,ఆర్జితం కార్యాలయం వంటి అనేక కీలక విభాగాలతోబాటు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం, తిరుచానూరు, తిరుపతి, శ్రీనివాసమంగాపురం, అప్పలాయగుంటతోబాటు స్థానిక ఆలయాల్లోనూ, దేశంలోని అనేక ప్రాంతాల్లో టిటిడి కల్యాణమండపాలు, సమాచార కేంద్రాలు, శ్రీవారి ఆలయాల్లో వివిధ చోట్ల క్రిందిస్థాయి ఆఫీస్ సబార్డినేట్ నుండి డిప్యూటీ ఇఒ స్థాయి వరకు అధికారులు పనిచేస్తున్నారు. వీరందరికీ ఎస్‌బిఐతో టిటిడి బోర్డు, ఉన్నతాధికారులు కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఉద్యోగులకు కోటిరూపాయలు ఉచిత ప్రమాద బీమా, 50లక్షలు రూపాయల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ టాఫ్ అప్ సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఇప్పటికే ఇహెచ్ఎస్ పథకం క్రింద ఐదులక్షలు రూపాయల వరకు ఉచిత వైద్యసదుపాయాలు కల్పించాలనేది ఉద్యోగుల సంఘాల నేతల డిమాండ్. ఇప్పుడు టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆధ్వర్యంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం వారిలో మరింతగా అంకితభావ సేవలందించేందుకు దోహదపడుతుందని టిటిడి వర్గాల అభిప్రాయం.

## భగవంతుని ఆశీస్సులందుకున్నాం :శ్రీవారి సేవలో హైకోర్టు జడ్జి



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు : ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్‌కిషాకౌల్, మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, రాష్ట్రవిద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్త, సినీసంగీత దర్శకుడు తమన్, నటుడు యశ్వీన్, యాంకర్ ఓంకార్ తదితరులు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకునిస్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు.

వార్త

మనకుగల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.

-జేన్ పోర్టర్

# ఉచిత 'తంత్రం'పై ఆలోచించాలి..

అధికారంలో లేన్నప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచితతంత్రాన్ని మొదలెట్టడం చూస్తూనే ఉన్నాం. ఎవరికి వారే ఆపద్ధర్మ మంత్రం పాటిస్తుంటారు. ఆపద్ధర్మానికి అయినా ఓటర్లకు ఆశ పెట్టి తాత్కాలిక లబ్ధిని సమకూర్చడం అంత మర్యాద కాదు. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిందని, అలాంటి తంత్రాలు వారిలో సోమరితనాన్ని పెంచుతుందని విమర్శలు చాలానే వచ్చాయి. అయినా ఎవరూ లక్ష్య పెట్టిన దాఖలాలు లేవు. రాజకీయాల్లో వాగ్దానాలు చేయడం పరిపాటి. అది ఆయా పార్టీల ఆలోచనా విధానాన్ని ప్రజలకు తెలియ చేసే ఉద్దేశ్యమే కనుక దానిని ఎవరూ తప్పు పట్టరు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. తాజాగా బీహార్‌లో ఏం జరిగిందో ఓటర్లకందరికీ ఎరుకే. తక్షణ ప్రయోజనం వచ్చే వ్యూహాన్ని వెలుగులోకి తెచ్చారు. అధికార పార్టీ లబ్ధి పొందిన విషయం విదితమే. అప్పటికప్పుడు ఖర్చయ్యే తాత్కాలిక లబ్ధి పేదవారికి ఎంతకాలం అక్కరకు వస్తాయో తెలియనిది కాదు. అంచనా వేసుకోవచ్చు. ముందు గుప్పించిన ధర్మ పన్నాలను పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. మళ్ళీ అప్పులకు దేబిరించడంమామూలే. ఎప్పటికెయ్యది ప్రస్తుతమో అప్పటికది చాలునన్నట్లు వ్యవహరించడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికనుఎవరూ పట్టించుకున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యానించారని కాదు కానీ ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్ధతి ఏ ప్రభుత్వానికీ మర్యాద కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలుతున్నాయి. జీతాలు కూడా చెల్లించలేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. అంటే ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం, లేదా అప్పుడు వాటి చర్చల్లోకి దిగడం ఏ మాత్రం పద్ధతిగా లేదు. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించింది. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్, ఉచితంగా రాజ్యాంగ పరంగా ఇలాంటి వాటిపైనా ఆంక్షలు ఉండాలి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతోందని ప్రధాని నరేంద్ర మోడీ ఒకానొక సందర్భంలో ఆందోళన వ్యక్తం చేసారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమా నాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 2022జూలైలో యూపీలో బుందేల్ అండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేక రాజకీయపార్టీలు కూడావ్యతిరేకించాయి. మోడీకిసంక్షేమం పట్ల సానుకూల వైఖరి లేదని విమర్శించారు. కానీఎంతో విచిత్రంగా ఆ తర్వాత ఏడాది మధ్యప్రదేశ్‌లో లాక్షీ మోహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ.3వేల వరకు పెంచుతామని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథకాన్నే ప్రకటించారు. గెలిచి బయటపడ్డారు. నిన్న మొన్నటి బీహారు ఎన్నికల్లో కూడా ఇదే జరిగింది. ఎన్నికల ముందే పంచి పెట్టేశారు. పైగాప్రభుత్వపరంగా ముందే తాయిలాలు విసిరేశారు. అంతకు ముందు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూడా అంతే చేసింది. దీన్నిబట్టి ఉచితాలను వ్యతిరేకించినవారే సమయానుకూలంగా వాటిని అనుమతించగలరని అర్థం చేసుకోవచ్చు. దాని మహత్యం అలాంటిది. నగదు బదిలీల వల్ల ప్రజల విని యోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయితే ఉచిత మంత్రం అన్నిసార్లూ అందరికీ ఉపయోగపడదన్నది నిన్న మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జగన్ వంటి వారి ఓటమిని ఆపలేకపోయాయి. అందుకే అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. రెండు రోజులక్రితం రాజకీయాల్లో ఉచితాల సంస్కృతిని మాజీ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తప్పు పట్టారు. అవి భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని అన్నారు. తక్షణం వాటిని నివారించాలని ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలని కోరారు. ఒకసారి ఉచిత పథకాలు ప్రవేశ పెట్టాక వాటిని సమీక్షించుకునేందుకు ఏ ప్రభుత్వానికి ధైర్యం ఉండదు. ఇలాంటి పరిస్థితులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించుకుని నిర్దిష్ట ప్రయోజనాలు మేరకే వాటిని కొనసాగిస్తే దేశానికి మేలు జరుగుతుంది.

మహామేధస్సు అనేదేదీ లేదు. మహా మేధస్సు అంటే శ్రమ, నైపుణ్యాల సమాహారమే.



లియో టాల్‌స్టాయ్

మిడిమిడి జ్ఞానం ఉన్నవారు ప్రతి విషయాన్ని వివరిస్తారు. వాళ్లుదేన్నీ చూసీ ఆశ్చర్యపోరు.



బైరన్

# నైపుణ్య యువతే దేశానికి భవిత!

***ఏటా దాదాపు 1.1 కోట్ల దేశీయ యువత కొత్తగా ఉద్యోగాల వెతుకులాట మొదలుపెడుతుండగా, వారిలోసగం మంది తగిన నైపుణ్యాలు లేనేలేవు. మరోవైపు తమ సంస్థలలో పని చేయటానికి మెరుగైన మానవ వనరులు దొరకటం లేదంటూ ప్రముఖ సంస్థలు వాపోతున్నాయి. ఈ అగాధాన్ని పూడ్చడమే ఇప్పుడు దేశం ముందున్న అతిపెద్ద సవాలు! మన కార్మిక శక్తిలో 92 శాతానికిపైగా అసంఘటిత రంగంలో ఉండగా, 8 శాతం మంది మాత్రమే సంఘటిత రంగంలో సేవలందిస్తున్నారు. ఈ రెండు వ్యవస్థల అవసరాలు పూర్తిగా భిన్నమైనవే అయినా, యువతకు నైపుణ్యాలను అందించి, వారిని నిలకడగల ఉపాధిబాట పట్టించటం అవసరం. మనదేశంలో బెంగాల్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఏపీలలో యువ జనాభా తగ్గుతుండగా, రాజస్థాన్, బీహార్, యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యువ జనాభా ఎక్కువగాఉంది. అయితే ఉత్తరాది యువత సాంకేతిక విద్యలేక సంప్రదాయ వృత్తుల్లో ఉండిపోతుండగా, దక్షిణాది వారు టెక్ నైపుణ్యాలను అందిపుచ్చుకుని విదేశీ అవకాశాలను పొందే దిశగా అడుగులువేస్తున్నారు. ఈ లోపాన్ని సరిదిద్దితే కాస్త ఆలస్యంగానైనా ఈ తేడాను సరిచేయవచ్చు.***

కోడూరు సాల్మన్ రాజు

ఏ దేశానికైనా నైపుణ్యాలతో కూడిన యువత ప్రధాన బలం. ప్రపంచంలో అత్యధిక యువజనాభా గల దేశం మనదే. ప్రపంచ యువ జనాభా 180 కోట్లుగా ఉంటే 28 శాతం వాటా మనదే. మరి మన యువతలో ఉండాల్సినంత ఉత్తేజం. ఉత్సాహం ఉన్నాయా? అంటే డౌటే. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పమున్న యువత ఈ దేశానికి అవసరం. నా నమ్మకం, ఆశ అంతా నా యువతపైనే అని స్వామి వివేకానంద చెప్పిన మాటలు ముమ్మాటికీ అక్షర సత్యాలు. ప్రశ్న ఆయుధం కావాలి. ఏ ఉద్యమం విజయవంతం కావాలన్నా, ఏ ప్రాజెక్టు పట్టాలెక్కాలన్నా యువత క్రియాశీల భాగస్వామ్యం అవసరం. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా యువతలో పెరుగుతోన్న అసంతృప్తి అంశం మీద సర్వే చేసిన ఒక అంతర్జాతీయమీడియా సంస్థ తన నివేదికను వెల్లడించింది. రాబోయే రోజుల్లో వచ్చే తిరుగుబాట్లలో చురుగ్గా పాల్గొంటారా..? అనే ప్రశ్నను 35 దేశాల్లోని 18-34 ఏళ్ల మధ్య వయసున్న 5.8 లక్షలమందిని అడగగా వారిలో సగానికి పైగా అవుననటం ప్రపంచ యువత అసంతృప్తికి నిదర్శనం. అందరికీ మెరుగైన విద్య, ఉపాధి, సమాజంలో సమాన అవకాశాలు లేకపోవటమే ఈ దుస్థితికి కారణమని ఆ నివేదిక వాపోయింది. మన చుట్టూ జరుగుతోన్న వాస్తవ పరిస్థితులను గుర్తించడంలో ఏమాత్రం ఏమరుపాటు వహించినా ఒక తరంఅభివృద్ధి ప్రమాదంలో పడుతుంది. యువశక్తి దేశాభ్యుదయానికి జీవనాడి. ఆ తరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనఅందరిపై ఉంది. ఇక మనదేశంలో 15-29 ఏళ్ల మధ్య వయస్కులను యువతగా పరిగణిస్తున్నాం. స్థూల దేశీ యోత్పత్తిలో వీరి వాటా 34శాతంగా ఉంది. యువ జనాభాపరంగా భారత్‌ను మరే దేశమూ అందుకోలేదనే మాటలు.. ఒకవైపు సంతోషాన్ని, మరోవైపు బాధనీ కలగజేస్తున్నాయి. పనిచేయగల వయసులో ఉన్న యువత ఉండటం సంతోషానికి కారణమైతే మనదేశంలోని యువతకు తగిన నైపుణ్యాలు లేవనే వాస్తవం బాధ పెడుతోంది. దేశంలో డిగ్రీ చదివిన వారిలో 35.2శాతం, పీజీ పట్టా పుచ్చుకున్నవారిలో 36.2శాతం, సంప్రదాయ వృత్తి విద్యా కోర్సులను అభ్యసించినవారిలో 33 శాతం మంది నిరుద్యోగులుగా మిగిలిపోవటం లేదా తమ చదువుకు తగని చిన్నాచితకా కొలువులతో జీవితాలను నెట్టుకొస్తున్నారు. ఇక పురుషులతో పోల్చితే యువతుల్లో చాలా ఎక్కువగా ఉంది. దేశ జనాభాలో 48శాతం వాటా మహిళలదే అయినా కార్మిక శక్తిలో వారి భాగస్వామ్యం 20 శాతమే! మహిళలకు అనువైన ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వాల వైఫల్యం, పురుషాధిక్య భావజాలం, మెరుగైనరవాణా సదుపాయాలు లేకపోవటం, పిల్లల బాధ్యత తల్లిదేననే ధోరణి దేశంలో మహిళాశక్తికి సమానావకాశాలను దూరంచేస్తున్నాయి. ఏటా దాదాపు 1.1 కోట్ల దేశీయ యువత కొత్తగా ఉద్యోగాల వెతుకులాట మొదలుపెడుతుండగా, వారిలోసగం మంది తగిన నైపుణ్యాలు లేనేలేవు. మరోవైపు తమ సంస్థలలో పనిచేయటానికి మెరుగైన మానవ వనరులు దొరకటం లేదంటూ ప్రముఖ సంస్థలు వాపోతున్నాయి. ఈ అగాధాన్ని పూడ్చడమే ఇప్పుడు దేశం ముందున్న అతిపెద్ద



సవాలు! మన కార్మిక శక్తిలో 92శాతానికిపైగా అసంఘటిత రంగంలో ఉండగా, 8 శాతం మంది మాత్రమే సంఘటిత రంగంలో సేవలందిస్తున్నారు. ఈ రెండు వ్యవస్థల అవసరాలు పూర్తిగా భిన్నమైనవే అయినా, యువతకు నైపుణ్యాలను అందించి, వారిని నిలకడగల ఉపాధి బాట పట్టించటం అవసరం. మనదేశంలో బెంగాల్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఏపీలలో యువ జనాభా తగ్గుతుండగా, రాజస్థాన్, బీహార్, యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యువ జనాభా ఎక్కువగాఉంది. అయితే ఉత్తరాది యువత సాంకేతిక విద్యలేక సంప్రదాయ వృత్తుల్లో ఉండిపోతుండగా, దక్షిణాది వారు టెక్ నైపుణ్యాలను అందిపుచ్చుకుని విదేశీ అవకాశాలను పొందే దిశగా అడుగులువేస్తున్నారు. ఈ లోపాన్ని సరిదిద్దితే కాస్త ఆలస్యంగానైనా ఈ తేడాను సరిచేయవచ్చు. దేశంలో 2022 నాటికి 40కోట్ల యువతకునైపుణ్య శిక్షణనిచ్చి, భిన్న రంగాల్లో వారిని తిరుగులేని మానవ వనరులుగా మలచే లక్ష్యంతో 2015లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 'నైపుణ్య భారత్' ప్రోగ్రాం ఆశించిన ప్రయోజనాలను సాధించలేకపోయింది. 2016లో ప్రారంభమైన 'స్టార్టప్ ఇండియా' అత్యధిక సంఖ్యలో అంకుర సంస్థలున్న మూడో దేశంగా భారత్‌ను మార్చినా స్టార్టప్లకు కావలసిన సదుపాయాలను, అనువైన వాతావరణాన్ని కల్పించలేకపోయింది. 94 శాతానికి పైగా స్టార్టప్లు నిధుల కొరతతో ఆరంభమైన ఏడాదిలోపే మూతబడుతున్నాయి. మరోవైపు ప్రతిభావంతులైన సాఫ్ట్వేర్లు విదేశీ ఉద్యోగాలకు పోవటం వల్ల ఏటా దేశానికి భారీగా నష్టం కలుగుతోంది. ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని, నిరుద్యోగ యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి నడుం బిగించారు. రాష్ట్రంలోని యువత సాంకేతిక నైపుణ్యాలు పెంచుకుని ప్రపంచంతో పోటీ పడాలని, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలనే లక్ష్యంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేశారు. గాంధీ స్ఫూర్తితో ఈ వర్సిటీ ఏర్పాటు చేశామని లక్షల మంది యువతకు నైపుణ్యాలను అందించి వారికి కొలువులు కల్పించటమే దీని లక్ష్యమని ప్రకటించారు. ఈ వర్సిటీలో 17 కోర్సులుంటా యని, ఈ ఏడాది అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఆస్కి)లో ఆరు కోర్సులలో 2 వేల మందికి నైపుణ్య శిక్షణనిచ్చేందుకు ఏర్పాటు జరుగుతున్నాయి. అవసరమైతే ఎస్సీ, ఎస్టీ,ఓబీసీ పిల్లలకు బోధన రుసుం రీయింబర్స్ చేయటం, ట్రైనింగ్ పూర్తయిన వారికి కొలువులిచ్చేందుకు కొన్ని కంపెనీలున్నాయన్నారు. దేశంలో డిగ్రీ చదివిన వారిలో 35.2శాతం, పీజీ పట్టా పుచ్చుకున్న వారిలో 36.2శాతం, సంప్రదాయ కోర్సులను అభ్యసించినవారిలో 33 శాతం మంది నిరుద్యోగులుగా మిగిలిపోవటం లేదా తమ చదువుకు తగని కొలువులతో జీవితాలను నెట్టుకొస్తున్నారు. ఇక పురుషులతో పోల్చితే యువతుల్లో చాలా ఎక్కువగా ఉంది. దేశ జనాభాలో 48శాతం వాటా మహిళలదే అయినా కార్మిక శక్తిలో వారి భాగస్వామ్యం 20 శాతమే! తెలంగాణ యానిమేషన్ అసోసియేషన్ ముందుకు రావటం విశేషం. ముచ్చర్ల సమీపంలో వర్సిటీ మెయిన్ క్యాంపస్ ఉన్నప్పటికీ, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని 6 ప్రాంతాల్లో దీనికి అను బంధంగా క్యాంపస్‌ల ఏర్పాటుకు సర్కారు రెడీ అవుతోంది. ఇంత పెద్ద దేశంలో కేవలం ఢిల్లీ, హర్యానా, తెలంగాణ తప్ప మరో రాష్ట్రంలో స్కిల్ వర్సిటీలు లేకపోవటందురదృష్టకరం. ఏది ఏమైనా తెలంగాణ ప్రభుత్వ చొరవను ప్రశంసించాలి. ప్రభుత్వం చేపట్టిన ఈ స్కిల్ యూనివర్సిటీ రాబోయే రోజులలో నైపుణ్యాల శిక్షణలో దేశానికే దిశానిర్దేశం చేయాలని అందరం ఆకాంక్షిద్దాం. ●

# సంస్కృతి, సంప్రదాయాలే భారతీయ హృదయం

డా. చిటికెన కిరణ్ కుమార్

భారతదేశం అనేది ఒక గాన సమూహంలా ఉంటుంది ప్రతి రాష్ట్రం, ప్రతి సంస్కృతి తన స్వరం జోడిస్తుంది. తమిళనాడులో భరతనాట్యం, పంజాబ్‌లో భాంగ్రా, ఒడిశాలో ఒడిసి, ఆంధ్రలో కూచిపూడి ఇవన్నీ భారత హృదయంలో మిళితమైన నాట్య నాదాలు. మన సంస్కృతులు భిన్నమైనా, ఆత్మ మాత్రం ఒక్కటే. మనసుకు ఆనందం పంచే భారతీయత. భారతదేశం పేరు వినగానే మనసులో ఒక చిలిపి వెలుగు జ్వలిస్తుంది. ఈ నేలపై అడుగు పెట్టిన ప్రతి వాడికి ఏదో ఒక కోణంలో మనసు ముడుచుకునే శాంతి తాకిడి కలుగుతుంది. ఎందుకంటే ఇక్కడి మట్టిలో సాంస్కృతిక సుగంధం నిండి ఉంది. ప్రతి గాలి తాకిడిలోనూ, ప్రతి జాతరలోనూ, ప్రతి పండుగలోనూ మనిషి మనసు అద్దంలా ప్రతిబింబించే జీవన రంగులు దాగిఉన్నాయి. భారతదేశం ఒక దేశం మాత్రమే కాదు, అది జీవన విధానాల కలయిక. ఉత్తరంలో హిమాలయాల మేడల నుంచి దక్షిణంలో సముద్రపు అలల వరకు ప్రతిప్రాంతం తనదైన సంస్కృతి, భాష, ఆచారాలను మోస్తూ సాగుతుంది. ఇక్కడి ప్రతి భాష ఒక సంగీతం లాంటిది, ప్రతి ఆచారం ఒక కవిత్వం లాంటిది. ఇక్కడ మనిషి ప్రకృతితో మమేకమై జీవిస్తాడు. పండగలలో పూలు, పళ్ళు, ఆకులు ఉపయోగించడం కూడా ప్రకృతిని గౌరవించే మనసుకే సంకేతం. సూర్యుడిని ప్రార్థించడం, గంగానది వద్ద దీపాలు వెలిగించడం, చిగురుటాకులా పచ్చని జీవన విలువలు ఇవన్నీ మన మట్టిలోనే పుట్టినవే. ప్రతి రాష్ట్రం ఒక రంగురంగుల చిత్రపటం లాంటిది. తమిళనాడులోని భరతనాట్యం, కేరళలో కతకళి, పంజాబ్‌లో భాంగ్రా, అస్సాంలో బిహు ఇవన్నీ మన భారతాత్మకు రూపాలు. తెలుగు నేలలో ఉగాది పచ్చడి తినే ఆనందం ఎంత, అదే ఆనందం ఉత్తరంలో హోలీ రంగులు చల్లే ఉత్సాహంలో కనిపిస్తుంది. ప్రతి సంప్రదాయమూ, ప్రతి ఆచారమూ మనిషి ఒకటే, రూపాలు మారినా భావం ఒక్కటే అని చెబుతుంది. ఈదేశం సాంస్కృతికంగా విభిన్నమైనా, మనసులుగా ఏకమైనది. పండగలు వేరు అయినా ఆనందం మాత్రం ఒకటే. దుస్తులు వేరు అయినా మనసు మాత్రం మనదే. ఈ అందమే భారతదేశాన్ని ప్రపంచంలో ప్రత్యేకంగా నిలబెడుతోంది. కాలం మారినా భారత సంస్కృతి మారలేదు. మారినది రూపం మాత్రమే. ఆధునికత రాగంలోనూ సంప్రదాయం తాళాన్ని కోల్పోలేదు. ఈ రెండు కలిసిపోయి నేటి భారత జీవన గీతాన్ని పాడుతున్నాయి. యువత కొత్త మార్గాలు వెతుకుతున్నా, తమ మూలాలను మరవడం లేదు. ఇదే ఈ దేశ బలం మార్పును ఆహ్వానిస్తూ, మూలాలను మర్చిపోని సంస్కారం. ఈ నేల మనకు చెప్పే పాఠం ఒక్కటే విభిన్నత్వంలో ఏకత్వమే నిజమైన భారతీయత. మనం భిన్నంగా కనిపించినా, మన హృదయ స్పందన ఒకటే. ఈ బంధమే మనల్ని ఒకటిగా ఉంచుతుంది. ఈ స్నేహమేమన సంస్కృతికి స్ఫూర్తి. భారతదేశం అనేది కేవలం భూభాగం కాదు, అది అనుభూతుల అల్లిక. ప్రతి రాష్ట్రం ఒక రాగం, ప్రతి పద్ధతి ఒక తాళం. ఈ దేశం మొత్తం ఒక సంగీత సమ్మేళనం లాంటిది. విభిన్న భాషలు, వర్ణాలు, దుస్తులు, వంటకాలు ఉన్నప్పటికీ వాటన్నింటి వెనుక ఒకే తాత్పర్యం ఉంది. మానవత్వం, సఖ్యత, పరస్పర గౌరవం. తూర్పున సూర్యుడు మొదట ఉదయిస్తే, పశ్చిమం సాయంత్రపు రంగులతో చిగురుస్తుంది. ఈ భిన్నతలు మన దేశానికే అందం. తెలంగాణలోని బతుకమ్మ పూలవేడుకలలో కనిపించేమహిళా సౌందర్యం, కేరళలోని ఓనం పండుగలో కనిపించే కుటుంబ సఖ్యత, గుజరాత్‌లో గర్బా నృత్యాలలో కనిపించే ఉత్సాహం ఇవన్నీ ఒకదానితో ఒకటి మమేకమై భారతీయతను నింపుతున్నాయి. ఒక రాష్ట్రపు ఆచారం మరొక రాష్ట్రంలో కొత్త రూపంలో పుట్టి సజీవమవుతుంది. భారతదేశం అనేది కేవలం భూభాగం కాదు, అది మనసుల తంతి. ఈ నేలపై పుట్టిన ప్రతి ఆచారం మనిషి హృదయంలోని మంచితనానికి ప్రతిరూపం. ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి సాంప్రదాయం చేరినప్పుడు అది రూపం మార్చుకున్నా, భావం మాత్రం అదే ఉంటుంది. పరస్పర గౌరవం, పరస్పర ప్రేమ. అదే ఈ నేలగొప్పతనం. ప్రతి రాష్ట్రం ఒక పాఠశాల, ప్రతి పద్ధతి ఒక గురువు. పసిడి మట్టిలో పండే పంటలోనూ, పండగ వెలుగుల్లోనూ మనిషి శ్రమకు గౌరవం కనిపిస్తుంది. మన దేశ సంస్కృతి నేను అనే భావాన్ని కాకుండా మనం అనే జీవన పంథాను నేర్పింది. ఈ మనస్తత్వమే భారతీయతకు మూలాధారం. కాలం మారినప్పటికీ మన ఆచారాలు నిలకడగా నిలిచాయి. అవి బంధాలను కాపాడే తాడు లాంటివి. ప్రతి పండుగ వెనుక ఉన్నది ఒక కరుణ భావం. ప్రతి నృత్యం వెనుక ఉన్నది ఒక భక్తి నిబద్ధత. ఇవన్నీ కలసి మన దేశాన్ని జీవించిచే హృదయమై ఉన్నాయి. భారత సాంస్కృతిక సంపదలో కొత్త తరం అడుగులు వేస్తోంది. సాంకేతికత వచ్చి దానిని దూరం చేయలేదు, మరింత దగ్గర చేసింది. పాత పద్ధతులలో కొత్త ప్రాణం నింపిన యువత, ఈ సంస్కృతిని కాలాతీతంగా మార్చింది. మన సంస్కృతి ఇప్పుడు కేవలం జ్ఞాపకం కాదు. అది ప్రతీ రోజు మన ఊపిరిలోనూ, మన కర్మల్లోనూ జీవిస్తోంది. మనసు కలవడానికి మతం అవసరం లేదు, మమకారం చాలు. ఒకరి పండుగలో మరొకరు పాలు పంచుకోవడం, ఒకరి భాషను మరొకరు గౌరవించడం, ఒకరి ఆనందంలో మరొకరు పాల్గొనడం ఇవే మన భారతం అసలైన రూపం. భారతీయత అనేది మాటల్లో చెప్పే గర్వం కాదు, మనలో నాటుకుపోయిన జీవన విలువ. ●

# నాణ్యమైన నేలలే ఆర్థిక వ్యవస్థకు మూలాధారం

డి జయరాం

ప్రపంచ ఆహార భద్రతపై ప్రతి సంవత్సరం అంతర్జాతీయ నివేదికలు హెచ్చరిస్తున్నా, మన వ్యవసాయ నేల ఆరోగ్యంపై మనం తీసుకుంటున్న చర్యలు సరిపోవడం లేదు. 2050 నాటికి ఆహార ఉత్పత్తిని 60 శాతం పెంచాల్సిన అనివార్యత మన ముందు ఉంది. అయితే, నేటికీ మనం తినే ఆహారంలో 95 శాతానికి మూలమైన భూమిని కేవలం ఒక వనరుగా చూడటంలో విఫలమవుతున్నాం. సుస్థిర భూసార నిర్వహణ ద్వారా మనం ఇంతకంటే ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేయగలం అన్నది కేవలం ఒక గణాంకం కాదు, మనందరిపై ఉన్న సామాజిక బాధ్యత. నేల అంటే కేవలం మట్టి కాదు, ఒక జీవ వ్యవస్థ. వ్యవసాయ నేలను కేవలం పంటలు పండించే పైపొర మట్టిగా మనం భావించడం ఆపాలి. ఇది మొక్కలకు ఆధారాన్ని ఇచ్చే ఒక గట్టి పునాది మాత్రమే కాదు. వానపాములు, కోట్లాది సూక్ష్మజీవులు నివసించే ఒక సజీవ పర్యావరణ వ్యవస్థ. ఈ జీవరాశులే చనిపోయిన సేంద్రియ పదార్థాలను కుళ్లబెట్టి, నేలకు సారవంతాన్ని పెంచుతాయి. మనమందరం తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే, ఒక ఆరోగ్యకరమైన నేల లేకపోతే మంచి పంట దిగుబడి అసాధ్యం. మొక్కలకు అవసరమైన 15 రకాల పోషకాలను అందించే ఈ తల్లి లాంటి భూమిని మనం నిస్సత్తువగా మారనివ్వడం నిజంగా మన దురదృష్టం. ఆరోగ్యకరమైన నేలలు లేకపోతే, సుస్థిర ఆహార వ్యవస్థల నిర్మాణం కేవలం కలగానే మిగిలిపోతుంది. ప్రపంచ బ్యాంకు నివేదికలు ఏం చెబుతున్నా, మన దేశంలో సాగుకు అనువైన భూమి 51.8 శాతం అనేది ఎక్కువగా ఉన్నప్పటికీ, పెరుగుతున్న జనాభా కారణంగా తలసరి సాగు భూమి విస్తీర్ణం తగ్గుతుండటం ఆందోళన కలిగిస్తుంది. అత్యంత సారవంతమైన ఒండ్రు నేలలు మన వ్యవసాయానికి పట్టుకొమ్మలు. కానీ, నేడు మన దేశ నేలల్లో నత్రజని, భాస్వరం, జింక్ వంటి ముఖ్యమైన పోషకాల లోపం తాండవిస్తోంది. దీనికి ప్రధాన కారణం ఏంటంటే, రైతులు అసమతుల్య ఎరువుల వాడకం, కేవలం దిగుబడిపై దృష్టి సారించడం. ఈ అశ్రద్ధ నేల ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తుంది. 1990లలో పొటాషియం లోపం, 2000లో సల్ఫర్ లోపం వంటి సమస్యలు ఒక్కొక్కటిగా తెరపైకి వస్తున్నాయంటే, నేల ఆరోగ్యంపై విధాన నిర్ణేతలు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారో అర్థమవుతోంది. నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ చెప్పినట్లుగా, హెక్టారుకు 15.35 టన్నుల పోషకాలు కోల్పోతున్నామంటే, మనం ప్రతి సంవత్సరం మన భవిష్యత్తును కోల్పోతున్నట్లే. అడవుల నరికివేత, అస్తవ్యస్తమైన సేద్యపు



పద్ధతుల కారణంగా సారవంతమైన పైపొర గాలికి, నీటికి కొట్టుకుపోతోంది. అతిగా పశువులను మేపడం, వాతావరణ మార్పుల వలన సారవంతమైన నేల ఉత్పాదకత కోల్పోయి ఎడారీకరణ జరుగుతోంది. దీనిని కేవలం ప్రకృతి వైపరీత్యంగా భావించడం సరికాదు, ఇది మన మానవ తప్పిదం. నేలకు బలం ఇచ్చే సేంద్రియ కార్బన్ ప్రమాదకర స్థాయిలో తగ్గడం మన నేలల గుండె బలాన్ని కోల్పోవడమే. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులను ఇష్టం వచ్చినట్లుగా వాడటం వలన నేలలు కలుషితమై పోషకాల సమతుల్యత దెబ్బతింటోంది. అతిగా నీటిపారుదల చేయడం వలన నేలలు ఉప్పగా, క్షారంగా మారి పంటలు పండించడానికి కష్టంగా మారుతున్నాయి. నీటి పారుదల సరిగా లేనిచోట నీరు నిలిచిపోయి, మొక్కల వేర్లు చనిపోవడం చూస్తుంటే, మన నీటి యాజమాన్యం ఎంత నాసిరకంగా ఉందో అర్థమవుతోంది. చిన్న కమతాల రైతులు సాంకేతికతను అందుకోలేకపోవడం, నేల పరీక్షలు చేయించుకోకపోవడం, పంట అవశేషాలను తగులబెట్టడం వంటి పద్ధతులపై అవగాహన లేకపోవడం సామాజిక వైఫల్యం. కేవలం రెండు లేదా మూడు సెంటీమీటర్ల మట్టిని ఉత్పత్తిచేయడానికి వేల సంవత్సరాలు పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ వాస్తవం మనందరినీ ఆత్మపరిశీలన చేసుకునేలా చేయాలి. ఈ సవాళ్లను అధిగమించడానికి, మనం కేవలం సాంకేతికతపై ఆధారపడకుండా, మనసు పెట్టి సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి. నేల కోత సమస్యను తగ్గించడానికి అడవులను పెంచడం, గట్ల నిర్మాణం వంటి పద్ధతులను మనం జాతీయ ఉద్యమంలా చేపట్టాలి. సేంద్రియ కార్బన్ కొరతను తీర్చడానికి పంట అవశేషాలను తగులబెట్టకుండా నేలలోనే కలిపేయాలి. పశువుల ఎరువు, జీవామృతంవంటి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి. ప్రభుత్వం ఇచ్చే నేల ఆరోగ్య కార్డులను తప్పనిసరి చేసి, దాని ఆధారంగానే రైతులు ఎరువులు వాడేలా కఠిన నిబంధనలు పెట్టాలి. అప్పుడే పోషకాల అసమతుల్యత తగ్గుతుంది. నీటి యాజమాన్య సమస్యల పరిష్కారానికి బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి నీటిని ఆదా చేసే పద్ధతులను యుద్ధప్రాతిపదికన అమలు చేయాలి. చిన్న రైతులను సంఘాలుగా ఏకం చేసి, వారికి నిరంతరంగా శిక్షణ ఇవ్వడం ద్వారానే మార్పు సాధ్యమవుతుంది. మన వ్యవసాయ రంగ సుదీర్ఘ విజయం, దేశ ఆహార భద్రత పూర్తిగా నేల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, రైతులు, ముఖ్యంగా ప్రతి పౌరుడు సమష్టిగా ఈ సాంకేతిక, విధాన పరమైన పరిష్కారాలను అమలు చేసినప్పుడే మన వ్యవసాయ నేల దీర్ఘకాలికంగా సారవంతంగా ఉంటుంది. నాణ్యమైన నేలనే ఆరోగ్యకరమైన పంటలకు, పౌష్టికాహారానికి, సుస్థిర ఆర్థిక వ్యవస్థకు మూలాధారం. నేల సంరక్షణ అనేది కేవలం రైతు బాధ్యత మాత్రమే కాదు. ఇది మనందరి భవిష్యత్తు కోసం మనం చేపట్టాల్సిన జాతీయ కర్తవ్యం!. ●

# ప్రజావాక్కు



## గిడ్డంగులు ఏర్పాటు చేయాలి

దేశంలో రైతుపండించిన ధాన్యానికిఉత్పత్తులకు మార్కెట్‌లోకి వెళ్లేవరకు సంశయంగా ఉంటున్నది. అకాల వర్షాలు మన దేశ రైతుకు ఒకశాపంగా మారుతున్నవి. పండించిన ధాన్యాన్ని సురక్షితంగా భద్రంగా నిలువ చేయుటకు సరియైన గిడ్డంగులు ఏర్పాటు చేయడంలేదు. ఫలితంగా రైతు బ్రతుకు గాలిలో దీపంగా మారుతున్నది. లక్షలు పెట్టి పండించిన పంటలఫలితం అందకపోవడంవలన రైతు బ్రతుకు ఛిద్రంగా మారుతున్నది. దేశానికి అన్నం పెడుతున్న రైతుకు సరైన వసతులు కల్పించకపోవడం వలన ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. అన్నిరాజకీయ పార్టీ నాయకులు అధికారులురైతుల గురించిఎన్నెన్నో కట్టుకథలు చెబుతుంటారు. కానీ ఆచరణలో శూన్యం. క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వవలసిందే అత్యంత ఆధునిక స్టేడియాలు ఇతరత్రా వసతులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.

- దండంరాజ రాంచందర్ రావు, హైదరాబాద్

## ఓవర్ బ్రిడ్జి తిప్పలు

గత నెలలో గుంటూరు మార్కెట్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్‌ను కలిపే ఓవర్‌బ్రిడ్జిని శిథిలావస్థకి చేరిందని కూల్చేశారు. అధికారులు ఏవో కొన్నిప్రత్యామ్నాయ మార్గాలు చూపినా విద్యా, వైద్యం వంటి అత్యవసర పనులపై వెళ్ళే వారికి చాలా సమయంపడుతుంది. ఇది గుంటూరులో ముఖ్య కూడలి. మరో వైపు కొత్త బ్రిడ్జి నిర్మాణానికి సంవత్సరం పడుతుందో రెండు సంవత్సరాలు పడతాయోతెలియదు. ఈమధ్య ఆధునికటెక్నాలజీ సాయంతో వారం, తేలికపాటి ఇళ్లని నిర్మిస్తున్నట్లు తెలిసింది. అదే టెక్నాలజీతో ద్విచక్రవాహనాలు, ఆటోల వంటి తేలికపాటి వాహనాలు వెళ్ళే విధంగా ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

## ఉచిత న్యాయ సేవలు అందించాలి

వికలాంగులకు ఉచిత న్యాయ సేవలు అందించవలసిన అవసరం ఉంది. వికలాంగులకు సంబంధించిన భూమి సమస్యలు. అప్పుకాగితాల సమస్యలు. ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న వికలాంగుల పెండింగ్‌దరఖాస్తులు. వికలాంగులకు సంబంధించిన కుటుంబసమస్యల పరిష్కారం కోసంఉచిత న్యాయసహాయం అవసరం. తెలంగాణా రాష్ట్రంలో40లక్షలకు పైగావికలాంగులున్నారు.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## సంచార్ సాథీ తోడు గానా? నీడ గానా?

కేంద్రప్రభుత్వం సంచార్ సాథీయాప్‌ని అన్నిఫోన్లలో తప్పనిసరిగా ఇన్‌స్టాల్ అయి ఉండేలా తయారీదారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆ యాప్‌తో ఫోన్ ద్వారా జరిగే సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించడంతోబాటు, సకాలంలో అడ్డుకొనే అవకాశం ఉంటుందని చెప్తోంది. కొన్న ఫోన్ అసలా, నకిలీయా తెలుసుకోవడం, పోతే బ్లాక్‌చెయ్యడం సులువని, అందుకొనే ఫోన్ కాల్స్ మోసపూరితం అని గుర్తించి హెచ్చరించే వీలుంటుందని చెప్తోంది. ఆ యాప్ ద్వారాఏడు లక్షలఫోన్ల ఉనికి తెలిసిందని, లక్షలాది తప్పుడు కనెక్షన్లను రద్దు చేయడం జరిగిందని, కనుక ఆ యాప్‌ని రానున్న కాలంలో అన్ని ఫోన్లలో తప్పనిసరి చేస్తే మేలు జరుగుతుందని చెప్తోంది. ఈ ప్రకటన వినగానే ప్రతిపక్షాలు, కొన్నిసాంకేతిక పరిజ్ఞానం ఉన్నసంస్థలు ఆందోళన వెలిబుచ్చాయి. ఇలా ఒక యాప్‌ని ఫోన్‌లో తప్పనిసరి చేయడంలో ప్రభుత్వానికి వేరే ఉద్దేశాలున్నాయని అంటున్నాయి.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## స్టడీ అవర్స్ పెట్టాలి

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ విద్యాశాఖలో పని చేస్తున్న మంచి ఉపాధ్యాయులను అభినందించడం వారి సంస్కారాన్ని తెలియజేస్తున్నది. వారిని ప్రోత్సహిస్తూ ఉన్నారు. పదవ తరగతి విద్యార్థుల పరీక్షలనుదృష్టిలో పెట్టుకొని సెలవు దినాలలో ముఖ్యంగా ఆదివారాలలో స్టడీ అవర్స్ పేరుతో రోజుకు రెండు సబ్జెక్టులు చొప్పున విద్యార్థిని విద్యార్థులను చక్కటి పర్యవేక్షణలో చదివించాలని చూడటం చాలా మంచి నిర్ణయమే కానీ పదవ తరగతి వంద రోజుల ప్రణాళికలో ఉదయం ఎనిమిది నుండి సాయంత్రం ఐదు వరకువిద్యార్థులకు స్టడీ అవర్స్‌తో రోజుకు నాలుగు సబ్జెక్టులు నిర్వహించమంటూ విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్ణయం చేసే ఉన్నారు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## అతివలకు ఆర్థిక చేయూత

సమాజంలో మహిళల స్థానం మరింత బలపడాలంటే ఆర్థిక రంగంలోవారికి దృఢమైన చేయూత అవసరం. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు పథకాలు మహిళల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే కాదు, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలుఉపాధి, స్వయంఉపాధి అవకాశాలు పొందుతున్న తీరు పరిశీలిస్తే ఆర్థిక ఆత్మనిర్భరతకు ఇది ముఖ్యమైన అడుగు.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

ong-5_ong-5.qxd 12/4/2025 11:30 PM Page 1



## పేస్ అధ్యాపకురాలకి డాక్టరేట్ ప్రధానం

**ఒంగోలు, ప్రభాతవార్త**



స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ విభాగానికి సంబంధించిన షేక్ హీనా కౌసర్‌కి చెన్నైకి చెందిన సత్యభామ యూనివర్సిటీ వారు హైబ్రిడ్ ఫ్రేమ్ వర్క్స్ ఫర్ ఆండ్రాయిడ్ మాల్వేర్ డిటెక్షన్ యూజింగ్ స్టాటిక్ అండ్ డైనమిక్ డీప్ బిహేవియల్ ఎనాలసిస్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను షేక్ హీనా కౌసర్‌కి డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగినది ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, డాక్టరేట్ పొందిన షేక్ హీనా కౌసర్‌ని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సి వి సుబ్బారావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ డాక్టర్ ఎం రమణ బాబు,డీన్ ట్రైనింగ్ అని ప్లేస్మెంట్స్ రూప అక్కేష్ గారు మరియు అధ్యాపకులు డాక్టరేట్ పొందిన హీనా కౌసర్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాఠశాలలో ఫీజులు చెల్లింపుకు డిజిటల్ (యుపిఐ) వాడకంపై మాగుంట ప్రశ్న

**ఒంగోలు, ప్రభాతవార్త**




దేశం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇతర మాదమాల మాదిరి పాఠశాలలలో ఫీజులు చెల్లించడానికి (యుపిఐ) రియల్ టైం చెల్లింపు వ్యవస్థ వాడకం, ఈ వ్యవస్థ క్రింద నమోదయిన పాఠశాలలు, ప్రభుత్వానికి వచ్చిన ఫీజులు, ఉపాధ్యాయులకు శిక్షణ, వ్యవస్థ వినియోగం పెంపు చర్యలు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయక మంత్రి జయంత్ చౌధరి సమాదానమిస్తూ – అన్ని ఆర్థిక లావాదేవీల డిజిటల్ చెల్లింపులకు వాడే వివిధ రకాల ఎలక్ట్రానిక్ మాధ్యమాలను మాదిరిగానే పాఠశాలలలో ఫీజులు చెల్లించడానికి ఉపయోగపడే (యుపిఐ) రియల్ టైం చెల్లింపు వ్యవస్థను కూడా ప్రభుత్వం గట్టిగా మద్దతు ఇస్తుందని, విధ్య రాష్ట్రాలకు పరిదిలోని వని, ఫీజు వసూలు పద్దతులు, పాఠశాలలలో డిజిటల్ చెల్లింపులు తదితర విషయాలు రాష్ట్రాలు చూస్తాయని తెలిపారు. అన్ని పాఠశాలలలో అన్ని ఫీజులు వసూలుకు (యుపిఐ) రియల్ టైం చెల్లింపు వ్యవస్థకు సంబంధించి పరిశీలన, డిజిటల్ పద్దతులు తదితర అన్ని విషయాలకు సంబంధించి రాష్ట్రాలకు అన్ని సలహాలను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇస్తుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులో పట్టణంలో వై.వి.సుబ్బారెడ్డి స్వగృహంలో వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**ఒంగోలు, ప్రభాతవార్త**








సమగ్ర శిక్ష, జిల్లా విద్యాశాఖ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు ఈ క్రీడా పోటీలను ఏబీఎం పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈ క్రీడలను సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దాసరి అనిల్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. అనిల్ కుమార్ తన ప్రారంభ ఉపన్యాసంలో ప్రత్యేక అవసరాలు గల క్రీడాకారులు సాధారణ క్రీడాకారులకు ఏమాత్రం తీసిపోరని వారితో సమానంగా అన్ని క్రీడల్లో పాల్గొనేలా చూస్తామని, వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా సమగ్ర శిక్ష ద్వారా పూర్తి సహకారం అందజేస్తామని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల క్రీడాకారులకు వారి అభివృద్ధికి ఏం కావాలన్నా శాఖపరంగా అన్ని సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. ముఖ్యంగా గెలుపు ఓటముల కన్నా క్రీడ పోటీలలో పాల్గొనడం గొప్ప అంశమని ఇలాంటి పోటీలు ఇంకా ఇంకా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 100, 200, 300 మీటర్ల పరుగు పందెం డిస్క్ త్రో జావిలిన్ త్రో, షాట్ పుట్ లాంగ్ జంప్ హై జంప్ అంశాలలో పోటీలు జరిగాయి. విజయం సాధించిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం మొత్తం సహిత విద్య సమన్వయకర్త పి నాగేంద్ర నాయక్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు కే హేమలత, ఎం జాలరత్నంలు పాల్గొన్నారు. అదేవిధంగా పేరా ఒలంపిక్ అసోసియేషన్ నుంచి శ్రీహరి, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సహాయంగా స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) ఐఈఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఇన్స్పైర్ అవార్డు-2025 ప్రధానం

**ఒంగోలు, ప్రభాతవార్త**




సింహపురి ఎక్స్‌ప్రెస్స్ వే లిమిటెడ్ (ఎస్ఇఎల్) ఏ పోర్ట్ పోలియో కంపెనీ అఫ్ ఇంటీరిసే ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఇన్స్పైర్ అవార్డ్స్ 2025 గాను ప్రకాశం జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ గా ప్రకాశం జిల్లాలో పిల్లలకు చేసిన సేవలకుగాను ఉత్తమ ఇన్స్పైర్ అవార్డు 2025 అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వీఆర్వో ఓబులేసు, ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు, ప్రకాశం నెల్లూరు ఎన్‌హెచ్ఏ ఇన్చార్జి అనిల్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నర్సింగరాజు, సైన్స్ ఫెయిర్ కు వచ్చిన వివిధ స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, కళాకాలు కళాకారులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**కొండపి, ప్రభాతవార్త**



మండలంలోని పెద్దకండ్లగుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు యువ నాయకుడు మేడిదగంగయ్య( విష్ణు) రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముందుగా మంత్రి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా పలువురు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని యాబై మంది, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు కొల్లా మోహన్ కొల్లూరి మల్లిఖార్జునరావు పున్నయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## నేడే శిద్దా నివాసంలో అయ్యప్ప మహాపడిపూజ

### - సర్వ దీక్షా మాలలు ధరించిన భక్తులకు ఆహ్వానం...

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని తమ నివాసంలో శుక్రవారం రాత్రి 7 గంటలకు శ్రీ అయ్యప్పస్వామి మరియు దుర్గా అమ్మ వారి అఖండ పడిపూజ మహోత్సవము మరియు భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, శివస్వాములు, ఆంజనేయస్వాములు, భవాని మాతలు అందరూ ఈ భజన కార్యక్రమంలో పాల్గోని స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి హరిహర సుతుని కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నట్లు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఒంగోలు పాలిటిక్స్ పవర్ సిఫ్ట్.. టీడీపీ ఎంపీ రిటైర్‌మెంట్..!

**ఒంగోలు, ప్రభాతవార్త**






ఒంగోలు రాజకీయాల్లో భారీ మార్పుకు నాంది పలికేలా టీడీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సంచలన ప్రకటన చేశారు. మూడు దశాబ్దాల రాజకీయ ప్రయాణానికి ముగింపు పలుకుతూ తాను వచ్చే 2029 ఎన్నికల్లో పోటీ చేయ బోనని ప్రకటించారు. ఈ నిర్ణయం పార్టీకి గాని, ప్రజలకు గానివ్యతిరేకం కాదని, పూర్తిగా ఆలోచించి తీసుకున్నదేనని మాగుంట స్పష్టం చేశారు. అయితే తన స్థానాన్ని ఇప్పుడు తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డికి అధికారికంగా అప్పగించబోతున్నట్లు మాగుంట ముందుగానే ప్రకటించడం హైలెట్‌గా నిలిచింది. మాగుంట శ్రీనివాసులురెడ్డి తీసుకున్న రిటైర్మెంట్ నిర్ణయం రాష్ట్ర స్థాయి రాజకీయాల్లో పెద్ద చర్చనీయాంశమైంది. సాధారణంగా ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు నేతలు తమ రాజకీయ ప్రస్థానం కొనసాగించేందుకు మొదలు పెడతారు. కానీ మాగుంట మాత్రం మూడు సంవత్సరాలు ముందుగానే 2029 ఎన్నికల్లో పోటీ చేయబోనని ప్రకటించడంతో తన వారసుడికి దారి సుగమం చేసే ప్రయత్నంగా కనిపిస్తుంది. పైగా నన్ను ఆశీర్వదించినట్లు నా కుమారుడిని ఆశీర్వదించాలి అని ఆయన ప్రజలకు చేసిన అభ్యర్థన ఒంగోలు రాజకీయాల్లో కొత్త చర్చలకు దారి తీస్తుంది. వాస్తవానికి రాఘవరెడ్డి రాజకీయాల్లో కి రావడం కొత్త విషయం కాదు. వైసీపీలో ఉన్నప్పుడే మాగుంట ఆయనను గ్రౌండ్‌లెవల్‌లో యాక్టివ్ చేశారు. గత ఎన్నికల్లో కూడా ఆయనకు టికెట్ రావచ్చని ఊహగానాలు వచ్చాయి. కానీ అప్పుడు పోటీ ఎక్కువగా ఉండడంతో చంద్రబాబు మాగుంటకే అవకాశం ఇచ్చారు. ఇక తాజాగా ఆయన రిటైర్మెంట్ ప్రకటనతో ఒంగోలు పాలిటిక్స్‌లో పవర్ సిఫ్ట్ ఖాయమైంది. కాగా మాగుంట కుటుంబం అంటే కేవలం రాజీయాలే కాదు దక్షిణాదిన లిక్కర్ వ్యాపారంలో పెద్ద సామ్రాజ్యం. దేశ వ్యాప్తంగా నెట్‌వర్క్ కలిగిన ఈ కుటుంబం ప్రభావం ఒంగోలు రాజకీయాల్లో ఎప్పుడు కీలకంగా ఉంటుంది. ఇక మాగుంట శ్రీనివాసులురెడ్డి రాజకీయ ప్రస్థానం ఒక రోలర్ కోస్టర్‌లాంటిదే. మొదటి కాంగ్రెస్ కెరీర్ ప్రారంభించి మూడు సార్లు లోకసభకు ఎన్నికైన ఆయన రాష్ట్ర విభజన తరువాత టీడీపీలోకి ఎంట్రీ ఇచ్చారు. అయితే ఆ ఎన్నికల్లో పరాజయం పాలైనప్పటికి చంద్రబాబు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీని వీడి వైసీపీ వైపు మొగ్గు చూపిన మాగుంట ఒంగోలు నుంచి ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. ఇక 2024కు ముందు మళ్లీ టీడీపీలోకి సిఫ్ట్ అవగా మరొక సారి ఒంగోలు ప్రజలు ఆయనకు పట్టం కట్టారు. ఇలా పార్టీల మార్పులు జరిగినా మాగుంట కుటుంబం పట్ల వ్యక్తిగత ఇమేజ్ వారి కుటుంబ ప్రభావం మాత్రం ఏ మాత్రం తగ్గలేదు. ఇది రాబోయే పవర్ సిఫ్ట్‌లో కీలక అంశంగా మారే అవకాశం ఉంది.

## కొణిజేటి రోశయ్య విగ్రహానికి నివాళులర్పించిన మద్దులూరి మహేంధర్‌నాథ్

**చీరాల, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



రాజకీయ, దురంధరుడు, బహు ముఖ ప్రజ్ఞ శీలి, మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కి.శే కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సంధ్బంగా చీరాల పట్టణ క్లామ్ మార్కెట్ సెంటర్లో ఉన్న రోశయ్య కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, చీరాల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, పట్టణ అధ్యక్షురాలు దర్శి నాగేంద్రమణి, వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

**చిన్నగంజాం(చీరాల), అక్టోబర్ 4, ప్రభాతవార్త**



చిన్నగంజాం మండలం మసీదుపేటలోని స్మశానం దగ్గర పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను చిన్నగంజాం ఎస్సై రమేష్ తన సిబ్బందితో అరెస్టు చేశారు. గురువారం సాయంత్రం వచ్చిన పక్కా సమాచారంతో ఎస్సై దాడులు నిర్వహించగా ఐదుగురు పట్టుపడ్డారు. వారి వద్ద నుండి 3200 నగదును స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎలాంటి సంఘవిద్రోహ కార్యక్రమాలు తలపెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి


**చీరాల, డిసెంబర్ 4, ప్రభాతవార్త**




ఈనెల 8,9వ తేదీలలో గుంటూరులో జరుగుతున్న అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య న్యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం సాయంత్రం వేటపాలెం అను మల్లీపేట చౌడేశ్వరి దేవస్థానంలో జరిగిన సమావేశంలో గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఏఐఎఫ్‌టీయు న్యూ అనుబంధ సంస్థ ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వార్తికోట సుబ్బారావు మాట్లాడుతూ దశాబ్దాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను లేబర్ కోడ్‌ల పేరుతో రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ లేబర్ కోడ్‌లు కార్పొరేట్ కంపెనీల యాజమాన్యాల కోసం రూపొందించినవేనని, కార్మిక వర్గపు హక్కులన్నింటిని కాలరాశి యాజమానుల దగ్గర బానిసల్లా పని చేసే స్థితికి కార్మిక వర్గాన్ని నెట్టే కుట్రలో భాగమని ఆయన దుయ్యబట్టారు. కోల్పోతున్న హక్కులను నిలబెట్టుకోవడానికి మెరుగైన పరిస్థితుల కోసం నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థను సాధించుకోవడానికి కార్మిక వర్గాన్ని సమీకరిస్తున్న ఏఐఎఫ్‌టీ యు న్యూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రంగనాథ్, రమేష్, దవళేశ్వరరావు, కోట సుబ్బారావు, బట్ట వెంకటేశ్వరరావు, బుద్ది వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ

**కురిచేడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గురు వారం నాడు మండలంలోని పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ పుస్తకాలను స్థానిక మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ చేతుల మీదుగా అందజేశారు.. ఎంఈఓ ఆర్.వస్త్రాం నాయక్ మాట్లాడుతూ టెస్ట్ మోడల్ పేపర్లను సద్వినియోగపరుచుకుని విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగిరెడ్డి, వైస్ ఎంపీపీలు అన్నెం అరుణ, కాశింబి, ఎంపీడీఓ వరప్రసాద్, ఎంఈఓ-2 సీహెచ్ సుబ్బారావు, యూటీఎఫ్ గౌరవ అధ్యక్షులు ఖాదర్ వలి, అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సంచలన నిర్ణయం.. మళ్ళీ ఐవీఆర్ఎస్ సర్వే

**ఒంగోలు, ప్రభాతవార్త**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి ఆయా పార్టీలు బలోపేతంపై దృష్టి సారించాయి. ఈ మేరకు క్రింది స్థాయి నుంచి పార్టీ స్థితిగతులపై పరిశీలన చేస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఒకడుగు ముందుకేసి ఇప్పటికే నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితి, నాయకుల పనితీరుపై పరిశీలన చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ పార్టీ నేతలకు దిశనిర్ధేశం చేస్తున్నారు. ఇటు తెలుగుదేశం పార్టీ కూడా జనసేన పార్టీ మాదిరిగానే అదే బాటలోకి దిగింది, గ్రామ, మండల, పట్టణాల్లో పార్టీ పరిస్థితిపై ఆ పార్టీ అధిష్టానం దృష్టి సారించింది. నాయకుల పనితీరుపై పర్యవేక్షణపై పనితీరు మొదలు పెట్టింది. ప్రజల్లోకి వెళ్లాలని, లేని పక్షంలో కఠిన నిర్ణయం తప్పదని ఆ పార్టీ అధినేత సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. మరో వైపు రాష్ట్ర జిల్లా కమిటీలపైన ఫోకస్ పెట్టారు. సామాజిక సమీకరణ ఆధారంగా జాబితాను రడీ చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గాల్లో నాయకుల పనితీరుపై ఐవీఆర్ఎస్ సర్వే చేపట్టారు. పదవులు ఇచ్చేందుకు పూర్తి స్థాయి కసరత్తు చేస్తుంది. ఈ ప్రక్రియను డిసెంబర్ 16 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర జిల్లా కమిటీల జాబితాను ఈ నెల 17వ తేదీన నారా లోకేష్ ప్రకటించనున్నారు. ఇప్పటికే అభ్యంతరాలు ఉన్న చోట మరోసారి ఐవీఆర్ సర్వే చేపట్టాలని పార్టీఅధిష్టానం నిర్ణయించింది. మూడు నాలుగు నియోజకవర్గాల్లో కొన్ని అభ్యంతరాలు వచ్చినట్లు సమాచారం. మంగళగిరి ఎన్టీఆర్ భవనంలో పార్టీ నాయకులకు శిక్షణ ఇస్తున్నారు. పార్టీ బలోపేతంపై సీనియర్ నేతల అభిప్రాయాన్ని కూడా తీసుకుంటున్నారు. శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొంటారు.

## దత్త జయంతి సందర్భంగా దత్తక్షేత్రంలో ఘనమైన దర్శనాలు

**చీరాల, డిసెంబర్ 4, ప్రభాతవార్త**





వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ దత్త జయంతి సందర్భంగా చల్లారెడ్డిపాలె పంచాయతీ పరిధిలోని దత్తక్షేత్రం వద్ద భక్తుల రద్దీ పెరిగింది. సుమారు 11ఎకరాల్లో విస్తరించిన ఈ దత్తక్షేత్రంలో దత్తాత్రేయుని భక్తులు ఘనంగా దర్శించుకున్నారు. రజిత ఆభరణ శోభితంతో శోభాయమానంగా పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో భక్తులను ఆకట్టుకుంది. దేవాలయం ప్రాంగణంలో పెంచ దత్తులు, ఆంజనేయ స్వామి, రాధాకృష్ణ, శ్రీరాములు, అష్ట లక్ష్మీ, సమేత షోడశ దత్తులతో సహా అనేక దేవతల విగ్రహాలు ప్రతిష్టించ బడిందని, భక్తుల కోరికలు నెరవేరుతాయని వారు విశ్వసిస్తూ, ప్రత్యేక హోమాల్లో పాల్గొన్నారు. క్షేత్రాన్ని శ్రీ మద్దులూరి మహేంద్రనాథ్, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ కన్వీనర్ ప్రమీల దేవి, అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావులు తెలిపారు. దత్త జయంతి మహోత్సవాలను పురష్కరించుకుని సుమారు పది వేల మందికి నిత్య అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి నున్నా శివప్రాద్, కోశాధికారి మురళి కృష్ణ, గోపాలరావు, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పరం సహకరించుకోవాలి

**కురిచేడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో ఒకరికొకరు పరస్పరం సహకరించుకొని మండల అభివృద్ధికి పాటుపడాలని జడ్పీటీసీ నుసుం నాగిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో తొలుత ఎంపీడీవో సత్యవరప్రసాద్ మాట్లాడుతూ అన్ని శాఖలకు సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంఈఓ ఆర్.వస్త్రాం నాయక్ విద్యశాఖ గురించి పూర్తి సమాచారాన్ని సభ దృష్టికి తెచ్చారు. ఇతర మండల శాఖ అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన వివరాలను సమస్యలను సభలో లేవనెత్తిన సమస్యలకు పరిష్కారాలను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు సంతమాగులూరులో పర్యటించనున్న ఇరువురు మంత్రులు

**- అభివృద్ధి పనులు ప్రారంభించనున్న మంత్రులు సత్యకుమార్,గొట్టిపాటి**





**సంతమాగులూరు డిశంబర్ 4, ప్రభాతవార్త**

సంతమాగులూరు మండలంలో శుక్రవారం రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, విద్యుత్‌శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించ నున్నారు. ఈపర్యటలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంబోత్సవాలు, అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించనున్నట్లు మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు చేవూరివాసురెడ్డి అనంతవరపు దేవదానం తెలిపారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాధమిక ఆరోగ్యకేంద్ర భవనం ప్రారంభించనున్నారు. అనంతరం సంతమాగులూరు సచివాలయం-2 నూతన భవనాన్ని ప్రారంభిస్తారు. తదుపరిసంతమాగులూరు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల , ప్రభుత్వ జూనియర్ కళాశాలోని 500మంది విద్యార్థులకు సైకిళ్లపంపిణీ చేస్తారు,సంతమాగులూరు ,పాతమాగులూరు గ్రామాల హిందువులకు ఉపయోగంగా ఉండే రు.40 వ్యయంతో నిర్మించిన ఖర్మశాల బవనాన్ని ప్రారంభిస్తారు, అనంతరం మండలంలోని నేతలు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారని వారుతెలిపారు.

## దేవాలయ నిర్మాణానికి నిధుల విడుదలపై గ్రామస్తుల హర్షం

**సంతమాగులూరు డిశంబర్ 4, ప్రభాతవార్త**

దేవాలయ నిర్మాణానికి నిధుల విడుదలపై గ్రామస్తుల హర్షం మండలంలోని కుందుర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన పునర్నిర్మాణానికి 1.76 కోట్ల రూపాయల నిధులు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని కామన్ గుడ్ ఫండ్ నిధుల నుంచి విడుదలైనట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యక్తిగత సహాయకులు కుక్కపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు నిధుల విడుదలపై గ్రామస్తులు తేలప్రోలు శ్రీనివాసరావు కుందుర్తి సురేష్ కృష్ణ అన్నా లీల ప్రసాద్ కొప్పక కొండలు తదితరులు హర్షం వ్యక్తం చేశారు నిధుల విడుదలలో సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

## సీఆర్ఎం డిమాండ్లను పరిష్కరించాలి

**బల్లికురవ, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



సీఆర్ఎం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపాలని యూనియన్ నేతలు నాగేశ్వరరావు, అశోక్‌బాబులు అన్నారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా గురువారం స్థానిక తహసీల్దార్ రవి నాయక్‌కు, విద్యాశాఖ అధికారి కాకాని రమేష్‌బాబులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్‌ల ఏబీ క్లస్టర్ల విభజన ప్రతిపాదనను విరమించాలని డిమాండ్ చేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఏ విధమైన వేతన పెంపు లేకుండా అధిక పని భారంతో సతమతమవుతున్నారన్నారు.

## ఖోఖోలో మెరిసిన వెలిగండ్ల విద్యార్థులు

**వెలిగండ్ల, డిసెంబర్ 4, ప్రభాతవార్త**





రాష్ట్ర స్థాయి ఖోఖోలో మండలానికి చెందిన ఇరువురు విద్యార్థుల తమ ప్రతిభను చాటారు. నవంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు అనకాపల్లి జిల్లా లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగిన 69వ రాష్ట్రస్థాయి అండర్ -14 ఇయర్స్ స్కూల్ గేమ్స్ ఖోఖో పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలురు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహారించిన వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కోర్ల వెంకట సాయి జాతీయ స్థాయిలోఖోఖో పోటీలకుఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌కే గౌషియా బేగం తెలియజేశారు. ప్రస్తుతం 94 తరగతి చదువుతున్న వెంకట సాయి 2026 జనవరి 16 నుంచి 21 వరకు రాజస్థాన్‌లోని కెక్రీలో జరిగే జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు మన రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహిస్తాడు. అదే విధంగా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జి.సాయి సందీప్ రెడ్డి గత నెలలో 21 నుంచి 23వ తేదీ వరకు తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో జరిగిన అండర్-17 ఇయర్స్ ఖోఖో పోటీల్లో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించే గోల్డ్ మెయిల్స్ సాధించాడు. ఈ సందర్భంగా వీరు క్రీడాకారులను, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.కాశీ విశ్వనాథ్, బి.రామకృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల విద్య కమిటీ చైర్మన్ ఎస్. వెంకట్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

## గోకులం షెడ్లను రైతులు వినియోగించుకోవాలి

**- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి**

**- నియోజకవర్గంలో 2వ విడతగా 6.28 కోట్లతో 314 గోకులం షెడ్స్ మంజూరు**

**వెలిగండ్ల, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



వెలిగండ్ల మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో గోకులం షెడ్‌కు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రైతుల పశువుల అభివృద్ధి కోసం చేపట్టిన పశువుల షెడ్ల నిర్మాణాల వలన రైతులకు ఎంతో ప్రయోజనకరమని ఆయన అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం, పాడి పశువుల అభివృద్ధి కోసం రాయితీ కింద గోకుల షెడ్లను, పశుగ్రాసాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజలతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జోసెఫ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్, మండల తహసీల్దార్ ఎస్.వాసు, ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ నాయక్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పుట్టిన రోజు సందర్భంగా కేజీబీవీ విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేసిన శివాజీ

**జరుగుమల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



ఆదర్శప్రాయమైన ప్రజానాయకుడు, సామాజిక సంక్షేమశాఖ మాత్యులు, హ్యాట్రిక్ విజయాలతో ప్రజల ప్రేమను గెలుచుకున్న మా మంత్రి, ఎమ్మెల్యే శ్రీ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పుట్టిన రోజు సందర్భంగా మండల పరిధిలోని కే.బిట్రగుంట కేజీబీవీ బాలికలకు టీడీపీ గ్రామ సీనియర్ నాయకులు వట్టిగుంట శివాజీ దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్య పాల్గొని విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పుట్టిన రోజు సందర్భంగా ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలను చేపట్టడం చాలా సంతోషకరమని ఒట్టిగుంట శివాజీని కొనియాడారు. నేటి బాలలే రేపటి పౌరులని, దుర అలవాట్లకు దూరంగా ఉండి, మంచి క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విద్యార్థులుగా ఎదగాలని ఆయన అన్నారు. ఈ వేదికగా శివాజీ మాట్లాడుతూ ప్రజల సమస్యలు విన్నవించుకుని వాటి పరిష్కారానికి అహర్నిశలు కష్టపడే మంత్రి మా ప్రాంతానికి దొరకడం నిజంగా అదృష్టం. మీ నాయకత్వంలో జరుగుమల్లి మండలం మాత్రమే కాదు, మొత్తం కొండపి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. మీ సేవా భావం, ప్రజల పట్ల మీ నిబద్ధత, యువతకు మీరు అందిస్తున్న ప్రోత్సాహం ఇవి అన్నీ మాకు స్ఫూర్తిగా నిలుస్తాయి. రాబోయే రోజుల్లో కూడా ప్రజల ఆశయాలు నెరవేర్చే నాయకుడిగా మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నామని, మీ జీవితంలో ఆరోగ్యం, ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం పుష్కలంగా ఉండాలని, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో వేడుకలు జరుపుకోవాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి-1 బత్తుల నాగేంద్ర వదన్, ఎంఈఓ-2 దోలా శ్రీనివాసరావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ ప్రవంతి, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు - ఎస్సై మాధవరావు

**హనుమంతునిపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని ఎస్సై కె.మాధవరావు హెచ్చరించారు. గురువారం మండలంలోని హాజీపురం అడ్డరోడ్డు నందు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారిపై వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. పెండింగ్ ఉన్న ఈ చలానాలను చెల్లించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహన చోదకులకు సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కోనో కార్పస్ చెట్ల తొలగింపు పనులు ప్రారంభించిన యర్రగొండపాలెం పంచాయతీ కార్యదర్శి

**- ఎట్టకేలకు మా ఉపముఖ్యమంత్రి ఆదేశాలు చెల్లుబాటు అంటూ సంతోషం వ్యక్తం చేసిన జనసేన నాయకులు**

**- డివైడర్లలో చెట్ల నరికివేతతో క్రిస్మస్, జనవరి, సంక్రాంతి ఫ్లెక్సీల హంగామా మొదలంటూ చర్చ**

**- డివైడర్లలో ఫ్లెక్సీలను పెట్టుకునేందుకు సెంటర్లను పంచుకోనున్న వైసీపీ, టీడీపీ పార్టీల శ్రేణులు**

**యర్రగొండపాలెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త**





శ్వాస కోశ వ్యాధులకు కారణమవుతున్న కారణంగా యర్రగొండపాలెం మేజర్ పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారి డివైడర్ మధ్యలో పెద్ద ఎత్తున నాటిన కోనోకార్పస్ జాతి మొక్కల తొలగింపు పక్రియను నూతన పంచాయతీ కార్యదర్శి షురూ చేశారు. శ్వాస కోశ వ్యాధులకు కారణమవుతున్నాయన్న కారణంగా యర్రగొండపాలెం మేజర్ పంచాయతీ పరిధిలో వైసీపీ ప్రభుత్వంలో లక్షలకు లక్షలు తగలేసి పెద్ద ఎత్తున నాటిన కోనో కార్పస్ జాతి మొక్కలను నేడు టీడీపీ ప్రభుత్వంలో తొలగింపు ప్కఇయ షురూ అయింది. ముందుగా బస్టాండ్ ప్రధాన రహదారి డివైడర్ మధ్యలో నాటిన మొక్కలను మూడు రోజులుగా ఎక్స్‌కవేటర్ సాయంతో పంచాయతీ కార్మికులు తొలగిస్తున్నారు. త్వరలోనే వాటి స్థానంలో అందమైన, ఆహ్లాదకరంగా కనబడేవిధంగా ఉండే మొక్కలను తీసుకువచ్చి నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు కార్యదర్శి చెబుతున్నారు. యర్రగొండపాలెం పట్టణ పరిధిలోని ప్రధాన రహదారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాల ఆవరణతో పాటు మైదానం ,ఇతర ప్రాంతాలలో ఈ మొక్కలను నాటారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన ఏపుగా పెరిగి పెద్ద పెద్ద చెట్లుగా మారి కనిపిస్తున్నాయి. తక్కువ సమయంలో గుబురుగా ఆకర్షణీయంగా కనిపించే ఈ మొక్కల నుంచి జాలువారే పుప్పొడి ఆరోగ్యానికి హానికరమన్న ప్రచారం సాగుతుండడంతో ఇటీవల కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ విషతుల్యపు మొక్కలను తొలగించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికి అధికారులు బేఖాతరు చేస్తుండడం తెలిసిన విషయమే. ఇలా పట్టణ ప్రధాన రహదారి డివైడర్లలో మధ్యలో కోనో కార్పస్ జాతి మొక్కలు ఉండడంతో వాటి వల్ల అనారోగ్యాన్ని కొనితెచ్చుకునే పరిస్థితి ఉందని బస్టాండ్‌లోని వ్యాపార వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరోనా సమయంలో బస్టాండ్ సెంటర్‌లో వ్యాపారాలు చేసే చాలా మంది మరణించిన విషయం విధితమే. దీనిపై ఎన్నో సార్లు ప్రజా ప్రతినిధులు స్పందించి అప్పటి అప్పటి కార్యదర్శికి ఆదేశాలు ఇచ్చినప్పటికి అతను చెట్లను తొలగించేందుకు ససేమిరా అంటూ చర్యలు గైకొనలేక పోయాడు. ఎట్టకేలకు నూతనంగా వచ్చిన కార్యదర్శి సంబంధిత అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన కానోకార్పస్ జాతి మొక్కలను తొలగించడం ప్రారంభించారు. ఈ విషతుల్యపు మొక్కల గురించి తెలిసిన ప్రజలు మొక్కల తొలగింపు చర్యలపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పోట్ల రామ సుబ్బయ్య మాట్లాడుతూ పట్టణంలో త్వరలోనే ఈ మొక్కలను తొలగించిన స్థానంలో మంచి ఆరోగ్యకరమైన జాతి మొక్కలను నాటుతామని తెలిపారు.

## కూలీ డబ్బులు ఇప్పించాలని ఊసా వెంకటేశ్వర్లకు విన్నవించుకున్న కూలీలు

**సీఎస్‌పురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



తాము చేసిన కూలీ పనులకు సంబంధించి తమకు రావాల్సిన కూలీ డబ్బులు ఇప్పించండి అయ్యా అంటూ మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన పలువురు కూలీలు వేడుకుంటున్నాఉ. కోవిలంపాడు గ్రామానికి చెందిన కూలీల చేత ఓ వ్యక్తి కూలీ పనులు చేయించుకుని కూలీ నగదు చెల్లించలేదని, దీంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసుకున్న సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు ఆ గ్రామానికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. గుంటూరు ప్రాంతానికి చెందిన సురేష్ అనే వ్యక్తి మండలంలోని అనికాలపల్లి గ్రామం వద్ద రైతులకు సంబంధించిన భూములను కౌలుకు తీసుకుని మిరప పంట సాగు చేశాడు. కోవిలంపాడు, సీఎస్‌పురం, అనికాలపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 40 మంది కూలీల చేత ఆ పొలంలో పని చేయించుకున్నాడు. వారం రోజుల పాటు తమ చేత పనులు చేయించుకుని కూలి నగదు చెల్లించకుండా ఉడాయించినట్లు కోవిలంపాడు కూలీలు ఊసా వెంకటేశ్వర్లు వద్ద వాపోయారు. తాము ఫోన్ చేస్తే ఇదిగో వస్తున్నా, అదిగో వస్తున్న అంటూ కొద్ది రోజులు సమాధానం చెప్పాడని, ఇప్పుడు ఫోన్ కూడా తీయడం లేదని వారు వాపోయారు. అతను ఎక్కడ ఉన్నాడో గుర్తించి తమకు ఇవ్వాల్సిన కూలీ డబ్బులు ఇప్పించి ఇబ్బందులు తీర్చాలని కూలీలు కోరుతున్నారు.

## అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**కొనకనమిట్ల, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



మండల సీఆర్ఎంటీలు పి.సురేష్, శ్రీనివాసరావు, కిరణ్ పలువురు వినతిపత్రం ఎంఈఓ-2 బరిగే నరసింహారావుకు గురువారం అందజేశారు. స్కూల్ కాంప్లెక్స్‌లను ఏ. బి క్లస్టర్ ప్రతిపాదిత విధానాన్ని విరమించాలని, 2016లో ఆమోదించిన వేతనాలను చెల్లిస్తున్నందున పెఇగిన ధరలకు అనుగుణంగా అర్హతలు ఆధారంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. డీఎస్సీలో వెయిటేజ్ ఇవ్వాలని, ట్రావెలింగ్ అలవెన్స్ పునరుద్దరించాలని ఇతర అంశాలను పరిష్కరించాలని కోరారు. సీఆర్ఎంటీలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ-1, ఎంఈఓ-2లకు జవాబు దారితనంగా ఉండడం వలన ఈ ముగ్గురులో ఏ ఒక్కరికి కనిపించకపోయిన ఆ రోజు పని చేయలేదనే భావనలో అధికారులు ఉంటున్నారని, ఒక పరిధిలో ఉంచి నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ఇప్పించాలని కోరారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల సతీమణి వసంతలక్ష్మీ

**కొనకనమిట్ల, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి రెండో రోజు గురువారం మండలంలో పది మందికి సీఎం సహాయనిధి కింద మంజూరైన మొత్తం 3,52,990లకు సంబంధించి చెక్కులను పంపిణీ చేశారు. గతంలో వివిధ ఆసుపత్రులలో చికిత్స చేయించుకుని ఆరోగ్యం మెరుగుపడిన లబ్ధిదారులకు చెక్కులను టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఆమె అందజేశారు. సిద్ధవరంలో ఇరువురికి, గొట్లగట్టులో ఇరువురికి, చిన్నారికట్ల, గరిమినపెంట, పాతపాడు, నాయుడుపేట, పేరారెడ్డిపల్లి, నాగంపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఈ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ మోరబోయిన బాబురావు, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, చిన్నారికట్ల సింగిల్ విండో అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, నాయకులు జవ్వాజి బాషాపతి నాయుడు, భీమాంజనేయరెడ్డి, కిలారి బొంతయ్య, పరిటాల సుబ్బయ్య, తిరుపతయ్య, శ్రీనివాసరావు, తెలుగు యువత కార్యదర్శి మువ్వా కాటంరాజు, ఆయా గ్రామాల తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

**- ఎస్సై కే.మాధవరావు**

**హనుమంతునిపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై కే.మాధవరావు సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వేములపాడు రోడ్డులో గురువారం ఎస్సై వాహనాలు తనిఖీ చేశారు. పలువురు వాహనదారులకు రోడ్డు ప్రమాదాల తో జరిగే నష్టాలు వివరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడతారని గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలకు పత్రాలు కలిగి ఉండాలని, చిన్న పిల్లలకు మోటార్ సైకిళ్ల ఇచ్చి ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని హెచ్చరించారు. పత్రాలు సక్రమంగా లేని వారికి జరిమానాలు విధించినట్లు ఎస్సై మాధవరావు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## జిల్లాస్థాయి క్రీడల్లో మెరిసిన విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు

**సింగరాయకొండ, డిసెంబర్ 4,ప్రభాతవార్త**




సమగ్ర శిక్షా ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులోని ఏబీఎం డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి (దిజూలీవి) క్రీడా పోటీలు నిర్వహించారు. అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీల్లో సింగరాయకొండమండలం తరఫునఐఈఆర్పీ ఉపాధ్యాయుడు పి. రామిరెడ్డి ముగ్గురు విద్యార్థులను పాల్గొనచేశారు. ఈ పోటీల్లో సీనియర్ విభాగం 400 మీటర్ల పరుగులో ఎస్.కె. సమీర్‌బాషా 1వ బహుమతి, జూనియర్ విభాగం 100 మీటర్ల రన్నింగ్‌లో పమ్మి చక్రధర్‌రెడ్డి 1వ బహుమతి, షాట్‌పుట్ విభాగంలో శీలం జయంత్ 1వ బహుమతి సాధించి మండల ప్రతిష్టను నిలబెట్టారు. విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. విజేతలకు గురువులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## మంత్రి స్వామికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**పొన్నలూరు,డిశంబర్ 4, ప్రభాతవార్త**



రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పుట్టినరోజు వేడుకలను గురువారం తూర్పు నాయుడుపాలెంలోని ఆయన నివాసంలో కార్యకర్తలు,నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాలు, పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబయ్య, మాజీ ఎంపిపి కొండ్రగుంట శ్రీనివాసరావు, పొన్నలూరు నీటి సంఘం అధ్యక్షులు మండవ ప్రసాద్, మండవ మురళి మోహన్, మండవ వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

**సింగరాయకొండ, డిసెంబర్4, ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రజలు ముందుకు రావాలని రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య పిలుపునిచ్చారు. పాత సింగరాయకొండ పంచాయతీ గవదగట్ల వారి పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మినీ గ్రంథాలయం ఏర్పాటు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల గ్రంథాలయానికి బీరువాను సవిడి బోయిన మురళి అందించగా, విద్యార్థుల కోసం కుర్చీలను షేక్ కరిముల్లా (ఢిల్లా) సమకూర్చారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు అరిబోయిన రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సింగయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మెగా పీటీఎం, మాక్ అసెంబ్లీ వంటి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఆ ఆలోచనలకు అనుగుణంగా పాఠశాలలో మినీ గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని శ్లాఘించారు. దాతల సేవా భావాన్ని ప్రశంసించారు. అనంతరం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జన్మదినం పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేల్పుల వాణి, ఉపాధ్యాయులు అంబటి బ్రహ్మయ్య, అజయ్‌కుమార్ చౌదరి, న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు, గవదగట్ల రమణయ్య, షేక్ నాసిర్, మించల బ్రహ్మేశ్వరరావు, బాపట్ల ప్రభాకర్, గోపిరెడ్డి, సుబ్బారెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు రజిని, శ్రీదేవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు

**తాళ్లూరు,డిసెంబర్ 4ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఐ వెంకటేశ్వరరెడ్డి, నాయకులు మానం రమేష్ బాబు, గొల్లపూడి వేణుబాబు, ఐ. శ్రీనివాసురెడ్డి, గొంది రమణారెడ్డి, రాచకొండ వెంకట్రావు, నావు లూరి విద్యా సాగర్, గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి (చందన), ఆవుల అది నారాయణ, సీహెచ్ వీర నాగిరెడ్డి, పోలంరెడ్డి రమణారెడ్డి రావి నూతల పరిశుద్ధ రావు, చాట్ల దాని, గంగిరెడ్డి కృష్ణారెడ్డి, కైపు రామకోటి రెడ్డి, జాష్టి శ్రీను, గిరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన వైవీ, బూచేపల్లి

**తాళ్లూరు,డిసెంబర్4 ,ప్రభాతవార్త**



తాళ్లూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఐదమకంటి వెంకట రామిరెడ్డి (ఐ వి రెడ్డి) కుమార్తెకు ఇటీవల వివాహం జరిగింది. గురువారం ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమానికి రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాదురెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు పాల్గొని. నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల కేంద్రం తాళ్లూరులో నూతనంగా నిర్మించునున్న గ్రంధాలయ భవనానికి రాజ్యసభ ఎంపీ గ్రాంటు ద్వారా రూ. 35 లక్షలు నిధులు మంజూరు చేశారు. భవనం నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. ఆయా కార్యక్రమాలలో వైవీ భద్రారెడ్డి, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి ,మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, మాజీ రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి ఐవి సుబ్బారెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు పులి ప్రసాద్ రెడ్డి, ఆలోకం హరిబాబు, వ్యవసాయ విభాగం అధ్యక్షులు గువ్వల వెంకట శ్రీనివాసులు రెడ్డి, దర్శి నియోజకవర్గం సాంస్కృతి విభాగం అధ్యక్షులు జక్కుల రామకృష్ణ, దర్శి నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు యత్తపు మధుసూదన్ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు కైపు అశోక్ రెడ్డి, సర్పంచులు మేకల చార్లెస్ సర్జన్, కోట శివ లక్ష్మి ్మ, వెంకటరామిరెడ్డి, వలి, చిమాట సుబ్బారావు, మందా శ్యాంసన్, మాజీ జడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వ రెడ్డి, వివిధ విభాగాల అధ్యక్షులు, పులి వెంకట రమణారెడ్డి, కటకంశెట్టి శ్రీనివాసరావు, కొర్రపాటి విష్ణు, నగుల వెంకట్రావు, నాయకులు గుజ్జల యోగిరెడ్డి, గూడ గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మన్నేరులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**సింగరాయకొండ,డిసెంబర్ 4, ప్రభాతవార్త**





మండలంలోని శానంపూడి గ్రామానికి చెందిన గుంజి వెంకటేశ్వర్లు (37) మన్నేరులో ప్రవాహానికి లోనై మృతి చెందిన సంఘటన గురువారంచోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లో బెల్దరి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న వెంకటేశ్వర్లు, తన బాబాయి గుంజి మసలయ్య మరణంతో స్వగ్రామానికి వచ్చాడు. గురువారం మధ్యాహ్నం ముసలయ్య అంత్యక్రియల కోసం మన్నేరు నదిని దాటి శ్మశానానికి వెళ్లి, కార్యక్రమం పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణంలో ఉన్నాడు. అంతలో అకాలంగా ఉధృతమైన మన్నేరు ప్రవాహానికి లోనై కొట్టుకుపోయాడు. స్థానికులు ఎస్సై బి. మహేంద్రకు సమాచారం ఇవ్వగా, వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని జాలర్ల సహాయంతో గాలింపు చర్యలు ప్రారంభించారు. కొద్ది దూరంలో వెంకటేశ్వర్ల మృతదేహం లభ్యం కావడంతో ఒడ్డుకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## గొట్టిపాటి లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు

**దొనకొండ,డిసెంబర్ 4,ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ గొట్టిపాటి లలిత్ సాగర్ జన్మదిన సందర్భంగా మండలంలోని బాధాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థుల కు దొనకొండ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల బ్రహ్మయ్య సొంత నిధులతో విద్యార్థులకు పలకలు, పెన్నులు, నోట్స్‌లు తదితర విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రిని గురువారం పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్స్ కేకులు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల కు చెందిన ఉపాధ్యాయ సిబ్బంది గ్రామస్తులు నూనె దేవదానం, భాస్కరరావు, నూనె సాయి ప్రకాష్, వైదన శేఖర్, వైదన సాల్మన్, మరికొందరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ దంపతులు ప్రత్యేక పూజలు

**దొనకొండ,డిసెంబర్ 4,ప్రభాతవార్త**



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యక పూజలు చేసిన దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ దంపతులు. టిడిపి యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదినోత్సం సందర్భంగా గురువారం శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

7_7.qxd 12/5/2025 12:22 AM Page 1



## ఘనంగా బాబా మందిరంలో దత్త జయంతి వేడుకలు

**మార్కాపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



దత్త జయంతి పర్వదినం సందర్భంగా గురువారం మార్కాపురం నెహ్రూ బజార్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో దైవీయ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వారం రోజుల పాటు సాయి భక్తులు గురుచరిత్ర పారాయణం చేస్తూ భక్తి పరమాయుహాన్ని సృష్టించారు. పర్వదినం రోజున ఉదయం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రనామవాళి, అర్చన, పూజ, దత్త హోమం, పూర్ణాహుతి వైభవంగా నిర్వహించారు. శాశ్వత ఉభయదారులుగా సకల నరసింహుల కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మైలటూరు రవి శంకరశర్మ పురోహితునిగా పూజ-హోమ కార్యక్రమాలను నిర్వహించారు. తరువాత సుమారు 500మందికి అన్నప్రసాదం అందించారు. కార్యక్రమంలో మందిరం అధ్యక్షులు పేరం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గోపాలుని హరిహరరావు, జాయింట్ సెక్రటరీ కరీం బాషా, గోపి శెట్టి కొండయ్య, సురే నాగేశ్వరరావు, విజయ్, ధూళిపాళ్ల మధుసూదన్, సాయిబాబా, కజ్జాయం సుబ్రహ్మణ్యం తదితరులు, మహిళా కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొని ఏర్పాట్లను నిర్వహించారు. మందిరం మేనేజర్ సతీష్ నాయుడు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాలకు భక్తులు విరివిగా హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.

### నేడు ఏపీ రైతు సంఘం సమావేశంను జయప్రదం చేయండి : దేవేండ్ల శ్రీనివాస్

**త్రిపురాంతకం, డిసెంబర్ 4,ప్రభాతావార్త**




ప్రకాశం జిల్లా మార్కాపురంలోని పూలసుబ్బయ్య భవన్‌లో ఈనెల 5వ తేదీ శుక్రవారం (నేడు) జరిగే ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా సమావేశానికి సంభందించిన కార్యక్రమం జరుగుతుందని ఏపీ రైతు సంఘం జిల్లానాయకులు దేవేండ్ల శ్రీనివాస్ స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో రైతాంగ సమస్యలను చర్చించడం జరుగుతుందని ప్రకృతి వైపరీత్యాలు వలన, తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం చెల్లించాలని, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని పత్తి పంటకు క్వింటాకు రూ.12వేల మద్దతు ధర చెల్లించాలని, తదితర విషయాలను చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి హనుమారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని శ్రీనివాస్, ఈ కార్యక్రమానికి హాజరైన ఎర్రగొండపాలెం నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి బాణాల రామయ్య తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి రైతులు, రైతుకూలీలు అందరు విరివిగా పాల్గొనాలని జయప్రదం చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున, పట్టణ ఎన్ఎస్‌పి శాఖ కార్యదర్శి సి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం అభివృద్ధికి నూతన అడుగులు

**- గోగులదిన్నెలో రైతన్న మీకోసం కార్యక్రమం**

**- రాయవరం గ్రామంలో కొత్త డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల**

**మార్కాపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి గురువారం మండల పరిధిలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాయవరం గ్రామంలో ఏర్పాటు చేసిన మార్కాపురం డివిజనల్ డెవలప్మెంట్ అధికారి నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

**గోగులదిన్నెలో రైతన్న మీకోసం కార్యక్రమం :** గోగులదిన్నె గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ 65రోజుల పోరాటాల ఫలితంగా మార్కాపురం జిల్లా సాధ్యమైందని, ఈ ప్రాంత ప్రజలు చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటారని తెలిపారు. జనవరి నాటికి మార్కాపురం జిల్లా ప్రకటన అమల్లోకి వస్తుందని వెల్లడించారు. వైయస్ఆర్‌సీపీ చేసిన అసత్య ప్రచారాలను ప్రజలు పట్టించుకోవద్దని, గతంలో వారు జిల్లా ఏర్పాటు పోరాటాలను వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ విషయంపై వైసీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధునాతన వైద్య సేవలను అందించే విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. మార్కాపురంలో మినీ మిర్చి యార్డు ఏర్పాటు జరుగుతుందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే వైసీపీ నాయకులు ప్రారంభోత్సవం చేసిన విషయాన్ని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గతంలో ఎవరైనా మీ ఇంటి వద్దకు వచ్చి సేవలు చేశారా?" అని ప్రశ్నించి, రైతన్న మీకోసం కార్యక్రమం రైతులకు ప్రభుత్వ ప్రత్యక్ష పరామర్శ అని అన్నారు. మార్కాపురం చెరువు నిండిపోయిందని, త్వరలో బోడపాడు చెరువు కూడా నిండుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిద్దలూరులో పేద విద్యార్థులపై ఫీజుల భారం

**గిద్దలూరు, డిసెంబరు 4 ప్రభాతవార్త**



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. రాచర్ల గేట్ వద్ద ప్రారంభమైన ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం విద్యార్థి నాయకులు స్థానిక తహసీల్దార్ ఆంజనేయ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు లేని నేపథ్యంలో ప్రైవేట్ కళాశాలలు పేద విద్యార్థులపై భారీ ఫీజులతో భారం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తల్లికి వందనం పథకం అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కాపురం మెడికల్ కళాశాలను పూర్తిగా ప్రభుత్వ నిర్వహణలో కొనసాగించాలని వినతిలో విజ్ఞప్తి చేశారు.

### సబ్‌జైల్‌ను తనిఖీ చేసిన న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ ఇబ్రహీం షరీఫ్

**గిద్దలూరు, డిసెంబరు 4 ,ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని సబ్ జైల్‌ను జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ షేక్ ఇబ్రహీం గురువారం షరీఫ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైల్లో ఉన్న ప్రతి ఒక్కరి కేసుల వివరములు అడిగి తెలుసుకున్నారు. చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినప్పుడు, మార్పు రావడం కోసం జైలులో ఉంచుతారని, జైలు జీవితమును అనుభవించిన తర్వాత మంచి పౌరులుగా మారి కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకోవాలని హితవు పలికారు. ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బును త్రాగుడు మొదలగు వ్యసనాలకు ఖర్చు చేసి, ఒంటిని మరియు ఇంటిని గుల్ల చేసుకోవద్దన్నారు. మద్యం త్రాగి మోటార్ వాహనములను నడిపితే చట్టరీత్యా నేరమన్నారు. అరెస్టు, బెయిల్, షూరిటీలు మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. జైల్‌లో అందుతున్న సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఖైదీలకు ఆహారంను అందించటానికై సప్లై చేసిన బియ్యము మరియు సరుకుల నాణ్యతను, జైలు పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరెండేంట్ యు లింగారెడ్డి ,లీగల్ ఎయిడ్ న్యాయవాది ఎన్ అహల్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, కోర్టు సిబ్బంది, జైలు సిబ్బంది, విచారణలో ఉన్న ఖైదీలు పాల్గొన్నారు.

### ఎస్‌వికెపి పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి కార్యక్రమం

**కంభం, డిసెంబరు 4 ,ప్రభాతవార్త**



కంభం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ పాలిటెక్నిక్ కళాశాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ జంకె సాయిబాబా ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ జంకె సాయిబాబా మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నరుగా పనిచేశారని తెలిపారు. రోశయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో సుధీర్ఘకాలంపాటు ఆర్థిక మంత్రిగా పనిచేశారని 15పర్యాయాలు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని తెలిపారు. ఆయన జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులుచంద్రమోహన్, నాగేశ్వరరెడ్డి, రాజేష్, కాలె శ్రీనివాసులు, పార్వతీశం, జీవానంద్, రమణ, చిట్టిబాబు, పరుచూరి ప్రభాకర్, నాదినేని వెంకట సుబ్బయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సురక్షిత తాగునీటి కోసం మార్కాపురం పురపాలక సంఘం ముందడుగు

**- ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు లక్ష్యం - డీవీఎస్ నారాయణరావు**

**మార్కాపురం, డిసెంబరు 4,ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిసెంబర్‌ను జల సురక్షమాసంగా ప్రకటించడంతో మార్కాపురం పురపాలక సంఘం పరిధిలోని నీటి వనరుల శుభ్రపరిచే కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రజల భాగస్వామ్యంతో నీటి ట్యాంకులు, శుద్ధి కేంద్రాలు, పరిసర ప్రాంతాల పరిశుభ్రతకు పురపాలక సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ కమీషనర్ పర్యవేక్షణలో జవహార్ నగర్ కాలనీలోని ఈఎల్ఎస్ఆర్ శుభ్రపరచడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం చేపట్టారు. మొత్తం ఆరు ఈఎల్ఎస్ఆర్‌లు మరియు ప్రధాన నీటి శుద్ధి కేంద్రం ఈ నెలలో పూర్తిగా శుభ్రపరిచే ప్రక్రియలో ఉన్నాయి. కమీషనర్ మాట్లాడుతూ ప్రజలు నీటి వినియోగంలో శ్రద్ధ వహించాలి. మీ ప్రాంతంలో నీటి నాణ్యత, లీకులు లేదా సరఫరా సమస్యలు గమనించిన వెంటనే ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు పనిచేసే హెల్ప్‌లైన్ 08596 222924కు లేదా పురమిత్ర యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదులు వెంటనే పరిష్కరించబడతాయని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఎఫ్ ఏ సి), అసిస్టెంట్ ఇంజనీర్ (ఐ/సి), వార్డు అమినిటీస్ సెక్రటరీ, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పొట్టిపల్లె గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

మండలంలోని తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పొట్టిపల్లె గ్రామంలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ ధికారులు తెలిపారు. పొట్టి పల్లె గ్రామంలో ఉదయం 9 గంటల నుండి, సాయంత్రం 5 గంటల వరకు ఆర్డిఎస్ఎస్ కొత్త లైన్ వేయడం జరుగుతుంది కావున విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా తెలిపారు.

### సీపీఐ నేత రమేష్ సతీమణి సుభాషిణికి పలువురు ఘన నివాళులు

**సంతనూతలపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలోని శాంతి నగర్‌లో గురువారం నాడు సీపీఐ కార్యదర్శి పైడి రమేష్ సతీమణి సుభాషిణికి పలువురు సీపీఐ నేతలు ఘన నివాళులర్పించారు. సీపీఐ నాయకులు అజయ్, ఫణీంద్ర, స్థానిక నేతలు ఇస్తర్ల నరసింహా రావు, చెంచయ్య, రామాంజి తదితరులు సుభాషిణి మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.

### నిరుద్యోగ మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

**సంతనూతలపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం ఎండ్లూరు డొంక వద్ద గల జిల్లా స్థాయి మహిళా ప్రాంగణంలో నిరుద్యోగ మహిళలకు ఉచిత కంప్యూటర్ కోర్స్ శిక్షణ తరగతులు జరగనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జే.రవితేజ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 15 నుండి 45 సంవత్సరాలు లోపు గల నిరుద్యోగ మహిళలు దీనిని సద్వినియోగపరుచుకోవాల్సిందిగా కోరారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాల కొరకు 9963005209 నంబరును సంప్రదించాల్సిందిగా జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి రవితేజ యాదవ్ తెలిపారు.

### టాటా ట్రస్ట్ సహకారంతో మధ్యాహ్న భోజనం పథకంపై అవగాహన

**- విజయ మోహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రోగ్రాం అసోసియేట్ శ్యాంబాబు**

**రాచర్ల, డిసెంబరు 4, ప్రభాతవార్త**



టాటా ట్రస్ట్ వారి సహకారంతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకంపై అవగాహన కల్పిస్తున్నామని విజయ మోహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రోగ్రాం అసోసియేట్ వి శ్యాంబాబు అన్నారు. మండల ఎంఈఓ వి గిరిధర్ శర్మతో కలిసి గురువారం ఆయన రాచర్ల జడ్పీహెచ్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వి.శ్యాంబాబు, ఎంఈఓ వి గిరిధర్ శర్మలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేసే ఫోర్టి ఫైడ్ బియ్యంలో మంచి పోషకాలు అధికంగా ఉంటాయని అన్నారు. బియ్యాన్ని ఒకసారి కడిగి గంజి వంచకుండా మగ్గించాలని ఆయన వంట వారికి సూచించారు. వంట చేసేవారు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించి వంట చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బిఎల్ రామా నాయక్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బాల్యవివాహాల పోస్టర్‌ను ఆవిష్కరించిన అధికారులు

**రాచర్ల, డిసెంబరు 4 ,ప్రభాతవార్త**



మండల ఎంపీడీవో కార్యాలయంలో బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని వాల్ పోస్టర్‌ను గురువారం స్థానిక ఎంపీడీవో ఎస్ వెంకట్రామిరెడ్డి, మండల ఎంఈఓ వి గిరిధర శర్మలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని తెలిపారు. బాల్యవివాహాలు చేసిన అందుకు ప్రోత్సహించిన వారంతా బాధ్యుల వుతారని అన్నారు. ముఖ్యంగా నేడు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌పై ఆయన ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమయపాలన పాటించి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులంతా ప్రత్యేక కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో (జి ఎస్‌డబ్ల్యూఎస్) ఓవికె శ్రీనివాస్ కుమార్ ఎంఈఓ1 షేక్ మొయినుద్దీన్, రాచర్ల జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం రామా నాయక్, అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### హుస్సేన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన వైకాపా శ్రేణులు





**పామూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

పామూరు పట్టణంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంగసాని హుస్సేన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి రామిరెడ్డి తవ్వ సాగర్‌రెడ్డి, తవ్వ ఇంద్రారెడ్డి, నడింపల్లి శ్రీను, షేక్ చాంద్ భాష, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరాం శ్రీనివాసులు, పాలేటి ప్రేమ్, మితికెన బాలకృష్ణ, నాగి రసూల్, కాలేశా, పోతుల రమేష్, షేక్ రసూల్, గంధం చార్లెస్, వాకమల్ల కోటిరెడ్డి, నీరుకట్టు కొండలరావు, మంచికంటి మధు, పబ్బర్తి సూరి, గాజులపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల గురవయ్య, బడబాగ్ని రాజు, మానం ప్రసాద్, పటాన్ రసూల్ ఖాన్, తాతిరెడ్డి నర్సారెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### వెంకయ్య ఆశ్రమంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ యశోదరా దేవి అన్నదానం

**మార్టూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



మార్టూరు కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పిటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామ వాస్తవ్యులు యశోదరాదేవి, ముప్పాళ్ళ(ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గుంటూరు-2 టౌన్) జాగర్లమూడి శ్రీనివాసరావు దంపతులు దత్త జయంతి సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ అధ్యక్షులు తన్నీరు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన వేశపోగు సుందర్

**హనుమంతునిపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



మండల పరిధిలోని దొడ్డిచింతల గ్రామం గోనవారి వివాహ వేడుకలో వైఎస్సార్‌సీపీ హనుమంతునిపాడు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వేశపోగు సుందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పెండెం బాలస్వామి, జైపాల్, బెన్నీ, దేవసహాయం తదితరులు ఉన్నారు.

### శ్రీప్రసన్నాంజనేయస్వామికి లక్ష తమలపాకుల పూజ

**అద్దంకి, డిసెంబరు 4,ప్రభాతవార్త**



సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా లక్ష తమలపాకులు పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమం విజయవాడ వాస్తవ్యులు న్యూ మార్నింగ్ స్టార్ అధినేత పానకాల శ్రీనివాసరావు ధర్మపత్ని యశోద ఉభయదాతలుగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాలకమండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్ రావు దంపతులు , ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి మదమంచి తిమ్మనాయుడు , మాజీ జెడ్పిటిసి సంధిరెడ్డి శ్రీనివాసరావు, వేద పండితులు చినబాబు, పెదబాబు ,కోట లక్ష్మీనారాయణ ,బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల 103వ జయంతి వేడుకలు

**అద్దంకి, డిసెంబరు 4,ప్రభాతవార్త**



గాన గంధర్వ పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరావు 103 వ జయంతి సందర్భంగా మునిసిపల్ ఆఫీస్ వద్ద గల ఘంటసాల విగ్రహానికి జానపద కళా పీఠం ఆధ్వర్యంలో పూలమాల వేసిఘనంగా నివాళిలర్పించారు. సంగీత సామ్రాజ్యానికి ఆయన చేసిన సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ ఉబ్బా దేవపాలన, కార్యదర్శి విద్వాన్ జ్యోతి చంద్రమోళి, పద్య రచయిత చెన్నుపాటి రామాంజనేయులు, దాసభారతి అధ్యక్షులు చెన్నుపల్లి నాగేశ్వరావు, రోటరీ పూర్వ అధ్యక్షులు చప్పిడి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

### పున్నయ్యకు ఈదా నివాళి

**అద్దంకి , డిసెంబరు 4, ప్రభాతవార్త**



అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామస్తుడు మురికిపూడి పున్నయ్య రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. బాపట్ల జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు ఈద శ్రీనివాస్‌రెడ్డి వారి మృతదేహాన్నికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఆయన కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.

### గోకులం షెడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర

**హనుమంతునిపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రైతుల, పశువుల అభివృద్ధి కోసం చేపట్టిన గోకులం షెడ్లతో నిర్మాణాల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం ఉందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కూటగుండ్ల పంచాయతీ దొంతవారిపల్లి గ్రామంలో ఎన్ఆర్‌ఈజీఎస్ పథకం కింద నిర్మించే పశువుల షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధులుగా పాల్గొని గోకులం షెడ్డుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం, పాడి పశువుల అభివృద్ధి కోసం రాయితీ కింద గోకులం షెడ్లను అందిస్తోందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటగుండ్ల గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డీడబ్ల్యూఎంఏ పీడీ జోసెఫ్ కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి, సొసైటీ చైర్మన్ కుందురు నారాయణరెడ్డి, మండల యూనిట్ కన్వీనర్ దేవిరెడ్డి రాజారామిరెడ్డి, నియోజకవర్గ ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు బాలసాని కోటయ్య, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, తదితర నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్పస్వాములకు బియ్యం అందించిన సేవాస్ఫూర్తి కమిటీ

**అద్దంకి, డిసెంబరు 4, ప్రభాతవార్త**



అద్దంకిలోని శ్రీప్రకాశం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన 1989-90 బ్యాచ్ పూర్వవిద్యార్థుల సేవా స్ఫూర్తి కమిటీ వారు గురువారం సింగరకొండలోని అయ్యప్పస్వామి గిడిలోని అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమం కొరకు 25 కేజీల 11రైస్ బ్యాగ్‌లు మొత్తం 15వేల రూపాయలు విలువగల 2 క్వింటాళ్ళ 25 కిలోలు బియ్యం అందించారు ఈ సందర్భంగా కమిటీ ప్రధానకార్యదర్శి జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ తమ 1989-90 పూర్వ విద్యార్థుల బ్యాచ్ మిత్రులము గత 10 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, అలాగే మా బ్యాచ్ మిత్రుడైన శ్రీరామ్ రామలింగేశ్వరరావు సింగరకొండ లోని అయ్యప్పస్వామి గుడికి ట్రెజరర్ గా పనిచేస్తున్న తమ బ్యాచ్ మిత్రుడైన శ్రీరాం రామలింగేశ్వరరావు అభ్యర్థన మేరకు అయ్యప్పస్వాముల అన్నదాన కార్యక్రమం కొరకు తమ బ్యాచ్ మిత్రులైన కుమ్మరపల్లి రామసుబ్బారావు, గార్లపాటి మురళీకృష్ణ, కమిటీ అధ్యక్షులు దామా వెంకటేశ్వర్లు, మిత్రుడు మోహన్నవర్మ, ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు, సైదులు, యొక్క ఆర్థిక సహకారంతో ఈ బియ్యం అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల నరహరి, బెల్లం రాజేష్, బత్తుల పురుషోత్తం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి

**- దేవాలయాల పునర్నిర్మాణానికి నిధులు**

**- ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**

**మార్టూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషి సిఫార్సుతో రాష్ట్ర ప్రభుత్వం ఏడు దేవాలయాల పునర్నిర్మాణానికి రూ.8.40 కోట్ల సీజీఎఫ్ నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ సీజీఎఫ్ నిధులు(కామన్ గుడ్ ఫండ్) మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరువ కృషితో ఆలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీంతో పర్చూరు నియోజకవర్గంలో పలుఆలయాలు పూర్వవైభవం సంతరించుకొనున్నాయి. పర్చూరులోని వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.1.75 కోట్లు, భీమేశ్వరాలయానికి రూ.1.50 కోట్లు, దేవరపల్లిలోని వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.1.00 కోట్లు, గర్నెపూడిలోని విఘ్నేశ్వర, విశ్వేశ్వర ఆలయాలకు రూ.1.00 కోట్లు, అనంతవరంలోని వేణుగోపాలస్వామి ఆలయం రూ.1.05 కోట్లు, సురవరపుపల్లిలోని చెన్నకేశవ దేవాలయానికి రూ.1.05 కోట్లు, సంతరావూరులోని శ్రీరామలింగేశ్వర ఆలయానికి రూ.1.05 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులకు 33 శాతం మ్యాచింగ్ గ్రాండ్స్‌తో ఆలయాల పనర్నిర్మాణం చేపట్టనున్నారు. పర్చూరులో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి ఎమ్మెల్యే ఏలూరి కృషి అభినందనీయమని ప్రజలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన పలు పురాతన దేవాలయాలు ఇప్పుడు పునరుద్ధరణ వైపు అడుగులు వేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణరెడ్డిలకు నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులకు వినతి

**మార్టూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



రాష్ట్ర సీఆర్ఎంటీల సంఘం పిలుపు మేరకుబాపట్ల జిల్లాలోని అన్ని మండలాలలో గురువారం సీఆర్ఎంటీల సమస్యలపై తహశీల్దార్, మండల విద్యా శాఖాధికారులకు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాల నుండి జీతాలలో ఎటువంటి పెంపుదల లేనందున ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాల పెంపుదల, బీఈడీ, టెట్, పీజీ వంటి ఉన్నత విద్యార్హతలతో నియమించబడిన సీఆర్ఎంటీలకు విద్యార్హతకు తగిన వేతనం చెల్లించుట, క్లస్టర్ ప్రాతిపదికన నియమించిన సీఆర్ఎంటీలను ఇప్పుడు జిల్లాలను దాటి వేరే జిల్లాలకు కేటాయించడం, మండలంలో ఒకే అధికారికి జవాబు దారితనంగా వ్యవహరించడం, ఉద్యోగ భద్రత, ఉద్యోగి మరణాంతరం కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామకం కల్పించుట, ఖచ్చితమైన జాబ్ చార్ట్ వంటి ముఖ్య సమస్యల సాధనలో భాగంగా ఈనెల 8వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆత్మ గౌరవదీక్ష తదుపరి ఈ నెల 22వ తేదీ విజయవాడలో రాష్ట్ర వ్యాప్త ఆత్మగౌరవ దీక్ష నిర్వహించనున్నట్లుగా బాపట్ల జిల్లా అధ్యక్షులు గద్దె రమేష్ తెలియజేశారు.

## కనిగిరి సీఐ ఉప్పుటూరి శ్రీనివాసరావుకు టీడీపీ నేతల శుభాకాంక్షలు



**కనిగిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉప్పుటూరి శ్రీనివాసరావును గురువారం రాష్ట్ర తెలుగురైతు అధికార ప్రతినిధి రాచమల్ల శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మినేని వెంకటరెడ్డి, స్టేట్ ఐటీడీపీ ఆర్గనైజింగ్ స్కెటరీ బ్రహ్మం గౌడ్, కొల్లూరి శ్రీనివాసులు, కోటసురేష్, రమణారెడ్డి, సీఐ శ్రీనివాసరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి ప్రజల భద్రత, శాంతి చేకూర్చేందుకు కట్టుబడి పని చేస్తానని సీఐ శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.

## దేవాలయ సర్వీస్ ఇనాం భూములపై జాయింట్ ఇన్స్పెక్షన్

### తహాశీల్దార్‌కు నివేదిక సమర్పించిన దేవాదాయ శాఖ అధికారులు



**కనిగిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
కనిగిరి మండల పరిధిలోని సర్వీస్ ఇనాం భూములపై జరిగిన జాయింట్ ఇన్స్పెక్షన్ వివరాలను దేవాదాయ శాఖ మండల ఇన్‌చార్జి శ్రీగిరిరాజు నరసింహబాబు గురువారం తహసీల్దార్ జయలక్ష్మికి సమర్పించారు. భూముల ప్రస్తుత స్థితి, వినియోగం, రికార్డుల పరిశీలనతో పాటు వివాదస్పద పాయింట్లను వివరించినట్లు సమాచారం. సర్వీస్ ఇనాం ల్యాండ్స్‌కు సంబంధించి స్పష్టమైన రికార్డులు, పరిపాలనా చర్యలు తీసుకునేందుకు ఈ నివేదిక దోహదపడనుంది. భూ వివాదాలు నివారించేందుకు భూములపై ఉన్న హక్కులు, బాధ్యతలపై సమగ్ర పరిశీలన కొనసాగుతోందని తెలిసింది.

## షిర్డీ సాయిబాబా దేవస్థానంలో వైభవంగా దత్త జయంతి వేడుకలు





**కనిగిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
కనిగిరి షిర్డీ సాయిబాబా దేవస్థానంలో గురువారం దత్త జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. తత్త్రాత్రేయ స్వామి వారికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శాశ్వత ఉభయకర్తల ఆధ్వర్యంలో సామూహిక పూజలు జరపడం విశేషం. ఈ సందర్భంగా సద్గురు సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు 100 దుప్పట్లు పంపిణీ చేయగా, పేదలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు బోయిళ్ల తిరుపతిరెడ్డి, కుందురు తిరుపతిరెడ్డి, కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబుల్‌రెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు నార్లపాటి సాంబశివరావు, తంగుటూరి గోవిందరావు, మండ్లా వెంకటేశ్వర్లు, సింగరాజు మలకొండేశ్వరరావు, వీసీ రామశాస్త్రి, ఏసీ చెంచులు, పెన్నా వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, రాచర్ల నరేష్, పాల్వాది జగదీష్, పాల్వాది జయరాం, చక్కా హేమలత, అద్దంకి సుబ్రహ్మణ్యం, పేర్ల రమేష్, పైడిమర్రి సుబ్బయ్య, చక్కా కేశవ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ శ్రీనివాసరావును సన్మానించిన అబ్దుల్ గఫార్



**కనిగిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
కనిగిరి సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉప్పు శ్రీనివాసరావును గురువారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా,ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా శాంతిభద్రతలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా కట్టుదిట్టంగా పని చేస్తామని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఎపీజీఆర్ఎస్ అర్జీలకే తొలి ప్రాధాన్యం

### - కనిగిరి తహాశీల్దార్ నర్ర జయలక్ష్మీ



**కనిగిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
కనిగిరి మండలంలో రెవెన్యూసమస్యల పరిష్కారానికి ప్రజా గ్రీవెన్స్(పీజీఆర్ఎస్) అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తున్నట్లు తహసీల్దార్ నర్ర జయలక్ష్మీ గురువారం తెలిపారు. కలెక్టర్ రాజాబాబు ఆధ్వర్యంలో పవిత్ర ఫంక్షన్ హాల్‌లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మండలం నలుమూలల నుండి వచ్చిన 169 అర్జీలలో 35 అర్జీలను తక్షణమే పరిష్కరించామని చెప్పారు. భూవివాదాలున్న సందర్భాల్లో ఇరువురిని పిలిపించి ప్రశాంత వాతావరణంలో సంది చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, గ్రామ స్థాయిలో భూ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా నివేదికలు సమర్పించేలా రెవెన్యూ సిబ్బందికి సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. కనిగిరి మండలంలో భూ వివాదాలు ఎక్కువగా ఉన్న నేపధ్యంలో వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపుతున్నామని జయలక్ష్మీ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలను కూడా వీలైనంత త్వరగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి వారంలో మూడు రోజులు రెవెన్యూ సిబ్బందితో కలిసి గ్రామాల్లో పర్యటించి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి విద్యార్థుల ధృవీకరణ పత్రాలు త్వరితగతిన జారీ చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, ముఖ్యంగా కులం, ఈబీసీ ధృవీకరణ పత్రాల కోసం తప్పనిసరిగా టీసీ జత చేయాలని విద్యార్థులకు సూచించారు.

## ఘనంగా మంత్రి స్వామి పుట్టిన రోజు వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన పలువురు అధికారులు, నాయకులు, కార్యకర్తలు





**టంగుటూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
టంగుటూరు మండలంలో రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు మండలంలోని తూర్పునాయుడు పాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి స్వామిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు శాఖలోని సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ఎం.నిడమానూరు తెలుగుదేశం పార్టీ నాయకులు బోడపాటి అంజిబాబు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిడుగురాళ్ల సురేష్ బాబు,నిడమానూరు తెలుగు యువత నాయకులు మంత్రి స్వామిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం





**దర్శి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో దర్శి పట్టణంలో జిల్లా వ్యాప్త బంద్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే.విజయ్ మాట్లాడుతూ మార్కాపురం మెడికల్ కాలేజీను ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలి, పీ3 పద్ధతి వల్ల విద్యార్థులు,అక్కడి ప్రజలు తీవ్రనష్టానికి గురవుతారు. అలాగే యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీకి సొంత భవనాలు నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న రియింబర్స్‌మెంట్ బకాయిలను తల్లి అకౌంట్‌లో వేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్స్ నెరవేరని పక్షంలో ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తామని తెలియజేశారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పిచ్చయ్య మాట్లాడుతూ దర్శి పట్టణం లో డిగ్రీ కళాశాలలకు కేటాయించిన స్థలంలో భవనాన్ని నిర్మించి విద్యార్థులకు అండగా నిలవాలని మెరుగైన విద్యను అందించాలని, డ్రైవింగ్ స్కూల్‌ను వెంటనే పూర్తి చేసి ఉపాధిని అందించాలి, జీవో నెంబర్ 77ని రద్దు చేసి పేద బడుగు బలహీన వార్గలకు ఉన్నత విద్యను అందించేలా, యువగళం పాదయాత్ర మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బంద్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు యజ్ర, ఆనంద్, అర్జున్, చరణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కడియాల జన్మదిన వేడుకలు

### - అభిమాన నాయకునికి టీడీపీ శ్రేణుల శుభాకాంక్షలు - సందడి వాతావరణం



**దర్శి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
దర్శి తెలుగుదేశం పార్టీ యువనేత డైనమిక్ లీడర్ మన అందరి అభిమాన నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు గురువారం దర్శి పట్టణంలో గడియారస్తంభం వద్ద ముఖ్య అతిధులుగా మాజీ శాసనసభులు నారపుశెట్టి పాపారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కడియాల రమేష్ పాల్గొని ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు, స్వర్గీయ నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి డాక్టర్ లలిత్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి శ్రేణులు కోలాహాలంగా జై కడియాల జై గొట్టిపాటి అంటూ నినాదాలతో మార్మోగించి అందరికి అభిమాన పాత్రుడుగా ఉంటూ దరిశి అభివృద్ధిలో ముందుంటున్న అభిమాన నాయకుడు కడియాలకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలో హోర్డింగ్స్, ఫ్లెక్సీలతో అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, దర్శి, కురిచేడు మండల పార్టీల అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నెమిలయ్య, పట్టణ టీడీపీ అధ్యక్షులు చిన్న, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ స్టీవెన్, శోభారాణి, వార్డు కౌన్సిలర్లు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇన్‌చార్జీలు, వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## దర్శి అన్ని రంగాలలో అభివృద్ధే నా ఆకాంక్ష - డాక్టర్ కడియాల



**దర్శి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
దర్శి ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రజలు అందరూ సుఖసంతోషాలతో జీవించాలని తెలుగుదేశం పార్టీ యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆకాంక్షించారు. ఈ మేరకు డాక్టర్ కడియాల తన జన్మదినాన్ని పురష్కరించుకుని గురువారం రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్శి ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరినట్లు డాక్టర్ కడియాల తెలిపారు.

## పులిపాడులో జలరక్ష మాస కార్యక్రమం

### - ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్ బాబు



**ముండ్లమూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
మండలంలోని పులిపాడు గ్రామంలో జల రక్ష మాసకార్యక్రమం నిర్వహించిన అధికారులు జలరక్ష మాస కార్యక్రమంలో భాగంగా ముండ్లమూరు మండలం నందు డిసెంబర్ నెల మొత్తం వాటర్ ట్యాంకుల ఓహెచ్ఎస్ఆర్ జీఎల్ఎస్ ఆర్ 55 ఉన్నాయని, క్లీన్ చేయడం జరిగింది. వాటి పరిసర ప్రాంతాలు శుభ్రం చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పులిపాడు బృందావనం తండాలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఆర్.జనార్ధన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్‌బాబు, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి డోలాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ లక్ష్మీ



**దర్శి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పుట్టిన రోజు సందర్భంగా తిరుపతిలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు మంత్రి స్వామికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పుట్టిన రోజు సందర్భంగా మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి డాక్టర్ లలిత్ సాగర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ లలిత్ సాగర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**ముండ్లమూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ భర్త టీడీపీ యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని టీడీపీ నాయకులు లలిత్ సాగర్ దంపతులని ఘనంగా సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి,టీడీపీ నాయకులు దిరిశాల శ్రీనివాసరావు, పాల శ్రీను, పోలవరం టీడీపీ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

## మావనత సంస్థ తరుపున ఆర్థిక సాయం అందజేత



**దర్శి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
మానవత ఆత్మీయ సహకారం ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున ముగ్గురికి రూ.15వేలు చెక్కుల రూపంలో అందజేశారు. దర్శికి చెందిన యువకుడు కోడూరి వెంకట నారాయణ, వెలుగువారిపాలెం గ్రామానికి చెందిన ఆలూరి శ్రావణి, దర్శికి చెందిన బట్టువరపు అడుగులశ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాద్, కన్వీనర్ ధనిరెడ్డి వెంకటరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాస రెడ్డి, అధ్యక్షులు చీదెళ్ళ బసవయ్య, కార్యదర్శి గొర్రెపాటి వేణు, ట్రెజరర్ చింతా తిరుపతిరెడ్డి, డైరక్టర్స్ ఎస్‌కే ఖాదర్ మస్తాన్, రామకోటిరెడ్డి, లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రోశారావ్, సభ్యులు నాగరాజు, వెంకటరావు, కర్ణా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం గ్రామంలో కడియాల లలిత్ సాగర్ పుట్టిన రోజు వేడుకలు



**దర్శి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**
దర్శి మండలంలోని రామంచంద్రాపురం గ్రామం లో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దర్శి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వెన్నంటే ఉండి నడిపించే నాయకుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కడియాల లలిత్ సాగర్‌కి దర్శి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రామచంద్రాపురం గ్రామంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఫ్రూట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిచ్చయ్య, మోతుకూరి సైదా సాని, మైలా కోటేశ్వరి, శ్రీను, కృష్ణ, గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిద్దలూరు నగర పంచాయితీలో జల సురక్షమాసం కార్యక్రమం

**గిద్దలూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త**






గిద్దలూరు నగర పంచాయితీ పరిధిలో జలసురక్షమాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 4.50 ఎం.ఎల్.డి సామర్థ్యంగల ఏబిఎం పాలెం వాటర్ ట్యాంక్‌ను నగర పంచాయితీ కమీషనర్ రమణ బాబు ఆధ్వర్యంలో సమగ్రంగా శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ట్యాంక్ చుట్టూ ఉన్న చెట్లను తొలగించడం, పరిసర ప్రాంతాలను శుభ్రపరచడంతోపాటు బ్లీచింగ్ పొడితో ట్యాంక్‌ను శుభ్రపరిచి పూర్తిగా పరిశుభ్రముగా మార్చినట్లు ఆయన తెలిపారు. పట్టణంలో ఉన్న మొత్తం 8వాటర్ ట్యాంకులను ఇదే విధంగా దశలవారీగా శుభ్రపరచి, తరువాత పెయింటింగ్ పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ప్రారంభం

### - పదోన్నతికి ఇచ్చిన అవకాశానికి మంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు

### - మార్కాపురం డివిపిఓ బాలు నాయక్





**మార్కాపురం, డిసెంబరు 4,ప్రభాతవార్త**
రాష్ట్రవ్యాప్తంగా డివిజనల్ అభివృద్ధి అధికారి (డివిపిఓ) కార్యాలయాలను ప్రభుత్వం వర్చువల్‌గా ప్రారంభించింది. ఈ క్రమంలో మార్కాపురం డివిపిఓ కార్యాలయాన్ని కూడా గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీరాజ్‌శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మార్కాపురం డివిజనల్ అభివృద్ధి అధికారి బాలు నాయక్‌ను ప్రసంగించమని కోరారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడు తూ మా జీవితం మొత్తం ఎంపిడిఓలుగానే కొనసాగిపోతుందేమో అనిపించిన రోజుల్లో,మా శాఖ అధికారు ల కొరకు మీరు చేసిన నిర్మాణాత్మక నిర్ణయాలు మా కెరీర్‌కు కొత్తదిశ ఇచ్చాయి. పెళ్లయినప్పటి నుంచి ఎంపిడిఓ పదవీ విరమణ వచ్చేంత వరకు కూడా ఎండిఓగానే ఉంటామనుకున్నాం. కానీ మీ దయతో డివిజనల్ అభివృద్ధి అధికారులుగా, సీఈవోలుగా జిల్లా స్థాయిలో పనిచేసే అవకాశం లభించింది. ఈ గౌరవం మా వృత్తి జీవితంలో ప్రత్యేకమైన మలుపు అని అన్నారు. ప్రభుత్వం తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టేందుకు అత్యంత నిబద్ధతతో విధులు నిర్వహిస్తామని బాలు నాయక్ తెలిపారు. తమకు పదోన్నతులు కల్పించినందుకు పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు, ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మార్కాపురం ఫిట్నెస్ సెంటర్ తరలింపుకు కార్మిక సంఘాల నిరసన






**మార్కాపురం, డిసెంబరు 4,ప్రభాతవార్త**
మార్కాపురం నందు ఉన్న మోటారు వాహనాల ఫిట్నెస్ సెంటర్‌ను నంద్యాలకు తరలించే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో కోర్టు సెంటర్ నుంచి ఆర్టీవో కార్యాలయం వరకు ర్యాలీ, ధర్నా చేపట్టారు. ఆర్టీవో చందన, బ్రేక్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావులకు వినతిపత్రం సమర్పించారు. కార్మిక సంఘాల నాయకులు డీకేఎం రఫీ, అందే నాసరయ్య మాట్లాడుతూ 120కిలోమీటర్ల దూరంలో ఫిట్నెస్ చేయించుకోవడం వాహన కార్మికులకు భారమని, గత 20 ఏళ్లుగా మార్కాపురంలో ఉన్న ఫిట్నెస్ సెంటర్‌ను తరలించే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిర్ణయంలో మార్పు లేకుంటే ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

## జాతీయ లోక్ అదాలత్‌కు సిద్ధమవుతున్న మార్కాపురం కోర్టులు

### - పోలీస్ అధికారులతో న్యాయవర్గం సమీక్ష సమావేశం



**మార్కాపురం, డిసెంబరు 4,ప్రభాతవార్త**
జాతీయ లోక్ అదాలత్ డిసెంబరు 13వ తేదీన జరగనున్న నేపథ్యంలో మార్కాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు పరిధిలోని ఆరు మండలాల పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జె కిషోర్ కుమార్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వై బాలాజీ మాట్లాడుతూ కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో సామరస్య వాతావరణం నెలకొల్పేందుకు, పరస్పరం ఆవేశంలో పెట్టుకున్న కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించేందుకు లోక్‌అదాలత్ ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలు కక్షలు వీడి పరస్పరం రాజీకి రావడం వల్ల పల్లెల్లో శాంతి భద్రతలు బలోపేతం అవుతాయని, జాతీయ లోక్ అదాలత్‌ను ఈ దిశగా వినియోగించుకోవాలని న్యాయమూర్తులు సూచించారు.

## ప్రజల వైద్య హక్కులను అమ్మకానికి పెట్టొద్దు

### - పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షపండు అవుతుంది

### - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరస్వామి




**మార్కాపురం, డిసెంబరు 4,ప్రభాతవార్త**
ఎస్ఎఫ్ఐ మార్కాపురం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లావ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. మార్కాపురంలో ఈ బంద్‌కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరస్వామి పాల్గొని ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేసే ప్రభుత్వ ఆలోచనను వెంటనే విరమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లాగా గుర్తించిన ప్రకాశం జిల్లాలో విద్యా రంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్య వైఖరి చూపిస్తోందని తెలిపారు. ప్రైవేటీకరణ కారణంగా స్థానిక పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షపండుగా మారుతుందని, మార్కాపురం ప్రజల వైద్య-విద్యా హక్కులను ప్రభుత్వం అమ్మకానికి పెడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ మోడల్ పేరుతో ప్రజలకు చేరువలో ఉన్న వైద్య సేవలను దూరం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన విద్యా హామీలను ఇప్పుడు పూర్తిగా మరిచిపోయిన ప్రభుత్వం, విద్యార్థులను ప్రాథమిక, ఉన్నత విద్య నుంచి దూరం చేస్తోందని అన్నారు. జీవో 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఏడాదిన్నర అయినా ఇప్పటికీ అమలు చేయకపోవడం ప్రభుత్వ అసమర్థతను చాటుతుందని పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు నాలుగేళ్లుగా పెంచకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను రూ.3వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లాకు నాలుగేళ్ల క్రితం కేటాయించిన విశ్వవిద్యాలయం, ట్రిపుల్ ఐటీ భవనాలు ఇంకా పూర్తి కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మార్కాపురం-గిద్దలూరు ప్రాంతాల్లో ప్రభుత్వ ఇంటర్మీడియట్,డిగ్రీ కళాశాలలు లేకపోవడం విద్యార్థులకు తీవ్ర సమస్యగా మారిందని, ఒంగోలు గవర్నమెంట్ జూనియర్ కళాశాల, దర్శి డిగ్రీ కళాశాలలు ప్రైవేట్ భవనాల్లో కేవలం నాలుగు గదుల్లో తరగతులు నిర్వహించడం ప్రభుత్వ వైఫల్యాన్ని చూపిస్తోందని అన్నారు. ఒంగోలులో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ విద్యను ప్రోత్సహించడం అనేది భవిష్యత్ తరాలపై మోపుతున్న అన్యాయమని బండి వీరస్వామి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మార్కాపురం నగర కార్యదర్శి వై జడేజా, అధ్యక్షులు పి అజయ్,కమిటీ సభ్యులు శ్రవణ్ కుమార్,సన్నీ, పి నాగరాజు, రంజిత్ కుమార్, బన్నీ, పవన్, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ గురించి కక్షిదారులకు అవగాహన కల్పించాలి



**గిద్దలూరు, డిసెంబరు 4 ప్రభాతవార్త**
ఈనెల 13వ తేదీన గిద్దలూరు కోర్ట్‌లో జరిగే జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంపై కక్షిదారుల కు అవగాహన కల్పించాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్ పోలీసులకు సూచించారు. గిద్దలూరు పట్టణంలో ఆరు మండలాల పోలీస్ అధికారులకు లోక్ అదాలత్ కార్యక్రమంపై ఆయన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమూవేశం లో పిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్ మాట్లాడుతూ కక్షిదారులు లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా రాజీ మార్గంలో ఎక్కువ కేసులు పరిష్కరించుకునేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, ఆరు మండలాలకు చెందిన పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIED

CHANGE OF NAME

I SEELAM ANJALI(OLD NAME) W/O RAMIREDDY, RESEDENT OF D. no. 1-114,PATAMAGULURU, SANTHAMAGULURU, BAPATLA, 523302,A. P, I HAVE CHANGED MY NAME as SEELAM ANJANI (NEW NAME )W/O RAMIREDDY, Here ofter My Name Is Know as SEELAM ANJANI (New name )W/O RAMIREDDY.

5-12Pg5 9_5-12Pg5.qxd 04/Dec/25 10:00 PM Page 1





ఢిల్లీలో పేరుకుపోయిన పొగమంచు మధ్య చిక్కుకున్న వాహనాలు

# వాయు కాలుష్యంతో పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు

## ఢిల్లీలో క్షీణిస్తున్న గాలి నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేసిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 4:** దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకి క్షీణిస్తుంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. వాయుకాలుష్యం అరికట్టేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో వాయు కాలుష్యంపై గురువారం ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో నిరసనలు తెలిపాయి. మాస్కులు ధరించి ప్రధాని ప్రకటనలు చేయడం ఆపి, చర్యలు చేపట్టడంపై దృష్టి పెట్టాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సమస్యపై పార్లమెంటులో చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఇందులో సోనియాగాంధీతో పాటు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. అనంతరం సోనియా విలేకరులతో మాట్లాడుతూ వాయు కాలుష్యంతో పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు అవస్థలు పడుతున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరగాలని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ డిమాండ్ చేశారు. ఎలాంటి వాతావరణాన్ని ఆస్వాదించాలి. బయట కాలుష్య పరిస్థితులు చూడండి. సోనియాగాంధీ చెప్పినట్లు పిల్లలు ఊపిరి పీల్చుకోలేకపోతున్నారు. అనేకమంది వృద్ధులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నారు. ఏటా ఈ పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఈ ప్రభుత్వం ప్రకటనలు చేయడం తప్ప, చర్యలు తీసుకోవడంలేదు. దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలి. ఇది రాజకీయ సమస్య కాదు. ప్రజలు ఇబ్బందిపడుతున్నారు అని అన్నారు. పార్లమెంట్‌లో శీతాకాల సమావేశాలు జరుగుతున్న తరుణంలో వాయుకాలుష్యంపై చర్చ జరపాలంటూ కాంగ్రెస్ ఎంపిలు కొందరు నోటీసులు జారీ చేశారు. ఇందులో పార్టీ ఎంపి మాణికం ఠాగూర్ మాట్లాడుతూ వాయు కాలుష్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా సలహాలు ఇస్తోందని మండిపడ్డారు. కాలుష్యం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై విమర్శలు గుప్పించారు.

# యాసిడ్ దాడి కేసు విచారణ 16యేళ్లు!

## దేశానికే సిగ్గుచేటు.. పెండింగ్ కేసుల వివరాలివ్వండి హైకోర్టులకు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** యాసిడ్ దాడి కేసు విచారణ 16ఏళ్లుగా కొనసాగుతుండటంపై సుప్రీంకోర్టు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఇది న్యాయ వ్యవస్థను అపహాస్యం చేయడమేనని పేర్కొంది. యాసిడ్ దాడి కేసులలో జాప్యం తగదు అని వ్యాఖ్యానించింది. దేశంలోని అన్ని హైకోర్టులలో పెండింగ్‌లో ఉన్న యాసిడ్ దాడి కేసుల విచారణలపై నాలుగు వారాల్లోగా సమాచారం అందించాలని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. ఢిల్లీలో రోహిణి కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఓ యాసిడ్ దాడి కేసును సుప్రీం విచారిస్తూ చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయమాలా బాగ్చితో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ.. 2009 నుంచి ఆ కేసు రోహిణి కోర్టులో ఉందని, ఇది న్యాయ వ్యవస్థను పరిహాసం చేయడమే అవుతుందని ధర్మాసనం చెప్పింది. ఇది చాలా సిగ్గుచేటు అంశమని, దేశ రాజధానిలో ఓ కేసు ఇంత కాలం పెండింగ్‌లో ఉంటే, మరి ఎవరు దీన్ని పరిష్కరిస్తారని, దేశానికే సిగ్గుచేటు అని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రభుత్వ పథకాలను పొందేందుకు యాసిడ్ బాధితులను దివ్యాంగులుగా గుర్తించాలని మాలిక్ చేసిన అభ్యర్థనను కేంద్రం పరిశీలించాలన్నారు.

# బిఎల్‌ఒలపై ఒత్తిడి వద్దు

## అదనపు సిబ్బందిని నియమించండి: రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** "ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో బూత్ లెవల్ అధికారుల(బిఎల్ఓ)పై ఒత్తిడి సరికాదు. బిఎల్ఓల పనిగంటలను తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. తక్షణమే ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి" అని సుప్రీంకోర్టు ఆదేశించింది. బిఎల్ఓలపై పనిభారం తగ్గించేందుకు అదనంగా సిబ్బందిని నియమించాలని ఆదేశించింది. ఎన్నికల కమిషన్ జారీ చేసిన సర్ ప్రక్రియలో విధుల నుంచి మినహాయింపు కావాలంటూ స్పష్టమైన కారణాలు చెప్పిన బిఎల్ఓల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పింది. వారి స్థానంలో సమర్థులైన అధికారులు, ఇతర సిబ్బందిని కేస్ టూ కేస్ ఆధారంగా నియమించాలని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో అవసరమైతే అదనపు సిబ్బందిని కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొంది. తమిళ నటుడు, తమిళగ వెట్రి కజగం పార్టీ నేత విజయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారించింది. బిఎల్ఓలుగా తమ విధులను నిర్వర్తించడంలో విఫలమైన అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవడంపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 32 ప్రకారం పని ఒత్తిడి కారణంగా విధులు నిర్వర్తించలేని బిఎల్ఓలపై ఎన్నికల కమిషన్ క్రిమినల్ చర్యలు తీసుకుంటుందని టివికె పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది.

# ముందు ఇండియా రండి తర్వాత మీ కేసు వింటాం

## - మాల్యాకు బాంబే హైకోర్టు చురకలు
## - విజయ్ పిటిషన్ విచారణ 23కు వాయిదా

**ముంబై, డిసెంబరు 4:** "ఎక్కడో ఉండి పిటిషన్‌పై సత్వర విచారణ చేయాలనడం కాదు, ముందు మీరు భారత్‌దేశానికి రండి. ఆ తరువాత మీ కేసును వింటాము" అని విజయ్ మాల్యాకు బాంబే హైకోర్టు చురకలంటించింది. పారిపోయిన ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించడంపై సవాల్ చేస్తూ వ్యాపారవేత్త విజయ్ మల్యా దాఖలు చేసిన పిటిషన్ గురువారం చీఫ్ జస్టిస్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ జరిగింది. ఈ సందర్భంగా మాల్యా తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ, పిటిషనర్ విజయ్ మాల్యా ప్రస్తుతం లండన్‌లో ఉన్నారని పేర్కొనడంతో చీఫ్ జస్టిస్ స్పందించి... "మీరు ఇక్కడి రండి, అప్పుడు తాము మీ వాదన వింటాము. అతను ఎప్పుడు వస్తాడనే దానిపై సూచనలు తీసుకోండి. మీరు మమ్మల్ని సంతృప్తిపరిచే వరకు స్టే లేదు" అని అన్నారు. ఈ పిటిషన్ తాము విచారించగలమా లేదా అనే దానిపై తమకు సందేహాలున్నాయంటూ విచారణకు డిసెంబర్ 23కు వాయిదా వేసింది.

# మోడీజీ! ఇదేం సంప్రదాయం

## - విదేశీ ప్రతినిధులను ప్రతిపక్ష నేతలు కలవకూడదా? : లోక్‌సభలో విపక్ష నేత రాహుల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** విదేశీ ప్రతినిధులు భారత పర్యటనకొచ్చినప్పుడు ఇక్కడి ప్రతిపక్ష నేతలతో సమావేశం కావడం సంప్రదాయంగా వస్తోంది. కానీ మోడీ ప్రధాని అయ్యాక సరికొత్త సంప్రదాయానికి తెరతీశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. విదేశీ ప్రతినిధులు భారత్‌కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతతో సమావేశం కాకుండా కేంద్రం అడ్డుకుంటోందని ఆయన విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దేశ పర్యటనకు కొన్ని గంటల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్లమెంట్ వెలుపల రాహుల్‌గాంధీ మీడియాతో... గతంలో విదేశీ ప్రతినిధులు దేశానికి వస్తే ప్రతిపక్ష నాయకుడితో సమావేశమవడం ఒక సంప్రదాయంగా ఉండేదని గుర్తుచేశారు. వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ఈ పద్ధతి కొనసాగిందని తెలిపారు. అయితే, ప్రస్తుత మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ సంప్రదాయాన్ని పక్కనపెట్టిందని ఆరోపించారు. "విదేశీ ప్రతినిధు లతో మమ్మల్ని కలవకుండా ప్రభుత్వం అడ్డుకుంటోంది. ప్రతిపక్ష నేతతో మాట్లాడొద్దని వారికి సూచిస్తోంది. ప్రభుత్వం తన అభద్రతాభావం కారణంగానే ఇలా చేస్తోంది" అని రాహుల్ పేర్కొన్నారు. ఈ దేశానికి కేవలం ప్రభుత్వమే కాదని, ప్రతిపక్షం కూడా ప్రజల గొంతుక అని ఆయన అన్నారు. జాతీయ అంశాలపై ప్రతిపక్షాల అభిప్రాయాలకు కూడా విలువ ఇవ్వాలని సూచించారు. ప్రధాని మోడీ, విదేశాంగ శాఖ దీనికి అనుమతించడం లేదని ఆయన స్పష్టం చేశారు.

**మోడీ విధానాలతో రూపాయి పతనం : ఖర్గే**

**- మోడీ సమాధానమివ్వాలి: ప్రియాంకగాంధీ**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే రూపాయి విలువ పతనమవుతోంది. ప్రపంచంలోనే మన కరెన్సీకి విలువ లేకుండా పోయిందని ఎఐసిసి అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తంచేశారు. ఇందుకు ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణమని ఆరోపించారు. గురువారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ "మోడీ ప్రభుత్వ విధానాల వల్లే రూపాయి బలహీనమవుతోంది. ఆ విధానాలు సరైనవి అయితే, రూపాయి పడిపోయేది కాదు. ఇది మన ఆర్థిక పరిస్థితి బాగోలేదని చూపిస్తోంది. మనం ఏది కావాలంటే అది చెప్పుకోవచ్చు, ఎంతైనా పొగడవచ్చు. కానీ రూపాయి పతనం దేశ నిజమైన ఆర్థిక పరిస్థితిని వెల్లడిస్తుంది. ప్రపంచంలో మా కరెన్సీకి విలువ లేదని ఇది స్పష్టం చేస్తోంది. 2014కు ముందు రూపాయి విలువ ఎందుకు పడిపోయిందో సమాధానాలు చెప్పాలని మోడీ ప్రశ్నించారు. ఈ రోజు మేం కూడా ప్రధాని మోడీని అదే ప్రశ్నిస్తున్నాం. ఆయన దీనికి సమాధానం చెప్పాల్సి ఉంటుంది" అని ఖర్గే అన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో రూపాయి పడిపోయినప్పుడు బీజేపీ చేసిన విమర్శలను గుర్తుచేశారు. "అప్పుడు విమర్శించారు కదా ఇప్పుడు వారి సమాధానం ఏమిటి?" అని ప్రియాంక గట్టిగా ప్రశ్నించారు. దేశ ఆర్థిక పరిస్థితిపై కేంద్రం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఐఎంఎఫ్ ఒత్తిడితో అమ్మకానికి పాక్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్



**ఇస్లామాబాద్, డిసెంబరు 4:** తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఒత్తిడితో తమ జాతీయ విమానయాన సంస్థ పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ ప్రైవేటీకరించేందుకు సిద్ధమైంది. ఈ విమానయాన సంస్థలో 51 శాతం నుంచి 100 శాతం వాటాల అమ్మకానికి ఈ నెల 23న బిడ్డింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రక్రియను మీడియాలో ప్రత్యక్ష ప్రసారం చేస్తామని ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పష్టం చేశారు. ఐఎంఎఫ్ నుంచి 7 బిలియన్ డాలర్ల ఆర్థిక ప్యాకేజీ పొందేందుకు పీఐఏ ప్రైవేటీకరణ అనేది ఒక ప్రధాన షరతు. గత రెండు దశాబ్దాల్లో పాకిస్థాన్‌లో జరుగుతున్న అతిపెద్ద ప్రైవేటీకరణ ప్రక్రియ ఇదే కావడం గమనార్హం. ఈ బిడ్డింగ్ కోసం నాలుగు కంపెనీలు అర్హత సాధించాయి. వాటిలో లక్కీ సిమెంట్ కన్సార్షియం, ఆరిఫ్ హబీబ్ కార్పొరేషన్ కన్సార్షియం, ఎయిర్ బ్లూ లిమిటెడ్‌తో పాటు పాక్ సైన్యం నియంత్రణలో ఉండే ఫౌజీ ఫౌండేషన్‌కు చెందిన ఫౌజీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్ కూడా ఉండటం చర్చనీయాంశమైంది. సంవత్సరాలుగా ఆర్థిక దుర్వినియోగం, అవినీతి, రాజకీయ నియామకాలతో పీఐఏ భారీ నష్టాల్లో మునిగిపోయింది. 2020లో 30 శాతం మంది పైలట్లు నకిలీ లైసెన్సులతో విమానాలు నడుపుతున్నారనే కుంభకోణం బయటపడటంతో సంస్థ ప్రతిష్ఠ పూర్తిగా దెబ్బతింది. ఈ కారణంగా యూరప్, అమెరికా, యూకే వంటి దేశాలు పీఐఏ విమానాలపై నిషేధం విధించాయి. దీంతో సంస్థ ఆర్థికంగా మరింత కుదేలైంది. తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టేందుకే మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితిలో ఉన్న పాకిస్థాన్, ఐఎంఎఫ్ షరతులకు తలొగ్గి తన జాతీయ విమానయాన సంస్థను అమ్మకానికి పెట్టింది.

# హెచ్-1బి వీసాదారులకు 'వెట్టింగ్' కష్టాలు

## ఆ సెట్టింగ్‌ను 'పబ్లిక్'లో ఉంచాల్సిందే!




**వాషింగ్టన్, డిసెంబరు 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి హెచ్1-బి వీసా జారీపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని నెలల క్రితం హెచ్-1బి వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంచిన ట్రంప్ యంత్రాంగం.. తాజాగా వెట్టింగ్ నిబంధనలు మరింత కఠినతరం చేసింది. ఆ వీసాలకు దరఖాస్తు చేసుకునే వారి లింక్డిన్ పేజీలు, రెజ్యూమెలను సమీక్షించాలని దౌత్యవేత్తలకు అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆదేశాలు ఇచ్చింది. వాక్ స్వాతంత్ర్యం అణచివేసేలా సెన్సార్‌షిప్‌ను అమలు చేసేందుకు గతంలో పనిచేసినట్లు తేలినా వారి వీసాలను తిరస్కరించవచ్చని స్టేట్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన మెమో వెల్లడి చేస్తోంది. ఈ నెల 2న అన్ని అమెరికా దౌత్య కార్యాలయాలకు వెట్టింగ్ ఆదేశాలు వెళ్లాయి. వాటి ప్రకారం.. హెచ్-1బితోపాటు హెచ్-4 వీసాదారులు రెజ్యూమె, లింక్డిన్ ప్రొఫైళ్లను సమీక్షించాలి. వారు అసత్య ప్రచారం, కంటెంట్ నియంత్రణ, ఫ్యాక్ట్ చెకింగ్,ఆన్‌లైన్ సేఫ్టీ వంటి విభాగాల్లో పనిచేశారు..? అని గమనిస్తారు. ఈ నెల 15 నుంచి ఈ సమీక్ష జరగనుంది. విద్యార్థులు, ఎక్స్‌ఛేంజ్ విజిటర్ల పైగా ఈ పరిశీలన ఉండనుంది. ఈ వీసాలకు దరఖాస్తు చేసుకున్న వారు తమ సోషల్ మీడియా ఖాతాల ప్రైవసీ సెట్టింగ్‌లను పబ్లిక్ చేయాలని యుఎస్ యంత్రాంగం ఆదేశించింది. యుఎస్ వీసా అనేది ఒక ప్రత్యేక అర్హత అని, అదొక హక్కు కాదని.. దేశ భద్రతకు ముప్పు కలిగించే దరఖాస్తుదారుల్ని గుర్తించేందుకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని స్క్రీనింగ్ చేస్తామని వెల్లడించింది. ఇది జాతీయ భద్రతా నియమని పేర్కొంది. యుఎస్ కంపెనీలు నిపుణులైన కార్మికులను నియమించుకునేందుకు హెచ్-1బి ప్రోగ్రామ్ అనుమతిస్తుంది. ఈ వీసాల ద్వారా అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న వారిలో ఎక్కువ భారత్, చైనాకు చెందినవారే. సోషల్ మీడియా వెట్టింగ్.. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేస్తారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఇదిలా ఉంటే.. హెచ్-1బి వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ చేసిన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే, హెచ్-1బి వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు అని వైట్‌హౌస్ స్పష్టతనిచ్చింది. అలాగే అమెరికాలో చదువుకొని, ఉద్యోగాల కోసం హెచ్-1బి వీసాకు దరఖాస్తు చేసుకొనే విదేశీ విద్యార్థులు లక్ష డాలర్లు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది.

# ఉక్రెయిన్‌లోని రష్యా ధాన్యాగారంపై బాంబుదాడి

క్యీవ్, డిసెంబరు 4: రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతోంది. తాజాగా ఉక్రెయిన్‌లోని వోవ్‌చాన్స్క్‌లో రష్యాకు చెందిన కీలకమైన డ్రోన్ కంట్రోల్ మరియు కమ్యూనికేషన్ కేంద్రాన్ని ఉక్రెయిన్ వైమానిక దళం విజయవంతంగా ధ్వంసం చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఒక ధాన్యాగారం పై అంతస్తులలో మాటువేసిన రష్యన్ డ్రోన్ బృందాన్ని లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్‌కు చెందిన సుఖోయ్27 ఫైటర్ జెట్ ఆకాశం నుంచి బాంబును జారవిడిచింది. అది నేరుగా లక్ష్యాన్ని ఛేదించడంతో భారీ పేలుడు సంభవించి, దట్టమైన పొగ, శిథిలాలు గాల్లోకి ఎగిరిపడ్డాయి. ఈ దాడిలో సుమారు 226 కిలోల (500 పౌండ్లు) బరువున్న జీబీయూ62 జేడీఏఎంఈఆర్ ప్రెసిషన్ గ్లైడ్ బాంబును ఉపయోగించినట్లు నిపుణులు గుర్తించారు. ఈ బాంబు జీపీఎస్ సాయంతో తనంతట తానే లక్ష్యాన్ని గుర్తించి ఛేదించగలదు. గ్లైడ్ కిట్ ఉండటం వల్ల, ఫైటర్ జెట్ లక్ష్యానికి చాలా దూరం నుంచే దీనిని ప్రయోగించే వీలుంటుంది. ఉక్రెయిన్ వద్ద ఉన్న పాత సోవియట్ కాలం నాటి మిగ్29 జెట్‌లలో కూడా పనిచేసేలా ఈ బాంబులను మార్పులు చేసినట్లు స్థానిక మీడియా పేర్కొంది.

ఇదిలా ఉండగా, రష్యా దళాలు చుట్టుముట్టిన మిర్నోగ్రాడ్ పట్టణం తీవ్రంగా ధ్వంసమైనట్లు అసోసియేటెడ్ ప్రెస్ విడుదల చేసిన డ్రోన్ ఫుటేజీలో స్పష్టంగా కనిపించింది. ఆ పట్టణాన్ని భూమిపై నుంచి పూర్తిగా తుడిచిపెట్టేందుకు రష్యా ప్రయత్నిస్తోందని ఉక్రెయిన్ సైనికాధికారి ఒలెక్సీ హోడ్జెంకో ఆరోపించారు. అక్కడి సైనికులకు ఆహారం, నీరు అందించేందుకు ఉక్రెయిన్ గ్రౌండ్‌రోబోట్ డ్రోన్‌లను ఉపయోగిస్తోంది.

# గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికే టాటాల అత్యధిక విరాళాలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** సార్వత్రిక ఎన్నికల సంవత్సరంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి విరాళాలు వెల్లువెత్తాయి. ప్రముఖ టాటా గ్రూప్ ఆధ్వర్యంలోని ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ (పీఈటీ) నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరంలో బిజెపికి ఏకంగా రూ.757 కోట్లు అందాయి ఈ ట్రస్ట్ మొత్తం 10 రాజకీయ పార్టీలకు రూ.914 కోట్లు పంచగా, అందులో దాదాపు 83 శాతం నిధులు ఒక్క బిజెపి ఖాతాలోకే వెళ్లడం గమనార్హం. ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికల ప్రకారం ఇదే ట్రస్ట్ నుంచి కాంగ్రెస్ పార్టీకి రూ.77.3 కోట్లు (8.4 శాతం) మాత్రమే అందాయి. బిజెపి, కాంగ్రెస్‌తో పాటు తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ), శివసేన, బీఆర్ఎస్, బీజేడీ, జేడీయూ, ఎల్జేపీ, డీఎంకే పార్టీలకు పీఈటీ తలా రూ.10 కోట్ల చొప్పున విరాళాలు అందించింది. ఈ నిధులన్నీ 15 టాటా గ్రూప్ కంపెనీల నుంచే వచ్చినట్లు ట్రస్ట్ వెల్లడించింది. టాటా సన్స్ (రూ.308 కోట్లు), టీసీఎస్ (రూ.217 కోట్లు), టాటా స్టీల్ (రూ.173 కోట్లు) ప్రధాన దాతలుగా ఉన్నాయి. మరోవైపు, కాంగ్రెస్ పార్టీకి 2024-25లో వివిధ ట్రస్టులు, సంస్థల ద్వారా మొత్తం రూ.517.37 కోట్లు విరాళాలుగా అందాయి.ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి అత్యధికంగా రూ.216. 33 కోట్లు అందాయి. సుప్రీంకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎలక్టోరల్ బాండ్లను రద్దు చేసిన నేపథ్యంలో రాజకీయ పార్టీలకు నిధులు సమ కూర్చడంలో ఎలక్టోరల్ ట్రస్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

## సంక్షిప్తంగా..

### సౌదీ లాటరీలో కేరళ వ్యక్తికి రూ.61.37 కోట్లు




**దుబాయి, డిసెంబరు 4:** సౌదీ అరేబియాలో నివసిస్తున్న భారతీయుడిని అదృష్టం వరించింది. కేరళకు చెందిన పీవీ రాజన్, అబుదాబిలో నిర్వహించిన బిగ్ టికెట్ లక్కీ డ్రాలో 25 మిలియన్ దిర్హామ్‌లు (భారత కరెన్సీలో సుమారు రూ.61.37 కోట్లు) గెలుచుకున్నారు. 15 సంవత్సరాలుగా లాటరీ టికెట్లు కొనుగోలు చేస్తున్న ఆయనకు ఎట్టకేలకు ఈ భారీ జాక్‌పాట్ తగిలింది. వివరాల్లోకి వెళ్తే, పీవీ రాజన్ 282824 నంబర్‌తో లాటరీ టికెట్‌ను కొనుగోలు చేశారు. తాజాగా నిర్వహించిన సిరీస్ 281 డ్రాలో ఆయన టికెట్‌కే మొదటి బహుమతి లభించింది. లాటరీ నిర్వాహకులు ఫోన్ చేసి ఈ శుభవార్తను అందించగా రాజన్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తనకు చాలా సంతోషంగా ఉందని, ఈ ప్రైజ్ మనీని తాను ఒక్కడినే వుంచుకోనని, తన 15 మంది సహోద్యోగులతో సమానంగా పంచుకుంటానని ఆయన ఉదారంగా ప్రకటించారు.

### ఇండిగో విమానానికి బాంబు బెదరింపు




**అహ్మదాబాద్, డిసెంబరు 4:** సౌదీ అరేబియా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో, దానిని అహ్మదాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. 180 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో కూడిన 6ఈ58 విమానం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. విమానం గాల్లో ఉండగానే ఇండిగోకు ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. అహ్మదాబాద్ సమీప విమానాశ్రయం కావడంతో, ముందు జాగ్రత్త చర్యగా అధికారులు విమానాన్ని అక్కడికి మళ్లించారు. ల్యాండింగ్ అనంతరం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) సిబ్బంది, స్థానిక పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌తో కలిసి విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు.

### సుష్మాస్వరాజ్ భర్త కన్నుమూత!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 4:** మిజోరం మాజీ గవర్నర్, బిజెపి దివంగత నేత సుష్మా స్వరాజ్ భర్త స్వరాజ్ కౌశల్ (73) కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమార్తె బన్సూరీ స్వరాజ్ వెల్లడించారు. 1952 జులై 12న హిమాచల్‌ప్రదేశ్‌లోని సోలన్‌లో జన్మించిన స్వరాజ్ కౌశల్ 37 ఏళ్ల వయసులోనే మిజోరం గవర్నర్‌గా నియమితులయ్యారు. ఆయన భార్య సుష్మాస్వరాజ్ ఢిల్లీ ముఖ్య మంత్రిగా, విదేశాంగమంత్రిగా సేవ లందించారు. 2019 ఆగస్టు 6న ఆమె మరణించారు.

### అమెరికాలో పాక్ ఉగ్రసానుభూతిపరుడి అరెస్ట్



**డెలావేర్;(యుఎస్),డిసెంబరు 4:** యూనివర్సిటీ ఆఫ్ డెలావేర్‌లో చదువుతున్న లుఖ్‌మాన్ ఖాన్‌ను గతనెల 24న అమెరికా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక పార్కులో పికప్ ట్రక్కులో అనుమానాస్పదంగా కనిపించడంతో అధికారులు వాహనాన్ని తనిఖీ చేశారు. ఆ సమయంలో వాహనంలో ఒక గ్లాక్ హ్యాండ్‌గన్, దానికి అమర్చిన 27 రౌండ్ల మ్యాగజైన్, సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌గా మార్చే కన్వర్షన్ కిట్, అదనంగా మరో మూడు లోడెడ్ మ్యాగజైన్లు, బుల్లెట్ ప్రూఫ్ ప్లేట్, చేతిరాతతో ఉన్న ఒక నోట్‌బుక్‌ను గుర్తించారు. అందులో ఆయుధాల వివరాలు, ఎలా ఉపయోగించాలి, ఎలా తప్పించుకోవాలి రాసి ఉన్నాయి.

### మళ్లీ విజృంభిస్తున్న మలేరియా

**జెనీవా, డిసెంబరు 4:** ప్రపంచదేశాల్లో మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. 2024లో దాదాపు 28.2 కోట్ల మంది మలేరియా బారిన పడగా, 6.10 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తన వార్షిక నివేదికలో వెల్లడించింది. గురువారం విడుదల చేసిన ఈ నివేదిక, మలేరియా నిర్మూలన ప్రయత్నాలకు డ్రగ్ రెసిస్టెన్స్ (మందులకు లొంగని తత్వం) పెద్ద ముప్పుగా పరిణమించిందని హెచ్చరించింది. గతేడాదితో పోలిస్తే కేసుల సంఖ్య 90 లక్షలు పెరిగింది.

# ఐదు వేల మంది.. 40 నిమిషాల 'ఆత్మాహుతి' శిక్షణ!

## విస్తరిస్తున్న జైషే మహిళా బ్రిగేడ్

**ఇస్లామాబాద్, డిసెంబరు 4:** ఎర్రకోట పేలుడు ఘటనలో జైషే మహిళా విభాగం కుట్రలు తెరపైకి వచ్చాయి. ఈ పేలుడు కుట్రలో కీలక భాగస్వామి అయిన డా. షాహీన్ షాహిద్ జైషే మహమ్మద్ మహిళా విభాగం 'జమాత్ ఉల్ మొమినాత్' సభ్యురాలని దర్యాప్తు వర్గాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ బ్రిగేడ్‌కు సంబంధించి మరిన్ని కీలక విషయాలు బయటికొచ్చాయి. ఇప్పటివరకు ఈ విభాగంలో 5000 మందికిపైగా చేరినట్లు తెలిసింది. దీనిపై జైషే చీఫ్ మసూద్ అజార్ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అక్టోబరు 8 నుంచి జైషే ప్రధాన కార్యాలయంలో ఈ బ్రిగేడ్ కోసం నియామకాలు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్, ముల్తాన్, సియాల్‌కోట్, కరాచీ, కోట్లీ, ముజఫరాబాద్ ప్రాంతాల నుంచి మహిళలను నియమించుకున్నట్లు తెలిపాయి. వీరికి ప్రతిరోజూ 40 నిమిషాల పాటు ఆన్‌లైన్ శిక్షణ ఇస్తున్నారట. ఐసిస్, హమాస్, ఎల్‌టిటిఇ తరహాలో మహిళలతో ఆత్మాహుతి దాడులకు సిద్ధమయ్యేలే వీరిని ప్రేరేపిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఒక్కో మహిళ నుంచి రూ. 500 చొప్పున విరాళాల కింద సేకరిస్తున్నట్లు సేకరిస్తున్నట్లు సమాచారం జైషేలో పురుష ఉగ్రవాదుల తరహాలోనే వీరికి కూడా కఠిన శిక్షణ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక, ఈ బ్రిగేడ్‌లో చేరే వారికి రూల్స్ కూడా కఠినంగా ఉన్నాయట. భర్త లేదా కుటుంబసభ్యుడు మినహా తెలియని ఏ పురుషుడితోనూ మాట్లాడొద్దని వీరికి ఆంక్షలు పెట్టినట్లు సమాచారం.



ఈ మహిళా విభాగానికి మసూద్ సోదరి సాదియా అజార్ నాయకురాలు. ఇక, ఆన్‌లైన్ క్లాసులకు అఫీరా బిబి నేతృత్వం వహిస్తున్నట్లు సమాచారం.

5-12Pg6exHMNWJQE 10_5-12Pg6exHMNWJQE.qxd 04/Dec/25 10:06 PM Page 1







# ఉద్భవ్‌లో మెరిసిన గిరిజన చిన్నారులు

● క్విజ్, మిమిక్రీ, శ్లోకాలు, నృత్య, సంగీత పోటీలలో విద్యార్థుల ప్రతిభ ● శాస్త్రీయ సంగీతం, ఆశుకవిత్వం విభాగాలలో ఎపికి పసిడి ● దేశభక్తి గ్రూప్ సాంగ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు రెండో స్థానం ● 22 పతకాలతో ఒడిశాకు తొలి స్థానం, 20 పతకాలతో తెలంగాణ రెండో స్థానం ● మొత్తం 11 పతకాలు సాధించి ఐదో స్థానంలో ఉన్న ఆతిథ్య ఆంధ్రప్రదేశ్

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి; గిరిజన విద్యార్థుల నైపుణ్యాల్ని వెలికితీయడమే ఉద్దేశంగా నిర్వహిస్తోన్న ఉద్భవ్2025 సాంస్కృతిక ఉత్సవాలలో విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. కేఎల్ యూనివర్శిటీ వద్ద చిన్నారులు ప్రదర్శించే కళలతో సందడి వాతావరణం నెలకొంది. తొలి రోజు నిర్వహించిన పోటీల ఫలితాలలో త్రిపుర, సిక్కిం, ఏపీ, ఒడిశా రాష్ట్రాల హవా సాగింది. రెండో రోజు నిర్వహించిన క్విజ్, మిమిక్రీ, శ్లోకాలు, నృత్య, సంగీత పోటీలలో విద్యార్థులు మెరిశారు. రెండో రోజు మొత్తం 22 విభాగాలలో ఈఎంఆర్ఎస్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉదయం 10 గం.ల నుంచి సాయంత్రం 4.30 గం.ల వరకు పోటీలు నిర్వహించారు. ఇప్పటికే పలు విభాగాలకు సంబంధించి పోటీల ఫలితాలు వెల్లడించారు. ప్రధాన వేదిక కృష్ణ జింక వద్ద జరుగుతున్న డ్రామా పోటీలను వీక్షకులు ఆసక్తిగా తిలకించారు. జాస్మిన్ హాల్ వద్ద జరుగుతున్న శాస్త్రీయ సంగీత, నృత్య పోటీల వద్ద పండగ వాతావరణం నెలకొంది. ప్రాంతీయ జానపద బృంద నృత్యం, దేశభక్తి బృందగానం, గిరిజన సంప్రదాయ నృత్యం, కథ చెప్పడం, సృజన రచన, చిత్రలేఖనం వంటి పోటీలలో చిన్నారులు ఆసక్తిగా పాల్గొన్నారు.

11 పతకాలతో ఐదవస్థానంలో ఆంధ్రప్రదేశ్

ఉద్భవ్2025 ఉత్సవాలలో తొలి రెండు రోజులు కలిపి మొత్తం 46 ఈవెంట్లలో ఇప్పటివరకు 29 ఈవెంట్లు పూర్తయ్యాయి. అత్యధికంగా 22 పతకాలు సాధించి ఒడిషా రాష్ట్రం తొలి స్థానంలో సాధించింది. తెలంగాణ రాష్ట్రం 20 పతకాలు సాధించి రెండో స్థానంలో నిలిచింది. 16 పతకాలతో సిక్కిం 16, 13 పతకాలతో ఉత్తరాఖండ్ రాష్ట్రాలు మూడు, నాలుగు స్థానాలు దక్కించుకున్నాయి. 11 పతకాలతో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్ తర్వాతి స్థానాలలో నిలిచాయి. అయితే, శాస్త్రీయ సంగీతం, ఆశుకవిత్వం విభాగాలలో ఆతిథ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పసిడి పతకం దక్కింది. దేశభక్తి గ్రూప్ సాంగ్ విభాగంలో రెండో స్థానంలో నిలిచింది. ఆశుకవిత్వం ఇంగ్లీష్ సీనియర్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు మూడో స్థానం దక్కింది.

# 18 నుంచి రాష్ట్ర యువజనోత్సవాలు

### యువజన సేవల శాఖ కమిషనర్ ఎస్.భరణి



విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: యువతలో నిక్షిప్తమైన నైపుణ్యాలను వెలికితీయడమే యువజన మహోత్సవం "యువ -2025" లక్ష్యమని యువజన సేవల శాఖ కమిషనర్ ఎస్.భరణి తెలిపారు. రాష్ట్ర యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర యువజన మహోత్సవం యువ 2025 నిర్వహణపై గురువారం స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలోని శాప్ ప్రధాన కార్యాలయంలో యువజన సేవల శాఖ కమిషనర్ ఎస్.భరణి పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఈ నెల 18, 19, 20 తేదీలలో వడ్డేశ్వరం కేఎల్ యూనివర్శిటీలో రాష్ట్ర స్థాయి యువజన మహోత్సవాలను "యూత్ ఫర్ స్వర్ణాంధ్ర" థీమ్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. అన్ని జిల్లాల నుండి దాదాపు 700 మంది యువత పోటీల్లో పాల్గొంటారని భావిస్తున్నామన్నారు. భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జానపద నృత్య బృందం, జానపద పాటల బృందం, పెయింటింగ్, ప్రకటన, కవితా రచన, కథా రచన, ఆవిష్కరణ (సైన్స్ మేళా ప్రదర్శన) ఏడు ఈవెంట్లలో పోటీలు నిర్వహించబడతాయన్నారు. అనంతరం యువజన మహోత్సవం యువ 2025 ఈవెంట్ కర్టెన్ రైజర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ఏపీ యూత్ సర్వీసెస్ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల సీఈవో యూ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి హస్తకళల ఉత్పత్తులు, అమ్మకాలు

### - దేశవ్యాప్తంగా తయారైన హస్తకళా ఉత్పత్తులు ఒకే వేదికపై ప్రదర్శన

సచివాలయం, డిసెంబరు 4 ప్రభాతవార్త: హస్తకళలను ప్రోత్సహించి కళాకారులను ఆదరించి వారికి ఆర్థిక తోడ్పాటును అందించాలని అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ట్రైనింగ్స్) మోకా సత్తిబాబు తెలిపారు. విజయవాడ ఆటోనగర్ బస్టాండ్ ఎదురుగా గల శ్రీసాయి బాబా కళ్యాణ మండపంలో ఎపిట్కో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హస్తకళా ఉత్పత్తుల థీమాటిక్ ఎగ్జిబిషన్‌ను గురువారం అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (ట్రైనింగ్స్) మోకా సత్తిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మోకా సత్తిబాబు మాట్లాడుతూ హస్తకళా ఉత్పత్తులను ఆదరించి ఆ కళాకారులకు ఆర్థిక చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా హస్తకళాకారులచే తయారైన ఉత్పత్తులను ఒకే వేదికపై తీసుకొచ్చి అమ్మకాలు నిర్వహించేలా నేటి నుండి 12వ తేది వరకు 10రోజుల పాటు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు వారి కళా నైపుణ్యంతో రూపొందించిన హస _కళా ఉత్పత్తులను ఒకే వేదికపై తీసుకొచ్చి సుమారు 50స్టాల్స్ ద్వారా ప్రదర్శన అమ్మకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

డెవలప్‌మెంట్ కమిషనర్ హ్యాండీ క్రాఫ్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.అపర్ణ లక్ష్మీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ హ్యాండి క్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కమీషన్ సహకారంతో నిర్వహించే థీమాటిక్ ఎగ్జిబిషన్‌లో కర్నాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, రాజస్థాన్, మహారాష్ట్ర, బిహార్, ఒరిసా ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, గుజరాత్, పంజాబ్ తదితర రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో పేరుగాంచిన కొండపల్లి, ఏటికొప్పాక, హస్తకళా ఉత్పత్తులను ప్రదర ్శనలో ఏర్పాటు చేసి అమ్మకాలు నిర్వహిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎకౌంట్స్ ఎన్.ప్రియాంక, ఏపి స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.శేఖర్, ఏపిట్కో సంస్థ ప్రతినిధులు డి.సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.



# మోపిదేవి శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామికి వెండి మండపం బహూకరణ

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లా మోపిదేవిలోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆర్ ఆర్ గ్రూపు చైర్మన్ రావి వీరరాఘవ చౌదరి, సౌభాగ్యలక్ష్మి దంపతులు రూ.కోటికి పైగా విలువైన వెండి మండపాన్ని బహూకరించారు. రూ.1,01,53,742 విలువైన ఈ వెండి మండపానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి సమక్షంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ దాసరి శ్రీరామవర ప్రసాదరావుకు అందచేశారు. ఈ వెండి మండపాన్ని స్వామివారి గర్భాలయంలో ఉంచారు. దేవస్థానానికి రూ.కోటికి పైగా విలువ చేసే బహక్త్రణ రావడం ఇదే మొదటిసారి అని డిప్యూటీ కమీషనర్ చెప్పారు. రావి వీరరాఘవ చౌదరి దంపతులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ హయాంలో మైనార్టీలకు ద్రోహం నేడు న్యాయం: సయ్యద్ రఫీ

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: జగన్ హయాంలో మైనార్టీలకు ద్రోహం... నేడు చంద్రబాబు హయంలో న్యాయం జరుగుతున్నదని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ వ్యాఖ్యానించారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల పాలనలో మైనార్టీలకు గతంలో ఎన్నడు లేని విధంగా సంక్షేమం అమలవుతుంది. 2025-26 ఆర్థిక బడ్జెట్‌లో కేవలం మైనార్టీల సంక్షేమం కోసమే ప్రభుత్వం రూ.5,434 కోట్లు కేటాయించి మైనార్టీల పక్షపాతి అని రుజువు చేసుకుంద న్నారు. జగన్ హయాంలో మైనార్టీ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బటన్ నొక్కడంలో ఇది కూడా ఒక పార్ట్ అన్నాడు. కానీ అమలు చేయలేదని విమర్శలు గుప్పించారు. మైనార్టీలకు సంక్షేమం అభివృద్ధి కేవలం చంద్రబాబు వల్లే సాధ్యమని పేర్కొన్నారు.



అయితవరంలో డీడీవో కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

# పటిష్ట వ్యవస్థలతోనే అభివృద్ధి పరుగులు

### ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: వ్యవస్థలు ఎంత బలంగా ఉంటే అభివృద్ధి అంత బాగా పరుగులు తీస్తుందని.. డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి (డీడీవో) కార్యాలయాల ద్వారా మరింత ప్రగతికి వీలుంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ప్రభుత్వవిప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డీడీవో కార్యాలయాలను వర్చువల్ పద్ధతిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్తూరు నుంచి గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా నందిగామ మండలం, ఐతవరంలో గురువారం జరిగిన డీడీవో కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావుతో పాటు కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నందిగామ డివిజన్ డీడీవో జి.జ్యోతికి శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయాల ప్రారంభంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని.. ఈ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి క్షేమం, సంక్షేమానికి కృషిచేయాలని ఆకాంక్షిస్తున్నట్లు శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డ్వామా పీడీ ఎ.రాము, పంచాయతీరాజ్ ఎస్ఈ బాపిరెడ్డి, డీఈ రమేష్, డ్వామా ఏపీడీ లక్ష్మీకుమారి, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణలో ఏపి టాప్

● న్యాకో నివేదికలో వెల్లడి ● 33కు 25ఇండికేటర్లలో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రతిభ ● అధికారులు, ఉద్యోగులకు మంత్రి సత్యకుమార్ అభినందనలు



సచివాలయం, డిసెంబరు 4 ప్రభాతవార్త: హెచ్ఐవి నియంత్రణ, బాధితులకు వైద్యసేవలు అందించడంలో ఏపి ప్రభుత్వం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, దేశంలోనే తొలిసారి ప్రథమ ర్యాంకు సాధించిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరుతో పోలిస్తే రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ న్యాకో నిర్దేశించిన ఇండికేటర్లలో అద్భుతమైన పనితీరు కనబరిచి, మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందని ప్రకటించారు. ఇండికేటర్లకు కేటాయించిన 138కి 105మార్కులను ఏపి సాధించిందని చెప్పారు. న్యాకో విడుదల చేసిన అర్ధ సంవత్సర వార్షిక నివేదికలో పేర్కొన్న ర్యాంకింగ్ జాబితాలో ఆంధ్రప్రదేశ్ పేరు ముందుందని వెల్లడించారు. ఇదే ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు పనితీరు ప్రాతిపదికన న్యాకో విడుదల చేసిన త్రైమాసిక నివేదికలో ఏపి రెండోస్థానంలో ఉందని పేర్కొన్నారు. దీన్ని అదిగమిస్తూ తొలి స్థానంలో నిలిచేలా పనితీరు కనబరిచిన ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారులు, ఉద్యోగులను మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో అభినందించారు. ఇదేవిధంగా భవిష్యత్తులోనూ వ్యవహరించాలని కోరారు.

### ర్యాంకుల్లో దూకుడు

హెచ్ఐవి కేసుల నియంత్రణ,బాధితులకు వైద్యసేవలు అందించేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తీసుకుంటున్న చర్యలు అనుసరించి న్యాకో ర్యాంకింగ్‌లను ప్రకటించింది. ఏప్రిల్ 2024 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కనబరిచిన పనితీరు ప్రాతిపదికన ఏపికి 17వ స్థానం లభించింది. ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు వార్షిక నివేదిక అనుసరించి ఏపికి 12వ ర్యాంకు లభించింది. ఈ ఏడాదిలో ఏప్రిల్ నుంచి జూన్ మధ్య తీసుకున్న చర్యలను గుర్తించి న్యాకో రెండో ర్యాంకు నిచ్చింది. అర్ధ వార్షిక నివేదిక ప్రకారం ఏపి తొలి స్థానాన్ని దక్కించుకుందని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజక్టు డైరెక్టర్ నీలకంఠరెడ్డి వెల్లడించారు.

### హైరిస్క్‌లో ఉన్నవారిని గుర్తించడం, అవగాహన కల్పించడంలో ...

న్యాకో మొత్తం 33ఇండికేటర్ల ద్వారా ఎయిడ్స్ నియంత్రణ సంస్థల పనితీరును న్యాకో గుర్తిస్తుంది. ఈ క్రమంలో ముఖ్యంగా 25ఇండికేటర్లలో ఏపి శాక్స్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. హైరిస్క్ (ట్రక్కు డ్రైవర్లు, సెక్స్ వర్కర్లు,) గ్రూపులో ఉన్న వారిని గుర్తించి, నమోదు చేయించడం సామాజిక మాద్యమాల ద్వారా అవగాహన కేసుల నమోదు గర్భిణీలకు హెచ్ఐవి, సిఫిలిస్ నిర్ధారణ పరీక్షలు, చికిత్స తల్లి నుండి బిడ్డకు హెచ్ఐవి నియంత్రణలో ప్రగతిని సాధించింది.

### పాజిటివిటి, మరణాల నియంత్రణలోనూ..

హెచ్ఐవి పాజిటివిటి కేసులు 2015లో ఉన్న 2.34శాతం ఉండగా 2025 అక్టోబర్ నాటికి 0.58శాతంకు తగ్గాయి. 2010తో పోల్చితే మరణాలు (88.72శాతం) తగ్గించడంలో గర్భిణీనుల నుంచి శిశువులకు హెచ్ఐవి సోకకుండా చేయడంలోనూ ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది.



# అరటి రైతులను ఆదుకోండి

### - పార్లమెంట్‌లో అనంత ఎంపి అంబిక లక్ష్మినారాయణ

అనంతపురం, డిసెంబరు 4, ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లాలో అరటి రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సంక్షోభాన్ని లోక్‌సభలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ ప్రస్తావించారు. రాయలసీమలో 40 వేల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్న అరటికి ఈ సీజన్‌లో ధరలు భారీగా పడిపోవడంతో, కోత ఖర్చులకూ డబ్బు రాక రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవాణా సాయం ప్రకటించడం ద్వారా రైతులకు కొంత ఉపశమనం లభించినప్పటికీ, రీఫర్ కంటైనర్లపై రైల్వే విధిస్తున్న అధిక ఛార్జీలు, ఖాళీ కంటైనర్ల ఎంపి హాలేజి రుసుములు రైతుల లాభాలను పూర్తిగా దెబ్బతీస్తున్నాయని ఎంపీ తెలిపారు. అనంతపురంలో ఉత్పత్తి అయ్యే నాణ్యమైన అరటి జాతీయ మార్కెట్లకు చేరే మార్గంలో ఇదే ప్రధాన అడ్డంకిగా మారిందని, ఢిల్లీ, ముంబై వంటి నగరాలకు ప్రత్యేక కార్గో రైళ్ల నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సీజన్‌లో రైతులు పొందిన నష్టాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతోపాటు, రీఫర్ రవాణా రుసుములను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ అంబికా లక్ష్మినారాయణ కోరారు.



# నాన్ స్టాప్ 200 కిలోమీటర్ల బ్లైండ్ మల్టీ టాస్క్ రోడ్డు స్కేటింగ్ మారథాన్

తిరుపతి క్రీడ, డిసెంబరు 4 ప్రభాతవార్త: ప్రపంచ రికార్డు కొరకు అంధుడైన 11ఏళ్ల మురారీ హర్షవర్ధన్ నాన్ స్టాప్ 200 కిలోమీటర్ల బ్లైండ్ మల్టీ టాస్క్ రోడ్డు స్కేటింగ్ మారాథన్ చేయనున్నాడు. హర్షవర్ధన్‌కు చిత్తూరు, తిరుపతి జిల్లాల క్రీడా ప్రాధికార సంస్థలు సహాయ సహకారాలు అందించాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆదేశించారు. అలాగే హర్షవర్ధన్ ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమం కర్ణాటక- ఆంధ్ర సరిహద్దుల వద్ద నంగిలి చెక్‌పోస్ట్ నుండి పలమనేరు, చిత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తి మీదుగా పుత్తూరుకు చేరుకోనున్నారు. ఈ కార్యక్రమం ముగింపు కార్యక్రమం తిరుపతిలో శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో డిసెంబర్ 9 మంగళవారం రికార్డ్ పత్రాన్ని బహుకరిస్తారు. ఈ కార్యక్రమం ఆసాంతం రికార్డ్ చేసేందుకు వజ్ర వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ల ప్రతినిధులు సంయుక్తంగా పాల్గొననున్నారు. ముఖ్య కోచ్ జి. ప్రతాప్, శాప్ కోచ్ వి.జి. ప్రేమ్‌నాథ్, టాలెంట్ స్కేటింగ్ అకాడమీ ప్రతినిధులు పర్యవేక్షించనున్నారు.



డివిజినల్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

# పంచాయతీరాజ్‌లో విప్లవాత్మక అభివృద్ధి

### శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, డిసెంబరు 4 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్‌శాఖలో ఎన్నో విప్లవాత్మక అభివృద్ధిని ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ సారధ్యంలో సాగుతుందని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం శ్రీకాళహస్తి పంచాయతీరాజ్ డివిజినలనఅధికారి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థలో ఇది ఒక గేమ్ చేంజర్ అని పేర్కొన్నారు. పరిపాలనలో గ్రామీణ పాలన ఎంతో కీలమైనదన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఈ ఏడాది భారీ వర్షాలతో గ్రామాల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. దిత్వా తుపానుతో గతంలో ఎన్నడూ లేని విధంగా వర్షాలతో గ్రామీణ రోడ్లు పూర్తిగా ఛిద్రమయ్యాయని ప్రత్యేక నిధులు కేటాయించాలని పంచాయతీరాజ్‌శాఖ మంత్రిని టెలికాన్ఫరెన్సులో కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారి సుమిత్ర, వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షుడు రంగినేని చెంచయ్యనాయుడు, జడ్‌పిటిసి వెంకటసుబ్బారెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ అలెక్స్ అరెస్టు

### మహిళపై పలుమార్లు నిందితుడు అత్యాచారం



చిత్తూరు(గుడిపాల), డిసెంబరు 4 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా గుడి పాల మండల పోలీసులు తమిళ నాడులో పేరు మోసిన రౌడీషీటర్ అలెక్స్(30)ను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తమిళనాడులో అలెక్స్ రౌడీ షీటర్‌గా పేరుగాంచాడు. ఇతనిపై తమిళనాడు పోలీసులు 50కి పైగా కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో గుడిపాల మండలంలో ఓ యువతిని పలుమార్లు అత్యాచా రం చేయడంతో ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు అలెక్స్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ రామ్మోహన్ వెల్లడించిన వివరాల మేరకు గుడిపాల మండలం అనుపు ఎస్టీ కాలనీలో నివాసం వుంటున్న ఓ వ్యక్తికి తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాకు చెందిన అలెక్స్ ఏడాది క్రితం మద్యం షాపు వద్ద పరిచయం అయ్యాడు. అలెక్స్‌ను ఆ వ్యక్తి తనతో పాటు అనుపు ఎస్టీ కాలనీలో వున్న తమ ఇంటికి తీసుకెళ్ళి కుటుంబ సభ్యులను పరిచయం చేశాడు. అప్పటి నుండి అలెక్స్ ఆ వ్యక్తి కుటుంబసభ్యులతో పరిచయం పెంచుకుని కుటుంబంలోని ఓ యువతిని భయపెట్టి లొంగదీసుకు న్నాడు. ఆ యువతిపై అలెక్స్ పలుమార్లు అత్యా చారం చేస్తున్నప్పటికీ ఆమెను, ఆమె కుటుంబ సభ్యులను సైతం బెదిరించడంతో వారు నోరు తెరిచేవారు కాదు. పలుమార్లు ఇంట్లోని వ్యక్తులను అలెక్స్ బెదిరించి కొట్టడంతో ఒక్కో సారి అలెక్స్ ఇంటికి వచ్చాడంటే ఇంట్లో ఆ యువతిని మాత్రం వదలి కుటుంబసభ్యులు సమీపం లో వున్న అడవికి వెళ్ళిపోయే వారు. ఈ క్రమంలో పలుమార్లు అలెక్స్ చేతిలో అత్యాచారంకు గురైన యువతి తెగించి గుడిపాల పోలీసు స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు గుడిపాల ఎస్ఐ రామ్మోహన్ అలెక్స్‌ను అదుపులోకి తీసుకుని అతనిపై అత్యాచారయత్నం కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అలెక్స్‌పై తమిళనాడు, కర్నాటక రాష్ట్రల్లో 50కి పైగా కేసులు వున్నట్లు సమాచారం. ఇతని ఆర్థిక లావాదేవిలు నెలకు కోట్ల రూపాయలకు పైబడి వుండటంతో ఇతనిని బెయిలుపై విడిపించడానికి పెద్ద సంఖ్యలో లాయర్లు సిద్ధమైనట్లు సమాచారం. ఈ క్రమంలో గుడిపాల పోలీసులు అలెక్స్‌ను అరెస్టు చేశారని సమాచారం తెలియడంతో తమిళనాడు రాష్ట్రానికి చెందిన సిఐడి పోలీసులు, ఇంటెలిజెన్స్ పోలీసులు గుడిపాల వచ్చి అతనిని తమకు అప్పటించాలని ట్రాన్సిట్ వారెంట్ ఇచ్చినట్లు సమాచారం.



# కలికిరి రైల్వేస్టేషన్‌లో రైలు ఢీకొని ఇద్దరు మృతి

కలికిరి, డిసెంబరు 4 ప్రభాతవార్త: కలికిరి మండల కేంద్రంలో ఉన్న రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన కలికిరిలో కలవరం లేపింది. కలికిరి పీఎస్ సమీపంలో ఉన్న లింగయ్య కుమారుడు వీరభద్రయ్య గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మతిస్తిమితం లేకుండా తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలో తన కుటుంబ సభ్యులకు భారం కాకూడదని ఆలోచించడం దాంతో పాటు మద్యానికి బానిసయ్యాడు. అదేవిధంగా పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం ఇరికిపెంటకు చెందిన మునికుమార్ కలికిరి అమర్‌నాథ్‌రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్నాడు. మునికుమార్ మద్యానికి బానసై కుటుంబంలో తన భార్య శ్రీదేవితో తరచూ ఘర్షణ పడేవాడు. వీరభద్రయ్య, మునికుమార్‌లు ఇద్దరూ మద్యం సేవించడంతో పాటు స్నేహంగా ఉంటూ బుధవారం రాత్రి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ మద్యం సేవించడంతో రైల్వే స్టేషన్ అధికారులు మందలించడంతో అక్కడి నుంచి కొంత దూరం వచ్చి రైల్వే ట్రాక్‌పై కూర్చొని మద్యం సేవిస్తున్నారు. అదే సమయంలో నాగర్‌కోయల్ నుంచి ముంబై వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు వారిని రైలు ఢీకొంది. దీంతో ఇద్దరు దుర్మరణం చెందారు. ఈ సమాచారం పైలెట్ రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడు వీరభద్రయ్యకు భార్య భాగ్యలక్ష్మి, ఇంజినీరింగ్ చదివే కుమాడు, కుమార్తె ఉన్నారు. మృతుడు మునికుమార్‌కు ఏడాది బాబు ఉన్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు రైల్వే జీఆర్‌పీ ఎస్సై బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబాన్ని పోషించే భర్తలు చనిపోవడంతో వీరభద్రయ్య, మునికుమార్‌ల కుటుంబాలు శోకసంద్రంలో మునిగాయి. తమను ఆదుకునే దిక్కెవరని మునికుమార్ భార్య శ్రీదేవి కన్నీరుమున్నీరయ్యారు. అది చూసిన పలువురు కంటతడి పెట్టారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చలేకపోయారు.

# జగన్‌దంతా అబద్ధాల ప్రచారం

**- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు**

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: రైతులను, ప్రజలను ఎప్పటికప్పుడు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే వైఎస్ జగన్ మరోసారి అబద్ధాలతో ప్రచారం చేయడం దారుణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. గత ఐదేళ్ల పాటు జగన్ నడిపిన తుగ్లక్ పరిపాలనే వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడానికి ప్రధాన కారణమని, ఇప్పుడు ఆ వైఫల్యాలను దాచిపెట్టేందుకు అబద్ధాల అంబాసిడర్ లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు, పంట కొనుగోళ్ల వేగం, తక్షణ సహాయ చర్యలపై స్పష్టమైన సమాచారాన్ని ఉన్నట్టుండి వక్రీకరించి ప్రజలో గందర గోళం సృష్టించడం జగన్‌కు అలవాటైపోయిందని మంత్రి పేర్కొన్నారు. రైతుల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పారదర్శకంగా, శాస్త్రీయంగా ఉంటుందని, గత ప్రభుత్వం మాదిరిగా రాతపూర్వక హామీలను కూడా నిలబెట్టుకోకుండా మోసం చేయడం ఈ ప్రభుత్వ లక్ష్యం కాదని స్పష్టం చేశారు. జగన్ చేస్తున్న ఈ బాధ్యతారహిత ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. వైసీపీ హయాంలో రైతు, ప్రజల బ్రతుకులు నాశనం చెయ్యబట్టే కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.




## ఎస్సీ, ఎస్టీలపై వేధింపులకు పాల్పడితే
# కఠిన చర్యలు తీసుకుంటాం

**- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవారనప్రతినిధి: ఎస్సీ, ఎస్టీలపై వేధింపులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం జరిగిన జిల్లాస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ (డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ) సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ... వేధింపుల కేసుల విచారణను త్వరితగతిన పూర్తిచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ చట్టం అమలుకు జిల్లా యంత్రాంగంతో కలసి సమన్వయంతో పనిచేయాలని అనధికార సభ్యులకు సూచించారు. ఏమైనా లోపాలు గుర్తిస్తే వెంటనే తెలియజేయాలన్నారు. బాధితులకు భరోసా అందించడంతోపాటు ఎఫ్ఐఆర్ నమోదయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో 32 కేసులలో బాధితులకు ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. డిసిపి సరిత, డిఆర్ఓ ఎం.లక్ష్మీ నరసింహం, ఆర్డిఓ కె. చైతన్య, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రమాదేవి, ఏసీపీలు పావన్ కుమార్, దుర్గారావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీఎవో డీఎంఎఫ్ విజయ కుమారి, ఎంపీడీవోలు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి. కీర్తి, డివిఎంసి అనధికార సభ్యులు బి.రాజు, పి.ఆనంద కీర్తి, డాక్టర్ కె.ముత్యాలరాణి, వై.వినయ్ కుమార్ పాల్గొన్నారు.




# రాపూరులో కుండపోత

**- పొంగి ప్రవహిస్తున్న చెరువులు - దెబ్బతిన్న నారుమళ్ళు, పంటలు**

రాపూరు, (నెల్లూరు), డిసెంబరు 4 ప్రభాతవార్త: దిత్వా తుపాన్ ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వార్షలతో రాపూరు మండలంలోని పలు గ్రామాలలో వాగులు పోంగి ప్రవహిస్తున్నాయి. రాపూరులోని చెరువులన్ని పూర్తిగా నిండిపోయాయి. ఈదల చెరువు చెరువు కలుజు పెద్ద ఎత్తున వస్తుండటంతో రాపూరు. పెంచలకోన పాత రోడ్డుపై నీరు పోంగి ప్రవహిస్తుంది. వర్షం ప్రభావంతో గోనుపల్లిలో రోడ్డు కోట్టుకుపోయింది. పంగిలి గ్రామా రహదారి సైతం వర్షానికి కోట్టుకోని పోయింది. దీంతో పాటు పలు గ్రామాలలో వర్షపు నీరు ప్రమదకర స్థాయిలో వాగులు ప్రవహిస్తున్నాయి. రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్‌రెడ్డి గ్రామాలలో వర్షపు పరిస్థితి తెలుసుకుంటూ ఎక్కడికక్కడ అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. తహసీల్దార్ లక్ష్మీనరసింహం, ఎస్ఐ యం. వెంకట రాజేష్‌లు వరద ప్రవాహం ఎక్కువగా వున్న ప్రదేశాలను సందర్శిస్తూ వర్షపు నీటిలోకి ఎవ్వరూ ప్రవేశించకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.



## కొత్త మెడికల్ కాలేజీల్లో
# పిజి సీట్ల వార్షిక ఫీజులు నిర్ధారణ

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 4 ప్రభాతవార్త: రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ వైద్యకళాశాలల్లో పిజి సీట్లకు వార్షిక ఫీజులు నిర్ధారించారు. అధికారులతో చర్చించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రతిపాదనల మేరకు వార్షిక ఫీజులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయిన 5 ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 50 పీజీసీట్లను కేటాయిస్తూ ఎన్‌యంసి నిర్ణయం తీసుకుంది. మొత్తం సీట్లలో 50శాతం ఆలిండియా కోటాలో సీట్లు భర్తీచేయనుండగా, 50శాతం సీట్లు రాష్ట్రకోటాకు దక్కుతాయి. గత ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వీటిలో 50శాతం కన్వీనర్ కోటాలోనూ, 35శాతం మేనేజ్‌మెంట్ కోటాలోనూ, 15శాతం ఎన్ఆర్ఐ కోటాలోనూ భర్తీ చేయనున్నారు. పోస్టుగ్రాడ్యుయేషన్ వార్షికఫీజు ప్రభుత్వ కోటా సీట్లకు రూ.30 వేలు, సెల్ఫ్‌ఫైనాన్సింగ్ సీట్లకు రూ.9లక్షలు, ఎన్ఆర్ఐ కోటా సీట్లకు రూ.29 లక్షలుగా నిర్ణయించారు. అదే ప్రయివేటు కళాశాలల్లో కన్వినర్ కోటా రూ.4,96,800లు, మేనేజ్‌మెంట్ కోటా రూ.9,93,600లు, ఎన్ఆర్ఐ కోటా రూ.57.50 లక్షలుగా నిర్ణయించారు.

## ధాన్యం కొనుగోలులో
# రైతులకు ఇబ్బందులు రానివ్వద్దు

- ఫిర్యాదులందితే తక్షణమే స్పందించి పరిష్కరించండి
- జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో సిఎస్

విజయవాడ(గన్నవరం), డిసెంబరు 4 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతుందని ధాన్యం కొనుగోలులో రైతులకు ఏవిధమైన ఇబ్బందులు తలెతకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. అమరావతిలోని సచివాలయం నుండి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ధాన్యం కొనుగోలు గణాంకాలను జిల్లాల వారీగా అడిగి తెలుసుకుని పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులకు సరిపడినన్ని గోనెసంచులు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతుల నుండి ఫిర్యాదులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే అధికారులు స్పందించి వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. రబీ సీజన్ ప్రారంభం కానున్నందున అన్ని రకాల



రసాయనిక ఎరువుల కొరత రాకుండా ముందుస్తుగానే ఎరువులు నిల్వ చేసుకుని రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఎరువుల డిమాండ్ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎరువుల లభ్యతపై జిల్లాల వారీగా సమీక్షించారు. దిత్వా తుఫాన్ వల్ల కలిగిన నష్టాలను నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ వల్ల దెబ్బతిన్న రహదారులకు మరమత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

సీజనల్ వ్యాధులు నియంత్రణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టిసారించాలని వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరవ్‌గౌర్ కలెక్టర్లకు సూచించారు. స్క్రబ్‌టైఫస్ వ్యాధిపై స్టాండర్డ్ గైడ్‌లైన్స్ జారీ చేసినట్లు చెప్పారు. టెస్టింగ్‌కిట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సిఐఐ సమ్మిట్‌లో ఎంఓయులు కుదుర్చుకున్న కంపెనీల ఏర్పాటుపై కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పరిశ్రమలశాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ సమావేశంలో వర్చువల్‌గా పాల్గొని కలెక్టర్లకు సూచించారు. వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి వీర పాండ్యన్ మాట్లాడుతూ అల్లూరి మన్యం జిల్లాలో మలేరియా వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్క్రబ్‌టైఫస్ వ్యాధి నియంత్రణకు వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి పరిక్షలు చేయాలని, ప్రతి శనివారం డ్రైడె నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఅండ్‌పిఆర్ సంచాలకులు కెఎస్.విశ్వనాధన్, ఆర్టీజీఎస్ సిఈఓ ప్రఖర్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతులతో శ్రీ గంగా భవానీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి అలంకరణ



శ్రీశివరామకృష్ణ క్షేత్రంలో పూజాదికాలు జరుపుతున్న దృశ్యం

# కనులపండువగా కలశజ్యోతి ఉత్సవం

- అరుణవర్ణ కాంతులతో శోభిల్లిన బెజవాడ
- నగరవీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించిన శ్రీ గంగా భవానీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 4 ప్రభాతవార్త: శ్రీ గంగా భవానీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్లు నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. గురువారం సాయంత్రం బెజవాడ నగరం అరుణవర్ణ కాంతితో శోభిల్లింది. గత 44 వసంతాలుగా నిర్వహిస్తున్న కలశజ్యోతి ఉత్సవం ముందుగా శ్రీ శృంగేరీ పీఠ పరిపాలి శివరామకృష్ణ క్షేత్రంలో శ్రీ స్వామి అమ్మవార్లను ప్రత్యేక ఆసనంపై వేంచేపు చేసి పూజాదికాలు నిర్వహించారు. ఇఓ వికె శీనానాయక్, చైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు, వైదిక కమిటీ, ఆలయాధికారులు పాల్గొన్నారు. అనంతరం ప్రారంభమైన కలశజ్యోతి ఉత్సవంలో ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు. శివరామకృష్ణ క్షేత్రం నుండి ప్రారంభమైన ఈ ఉత్సవంలో పెద్ద ఎత్తున భక్తజనాలు పాల్గొని కలశ జ్యోతులను తలపై పెట్టుకుని శ్రీ స్వామి అమ్మవార్లతో పాటు నగర వీధుల గుండా ప్రదర్శనగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంకు చేరుకున్నారు. నగరవీధులు అపర కైలాసాన్ని తలపిస్తూ శ్రీస్వామి అమ్మవార్లకు జేజేలు కొడుతూ పలు భక్తిరస ప్రదర్శనలు సాగించారు. డప్పు, ఢమరుక, ఢక్క, డోలు, సన్నాయి తదితర వేదవిహిత నాదాలతో పాటు పలు దేవతా మూర్తుల అవతారాలు, మరియు భూత, ప్రేత, పిశాచ, టక్కు, టమార, గోకర్ణ, గజకర్ణ తదితర విశిష్ట వేషధారణలతో అలరిస్తూ దుర్గమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు.

### వేడుకగా గిరి ప్రదక్షణ

గురువారం పౌర్ణమి పర్వదినాన ఉదయం 5.55లకు ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద నుండి బయల్దేరి శ్రీ స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షణ జరిగింది. భక్తులు పలు విచిత్ర వేషధారణలు, నృత్యాలు, గీతాలు, భజనలతో శ్రీ స్వామి అమ్మవార్లను అనుసరిస్తూ గిరి ప్రదక్షణలో పాల్గొని కుమ్మరి పాలెం, విద్యాధరపురం, నాలుగు స్థంబాల సెంటర్, సితార, పాలఫ్యాక్టరి, కెబిఎన్ కాలేజ్, బ్రాహ్మణ వీధి, కనకదుర్గానగర్ మీదుగా శ్రీ దుర్గమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ శీనా నాయక్, పాలక మండలి, వేదపండితులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల వెల్లువ

- రీ సర్వేలో భూమి తగ్గింపు... సర్వేయర్ నిరక్ష్యంపై ఫిర్యాదు
- డి పట్టా భూమి ఆక్రమణ.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి
- ట్రేడింగ్ పేరుతో ఏలూరు యువకుడికి భారీ మోసం
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం చెవిటికల్ల గ్రామానికి చెందిన రంగమ్మ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.210లో య.0.85 సెంట్ల భూమి కలదు. దీనికి 2001 లో పట్టాదారు పుస్తకాలు మంజూరు చేశారు. అయితే తమ గ్రామంలో రీసర్వే జరిగిన తర్వాత య.0.85 సెంట్లకు బదులు య.0.55 సెంట్లు మాత్రమే చూపిస్తుంది. రీ సర్వేలో జరిగిన పొరపాటు సరిచేయమని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేస్తే సర్వేయర్ వచ్చి భూమి కొలకుండనే కొలచినట్లు లెటరు ఇచ్చారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజులకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం.1159లో సుమారు య.9.00 ప్రభుత్వ బంజరు భూమిని తుప్పలుకొట్టి సాగులోకి తీసుకువచ్చి, అందులో జీడిమొక్కలు పెంచి వాటి ఫలసాయమును అనుభవిస్తున్నాం. అప్పటి తడికలపూడి విఆర్‌వో జి.గంగాధరరావు (లేట్) తమ సాగులో వున్న సర్వే నెం.1159, య.9.00 భూమిలో తూర్పువైపున ఒక మాజీ సైనికోద్యోగికి సర్వే నెం.11596తో య.3.02ట్లు పట్టా మంజూరు చేశారు. తమ తండ్రి అది తెలుసుకుని విఆర్‌వోని అడుగగా ఆయన నా ఇష్టం అంటూ చాలా దురుసుగా మాట్లాడినాడు. ఆ విధంగా ఆయనను తమ తండ్రి అడిగినారనే కక్షతో సైనికోద్యోగికి ఇవ్వగా మిగిలిన య.6.00 లలో పడమర వైపు తమ తండ్రి పేరున కేవలం య.2.20 సెంట్లకు పట్టా ఇచ్చారు. మధ్యన మిగిలివున్న భూమికి తమకు డిపట్టా ఇవ్వకుండా తమ పట్ల కక్షపూరితంగా వ్యవహరించాడు. అయినప్పటికీ సదరు య.6.00 భూమి తమ కుటుంబ స్వాధీనానుభవములోనే వుండెడిది. సదరు విఆర్‌వో. ప్రవర్తన కారణంగా తమ తండ్రి మానసిక ఒత్తిడిలోనయి పక్షవాతంతో మూడు సంవత్సరాలు బాధపడి మరణించారు. సదరు సైనికొద్యోగి తనకు ఇచ్చిన యల్.డి.పట్టా భూమిని బోట్ల గంగాధరరావు అనే వ్యక్తికి విక్రయించాడు. ఈ గంగధరరావు తమ సాగులోని మరికొంత భూమిని ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నాడు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

ఏలూరుకు చెందిన సజ్జా సురేష్ బాబు తనకు అక్టోబర్ 6న అఫెక్స్ ట్రేడింగ్ సెంటర్ అనే సంస్థ నుండి ట్రేడింగ్ ఆఫర్ రావడంతో అకౌంట్ ఓపెన్ చేసి ట్రేడింగ్ ప్రారంభించాను. అక్టోబర్ 10 వరకు రోజూ 10 శాతం లాభం వచ్చింది. దీంతో నమ్మకం పెంచుకున్న సంస్థ ప్రతినిధులు ఐపీవోలో షేర్లు ఇచ్చినట్లు చెప్పి రూబికాన్ షేర్ల పేరుతో రూ. 26 లక్షలు, ఆపై మిడ్వెస్ట్ షేర్ల పేరుతో రూ. 18 లక్షలు వసూలు చేశారు. మొత్తం డబ్బును బ్యాంకు ద్వారా చెల్లించాను. అక్టోబర్ 26న షేర్లు అమ్మి డబ్బు ట్రాన్సఫర్ కోరగా రూ.5 లక్షలు సర్వీస్ ఛార్జ్ పేరుతో మళ్లీ డబ్బు అడిగారు. ఈ డిమాండ్‌ను తిరస్కరించిన తరుణంలో సంస్థ నిరాకరించడంతో ఇది మోసపూరిత కంపెనీ అని గ్రహించిన అక్టోబర్ 31న 1930 నేషనల్ సైబర్ సెక్యూరిటీకి ఫిర్యాదు చేశాను. తమ దగ్గర ఆధారాలు తీసుకోని కేసు నమోదు చేశారు. నెల రోజుల దాటిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం భీమవరం గ్రామానికి చెందిన త్రివేణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ తల్లిదండ్రులు సర్వే నెం. 799/1) 20 సెంట్ల భూమి వ్రాసి ఇచ్చారు. దానిలో 10 సెంట్లు మాత్రమే ఆన్ లైన్ చేశారు. మిగతా 10 సెంట్లు ఆన్ లైన్ చేయాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. కావునా తమయందు దయవుంచి తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

చిత్తూరు జిల్లా నగరి మండలం కాకివేడుకి చెందిన దావీదు రాజా తమ గ్రామంలో సర్వే నెం.120/1లో య. 0.28 సెంట్ల స్థలం ఉంది. ఈ భూభాగంలో 2 సెంట్లు చర్చి నిర్మాణానికి కేటాయించగా మిగిలిన 0.26 సెంట్లు ఖాళీగా ఉంది. అయితే తహసీల్దార్ 0.21 సెంట్లకు మాత్రమే పట్టా ఇస్తున్నారు. మిగతా 0.5 సెంట్లకు పట్టా ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు. కావునా తమయందు దయవుంచి తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# 2026లో అధికారిక సెలవులు ఇవే!

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో కొత్త ఏడాది 2026లో అధికారిక సెలవుల జాబితాను ప్రభుత్వం గురువారం విడుదల చేసింది. నెగోషియబుల్ ఇన్ స్ట్రుమెంట్స్ చట్టం ప్రకారం మొత్తం ఏడాదిలో 21 సెలవుల్ని ఖరారు చేసింది. ఇవి కాక రెండు సెలవులు శని, ఆదివారాల్లో వచ్చాయి. వీటిని కూడా జాబితాలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ లిస్ట్ విడుదల చేసింది. కొత్త ఏడాదిలో జనవరి 15న మకర సంక్రాంతితో సెలవులు మొదలుకాబోతున్నాయి. జనవరి 26 రిపబ్లిక్ డే, ఫిబ్రవరి 15న మహాశివరాత్రి, మార్చి 3న హోలీ, మార్చి 19న ఉగాది, మార్చి 20న రంజాన్, మార్చి 27న శ్రీరామనవమి, ఏప్రిల్ 1న వార్షిక క్లోజింగ్ డే సెలవులు ఇచ్చారు. ఏప్రిల్ 3న గుడ్ ఫ్రైడే, 14న అంబేద్కర్ పుట్టినరోజు, మే 1న మేడే, మే 27న బక్రీద్, జూన్ 25న మొహర్రం సెలవులు ఇచ్చారు. ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం, ఆగస్టు 25న మిలాద్ ఉన్ నబీ, సెప్టెంబర్ 4న కృష్ణాష్టమి, 14న వినాయక చవితి, అక్టోబర్ 2న గాంధీ జయంతి, అక్టోబర్ 20న విజయ దశమి (దసరా), నవంబర్ 8న దీపావళి, డిసెంబర్ 25న క్రిస్మస్ సెలవులు ఇచ్చారు. దీంతో సాధారణ సెలవులు ముగుస్తాయి. వీటిలో ఫిబ్రవరి 15న మహాశివరాత్రి, నవంబర్ 8న దీపావళి ఆదివారాలు రావడంతో ప్రత్యేక సెలవులేమీ ఉండవు. వీటితో పాటు ఆప్షనల్ హాలిడేస్ అదనంగా ఉంటాయి.



## గ్రామపంచాయతీలకు రావలసిన రిజిస్ట్రేషన్
# స్టాంప్ డ్యూటీ విడుదల చేయండి

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామపంచాయతీలకు రావలసిన రు.1000 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తక్షణమే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం కమీషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో కమిషనర్ అంబేద్కర్‌ను కలిసి ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, కడప జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామపంచాయతీలలో నిధులు లేక గ్రామపంచాయతీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని కమిషనర్ అంబేద్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రభుత్వానికి రిలీజ్ చేయాలని లేఖ పంపామని త్వరలో నిధులు రిలీజ్ అవుతాయని పంచాయతీరాజ్ శాఖ ప్రతినిధులకు తెలిపారు.

## విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై
# నివేదికివ్వండి: రాయపాటి శైలజ

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీ సత్యసాయి జిల్లాలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ స్పందించారు. బాలిక ఆత్మహత్యకు ప్రేరేపిత అంశాలపై సత్యసాయి జిల్లా ఎస్పీకి ఫోన్‌చేసి వివరాలు ఆరా తీశారు. పోలీసులు కేసు నమోదు చేయడంలో అలసత్వం లేదని ఎస్పీ వివరణ ఇవ్వగా, బాధిత మైనర్ విద్యార్థిని ఫిర్యాదిచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు పోలీసు సమగ్ర దర్యాప్తు నివేదికను అందజేయాలని రాయపాటి శైలజ కోరారు. అలాగే బాలిక మృతిపై తల్లిదండ్రుల అనుమానాల్ని నివృత్తి చేయాలని ఎస్పీని ఆదేశించారు. మైనర్లను వేధించే కీచకుల భరతం పట్టడానికి వెనుకాడబోమని రాయపాటి శైలజ హెచ్చరించారు.



## ఆర్టీసి బస్సులో బంగారపు వస్తువులు చోరీ
# నిందితురాలు అరెస్ట్

జగ్గయ్యపేట, డిసెంబరు 4, ప్రభాతవార్త: ఏపిఎస్ ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తూ దాదాపు రూ.7 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, వెండి పట్టీలు చోరీచేసిన మహిళను ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట సర్కిల్ పోలీసు సిబ్బంది అరెస్ట్‌చేశారు. చోరీ సంఘటన వివరాలను సిఐ వెంకటేశ్వర్లు, చిల్లకల్లు ఎస్ఐ సూర్యశ్రీనివాస్ వెల్లడించారు. ఈనెల 2వ తేదీన విజయవాడ నుండి కంచికచర్ల వైపు ప్రయాణిస్తున్న ఆర్టీసి బస్సులో శొంఠి అమలేశ్వరి అనే ఫిర్యాదికి చెందిన బంగారు ఆభరణాలు, వెండి పట్టీలు గల హ్యాండ్ బ్యాగ్‌ను కంచికచర్ల మండలం ఎస్ అమరవరం గ్రామానికి చెందిన పాలపర్తి విశాలాక్షి (22) చాకచక్యంగా చోరీచేసి కంచికచర్లలో బస్సు దిగినట్లు సిసి కెమేరాల్లో రికార్డు చేసిన దృశ్యాల ఆధారంగా నేరపరిశోధన చేశారు. రెండు రోజుల వ్యవధిలోనే నేరాన్ని ఛేదించారు. జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు, చిల్లకల్లు ఎస్ఐ టి సూర్యశ్రీనివాస్, ఎస్ఎన్ఎస్ మణికంఠ, సిబ్బంది చేసిన పరిశోధనపట్ల నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు, రూరల్ డిసిపి బి లక్ష్మీనారాయణల పర్యవేక్షణలో నందిగామ డివిజన్ ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహించినట్లు సిఐ వెంకటేశ్వర్లు వివరించారు. కాగా తక్కువ సమయంలో కేసు గుట్టును కనిపెట్టి బంగారం, వెండిని స్వాధీనపర్చుకున్న సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

**దండకారణ్య స్పెషల్ జోన్‌కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ**



విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి :హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్ అని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఈ మేరకు దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. ఈ లేఖ సామాజిక మాధ్యమాల్లో విస్తృతం ట్రెండ్ అవుతుంది. "హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్ చికిత్స కోసం విజయవాడకు వెళ్లారు. ఏపీకి చెందిన కలప వ్యాపారులతో కలిసి వెళితే పట్టుకున్నారు. కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లే వాళ్లు దొరికిపోయారు. వారం రోజులపాటు చిత్రహింసలకు గురి చేసి పోలీసులు చంపేశారు. ఈ ఎన్‌కౌంటర్‌పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి" అని ఆ లేఖలో మావోయిస్టు పార్టీ పేర్కొంది.

05-12pg12 ONG_05-12pg10.qxd 04/Dec/25 10:02 PM Page 1





## పట్టుబిగించిన న్యూజిలాండ్

### వెస్టిండిస్‌పై 481 రన్స్ ఆధిక్యం

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ 3వ రోజు 481 పరుగుల ఆధిక్యాన్ని పెంచుకుంది. క్రైస్ట్‌చర్చ్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ పట్టుబిగించింది. టామ్ లాథమ్ (145), రచిన్ రవీంద్ర (176) భారీ శతకాలతో కదంతొక్కడంతో మూడో రోజు గురువారం ఆట ముగిసే సమయానికి 481 పరుగుల ఆధిక్యంలో ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు స్కోర్ 4 వికెట్లు కోల్పోయి 417గా ఉంది. విల్ యంగ్ (21), బ్రేస్‌వెల్ (6) క్రీజులో ఉన్నారు. విండీస్ బౌలర్లలో రోచ్, షీల్డ్స్‌కు తలో 2 వికెట్లు దక్కాయి. అంతకు ముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 167 పరుగులకే ఆలౌట్ అయింది. చంద్రపాల్ (52), హోప్ (56) మాత్రమే అర్ధ సెంచరీలతో రాణించారు. జేకబ్ డఫీ 5 వికెట్లు తీసి వెస్టిండీస్‌ను కుప్పకూల్చాడు. హెన్రీ 3, ఫౌల్క్స్ 2 వికెట్లు తీశారు. దీనికి ముందు న్యూజిలాండ్ కూడా తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోర్‌కే (231) ఆలౌట్ అయింది. కేన్ విలియమ్సన్ (52), బ్రేస్‌వెల్ (47) ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో న్యూజిలాండ్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. విండీస్ బౌలర్లు తలా చెయి వేసి న్యూజిలాండ్‌ను తక్కువ స్కోరుకు పరిమితం చేశారు.



## రూట్ వీరోచిత సెంచరీ

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ ఆస్ట్రేలియా గడ్డపై తన టెస్టు సెంచరీ నిరీక్షణకు తెరదించాడు. గత 12 ఏళ్ల ప్రయత్నాన్ని ఎట్టకేలకు నెరవేర్చుకున్నాడు. యాషెస్ సిరీస్ 2025-26లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా గురువారం ఆసిస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో రూట్ సెంచరీతో చెలరేగాడు. కీలక సమయంలో క్రీజులోకి వచ్చిన రూట్ జట్టు బాధ్యతను తన భుజాలపై వేసుకున్నాడు. ఓపెనర్ జాక్ క్రాలీతో కలిసి స్కోర్ బోర్డును పరుగులెట్టించాడు. ఈ క్రమంలో రూట్ 181 బంతుల్లో తన 40వ టెస్టు సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా ఇది అతడికి 59వ అంతర్జాతీయ సెంచరీ. యాషెస్ రెండో టెస్టు తొలి రోజు ఆటలో కంగారుల జట్టుపై ఇంగ్లండ్ పై చేయి సాధించింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు నష్టానికి 329 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో రూట్‌తో పాటు, ఆర్చర్ (32 నాటౌట్) ఉన్నాడు. వీరిద్దరూ పదో వికెట్‌కు 61 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. మిచెల్ స్టార్క్ నిప్పులు చెలరేగడంతో ఇంగ్లండ్ తొలి రోజే ఆలౌట్ అయినట్లు కన్పించింది. కానీ రూట్, ఆర్చర్ ఆఖరి వికెట్ కోల్పోకుండా పోరాడారు. ఆసిస్ బౌలర్లలో స్టార్క్ మరోసారి 6 వికెట్లు పడగొట్టగా, నసీర్, బోలాండ్ తలా ఒక వికెట్ సాధించారు.

### మహిళల వరల్డ్ కప్‌లో..

## భారత్ ఓటమి

### 1-3 తేడాతో జర్మనీ విజయం

**న్యూఢిల్లీ:** జూనియర్ మహిళల ప్రపంచ కప్ 2025 లో భారత్‌కు ఎదురుదెబ్బ తగిలింది. శాంటియాగోలో మహిళల ప్రపంచ కప్ క్యాంపెయిన్‌లో భారత హాకీ జట్టు తమ రెండో మ్యాచ్‌లో జర్మనీతో 1-3 తేడాతో ఓటమి పాలైంది. భారత్ తరపున హీనా బానో (58వ నిముషం) ఏకైక గోల్ చేసింది. జర్మనీ తరఫున లీనా ఫ్రెరిచ్స్ (5), అన్నీకా స్కోన్‌హాఫ్ (52), మార్టినా రీసెనెగర్ (59) స్కోర్‌షీట్‌లో నిలిచారు. ఈ పోటీలో జర్మనీ తొలి గోల్స్‌లో భారత్‌ను వెనుకకు నెట్టి 5 వ నిమిషంలోనే పెనాల్టీ స్ట్రోక్‌ను అందుకుంది. లీనా ఫ్రెరిచ్స్ (5) జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించింది. ప్రారంభంలో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ రెండవ క్వార్టర్‌లో సమం చేసే దిశగా భారత్ యత్నించింది. మరో పెనాల్టీ స్ట్రోక్‌తో, రెండవ అర్ధభాగం ముగిసే సమయానికి జర్మనీ తమ ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకుంది. తీవ్రమైన మూడు క్వార్టర్ల తర్వాత, ఆట వేగం కొద్దిగా తగ్గింది, చివరి క్వార్టర్‌లోకి అడుగుపెట్టే సమయానికి భారత్ 1 గోల్ చేసినా వెనుకబడి ఉంది. స్కోర్‌లను సమం చేసే గోల్ కోసం భారత ఆటగాళ్లు ప్రయత్నించి మరో పెనాల్టీ కార్నర్ నుండి దగ్గరగా వచ్చారు. కానీ గోల్ చేయలేకపోయారు. చివరికి అన్నీకా స్కోన్‌హాఫ్ (52) ట్యాప్ఇన్ చేయడంతో జర్మనీ తమ ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకుంది. సమయం ముగియడంతో, పెనాల్టీ కార్నర్ నుండి సకాలంలో గోల్‌ను గోల్‌గా మార్చిన హినా బానో (58) సహాయంతో భారత్ స్పందించింది. అయితే, మార్టినా రీసెనెగర్ (59) జర్మనీ తరపున మూడో గోల్ చేయడంతో, ఈ పోటీలో జర్మనీకి మూడు పాయింట్లు లభించి విజయం సాధించింది.





### ఇండియన్ టూర్ స్క్వాష్‌లో..

## సెమీస్‌కు భారత్

**న్యూఢిల్లీ:** ఇండియన్ టూర్ 4 స్క్వాష్‌లో నలుగురు భారతీయులు సెమీస్ చేరుకున్నారు. హెచ్‌సిఎల్ స్క్వాష్ ఇండియన్ టూర్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఐదు గేమ్‌ల థ్రిల్లర్‌లో మాజీ ప్రపంచ 10వ ర్యాంకర్ జోష్నా చిన్నప్ప ఈజిప్టు రెండవ సీడ్ నార్డిన్ గరాస్‌ను ఓడించింది. దీంతో నలుగురు భారతీయులు చివరి నాలుగు దశకు చేరుకున్నారు. ప్రస్తుత పురుషుల, మహిళల ఛాంపియన్లు వేలవన్ సెంథిల్‌కుమార్, అగ్రశ్రేణి అనాహత్ సింగ్ వరుస గేమ్‌ల విజయాలు నమోదు చేసి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. పురుషుల రెండవ సీడ్ వీర్ చోత్రాని నిష్క్రమించాడు. ప్రపంచ 46వ ర్యాంకర్ సెంథిల్‌కుమార్ శ్రీలంకకు చెందిన రవిందు లక్షి ని 11-7, 11-8, 11-7 తేడాతో ఓడించగా, ప్రపంచ 29వ ర్యాంక్‌లో ఉన్న ఢిల్లీ టీనేజర్ అనహత్, భారత టాప్ సీడ్ జట్టుకు మొదటి రౌండ్ బైలు లభించడంతో ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో తమరా హోల్జ్‌బౌరోవా (చెక్ రిపబ్లిక్)ను 11-7, 11-7, 11-7 తేడాతో ఓడించింది. మహిళల మాజీ ప్రపంచ 10వ ర్యాంక్ క్రీడాకారిణి జోష్నా చిన్నప్ప, మహిళల ఆరో సీడ్ తన్వి ఖన్నా, పురుషుల రెండో సీడ్ వీర్ చోత్రాని కూడా చివరిఎనిమిది స్థానాల్లోకి ప్రవేశించిన ఇతర భారతీయులుగా ఉన్నారు.

## ఇద్దరి వల్లే భారత్‌కు ఓటమి

### చెత్త ఫీల్డింగ్.. లోయరార్డర్ బ్యాటింగ్ విఫలం

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో రెండో వన్డేలో టీమిండియా ఓటమిని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. 358 పరుగుల భారీ స్కోర్ చేసిన తర్వాత కూడా ఓడిపోవడం ఏంటని మండిపడుతున్నారు. విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమై శతకాలతో చెలరేగినా, తొలి వన్డే కంటే 9 పరుగులు అదనంగా చేసినా విజయం దక్కకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్యూ ఫ్యాక్టర్‌తో పాటు లోయరార్డర్ బ్యాటింగ్ వైఫల్యం, చెత్త ఫీల్డింగ్, టాస్ ఓడిపోవడం టీమిండియా ఓటమికి ప్రధాన కారణాలని బిసిసిఐ విశ్లేషించింది. ఇందుకు స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లపై విమర్శలు కురుస్తున్నాయి. చివర్లో ఈ ఇద్దరూ దూకుడుగా ఆడి పరుగులు చేయకపోవడం వల్లే టీమిండియా ఓడిపోయింది. జడేజా, సుందర్ దూకుడుగా ఆడి ఉంటే భారత్ 380, 400 పరుగుల లక్ష్యం నమోదు చేసేదని అప్పుడు భారత విజయవకాశాలు మెరుగయ్యేవి.. అలాగే పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా లేకపోవడం టీమిండియాకు నష్టం చేసింది. 39 ఓవర్లు పూర్తయ్యేసరికి భారత్ 3 వికెట్లకు 284 పరుగులతో బలమైన స్థితిలో నిలిచింది. భారత బ్యాటింగ్ జోరును చూసి ఈజీగా 400 పరుగులు చేస్తుందని అంతా అనుకున్నారు. అయితే చివరి 11 ఓవర్లలో భారత్ కేవలం 74 పరుగులు మాత్రమే చేసింది. ఫినిషర్ పాత్ర పోషించాల్సి న జడేజా 27 బంతుల్లో 24 పరుగులే చేశాడు. వాషింగ్టన్ సుందర్ 8 బంతుల్లో 1 పరుగే చేసి వెనుదిరిగాడు. రాహుల్ ఒక్కడే 43 బంతుల్లో 66 పరుగులు చేశాడు. జడేజా కూడా అతనికి సహకారం అందించి ఉంటే భారత్ 20, 30 పరుగులు అదనంగా చేసి ఉండేది. లోయార్డర్ వైఫల్యం ఓటమికి కారణమైంది. లోయరార్డర్‌లో ఆడింది జడేజా, సుందర్‌లు మాత్రమే. ఈ మ్యాచ్‌లో విపరీతమైన మంచు ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయడం చాలా కష్టంగా మారింది. దీంతో అంపైర్లు బంతిని మార్చారు. ఇక టాస్ కీలక పాత్ర పోషించింది. కోహ్లీ, రుతురాజ్ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. మంచి టెంపో అందించారు. అయినా టాస్ ఓడటం, ఫీల్డింగ్‌లో కూడా తప్పిదాలు చేయడం, కొన్ని పరుగులును ఆపలేకపోవడం కూడా మరికొన్ని కారణాలుగా ఉన్నాయి.



## యుఎఇ నుంచి భారత్‌కు భారీ జమలు!

**అబూదాబి, డిసెంబరు 4:** డాలరుతో రూపాయి చెలామణి గణనీయంగా పతనం కావడంతో గల్ఫ్‌దేశాల్లోని భారతీయులు స్వస్థలాలకు నగదు జమలు ఒక్కసారిగా పెంచేసారు. మారకంలో రూపాయిలు ఎక్కువ స్తుండటంతో ప్రముఖ గల్ఫ్ దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచే ఎక్కువ జమలు అందుతున్నాయి. భారత రూపాయి విలువలు భారీగా పతనం కావడంతో, అక్కడ నివసిస్తున్న ప్రవాస భారతీయులు స్వదేశానికి పంపే డబ్బు (రెమిటెన్స్‌లు) ఏకంగా మూడింతలు పెరిగినట్లు గల్ఫ్‌పత్రిక ఒకటి వెల్లడించింది. ప్రస్తుతం ఒక యుఎఇ దిర్హమ్‌కు 24.5 భారత రూపాయల మారకం విలువ లభిస్తుండటంతో, ఇదే సరైన సమయమని భావించి ఎన్నారైలు పెద్ద మొత్తంలో డబ్బు పంపుతున్నారు. యుఎఇ కరెన్సీ అయిన దిర్హమ్‌ను రూపాయితో మార్చుకున్నప్పుడు గతంలో కంటే ఎక్కువ మొత్తం చేతికి వస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నామని అక్కడి భారతీయులు చెబుతున్నారు. షార్జాలో నివసించే ఆరిఫ్ ఖాన్ అనే వ్యక్తి మాట్లాడుతూ, ప్రతినెలా 1,200 నుంచి 1,500 దిర్హమ్‌లు పంపేవాడినని, కానీ రూపాయి పతనం కారణంగా ఈసారి 4,500 దిర్హమ్‌లు పంపినట్లు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయివిలువ రికార్డు కనిష్ఠా నికి పడిపోయింది. విదేశీ పెట్టుబడులు వెనక్కివెళ్లడం, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితివంటి కారణాలతో రూపాయి బలహీనపడుతోంది. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక దశలో రూపాయి విలువ 28 పైసలు క్షీణించి 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి చేరింది. ఈ పతనం మరికొంత కాలం కొనసాగవచ్చని, రూపాయి విలువ 91 మార్కునుకూడా తాకే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.




## కొనసాగుతూనే ఉన్న రూపాయి పతనం!

**ముంబయి, డిసెంబరు 4:** అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల నేపథ్యంలో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ పతనం కొనసాగుతూనేఉంది. ముందురోజు చరిత్రలో తొలిసారిగా 90 మార్కును దాటిన రూపాయి, ఇవాళ్టి ట్రేడింగ్‌లో మరో 22 పైసలు నష్టపోయి మరింత బలహీనపడింది. గత ముగింపు 90.19తో పోలిస్తే, గురువారం ఉదయం 90.41 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. విదేశీ సంస్థాగత పెట్టుబడి దారులు (ఎఫ్ఐఐలు) భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి వరుసగా పెట్టుబడులను ఉపసంహరించుకోవడం, భారత్అమె రికా వాణిజ్య ఒప్పందంపై స్పష్టత లేకపోవడం వంటి కారణాలు రూపాయిపై తీవ్ర ఒత్తిడికి కారణమవుతున్నాయని మార్కెట్ నిపుణులు అంచనావేసారు. బుధవారం ఒక్కరోజే ఎఫ్ఐఐలు రూ. 3,692 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఇదే సమయంలో దేశీయ సంస్థాగత పెట్టుబడి దారులు (డీఐఐలు) రూ. 4,730 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. రూపాయి విలువ ఇంతలా పడిపోతున్నప్పటికీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఇప్పటివరకు పెద్దగా జోక్యం చేసుకోకపోవడం కూడా పతనానికి ఒక కారణంగా కనిపిస్తోంది. రాబోయే ద్రవ్యపరపతి విధాన సమీక్షలో ఆర్‌బీఐ ఈ విషయంపై దృష్టి సారించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. స్వల్ప కాలంలో ప్రతికూలతలు ఉన్నప్పటికీ, దేశంలో బలమైన ఆర్థిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం, కంపెనీల ఆదాయాలు మెరుగుపడటం వంటి సానుకూల అంశాలు మధ్యకాలంలో మార్కెట్‌కు మద్దతుగా నిలుస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## నష్టాలనుంచి లాభాల్లోకి సెన్సెక్స్, నిఫ్టీ

### ఐటిషేర్ల కొనుగోళ్ల మద్దతు..



**ముంబయి, డిసెంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు నాలుగు రోజుల వరుస నష్టాలనుంచి రికవరీ అయ్యాయి. గురువారం జరిగిన ట్రేడింగ్‌లో సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి. ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు, అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి బలపడటం మార్కెట్లకు కలిసొచ్చింది. శుక్రవారం వెలువడనున్న ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ నిర్ణయం నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో లాభాలు పరిమితంగానే ఉన్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 158.5 పాయింట్లు లాభపడి 85,265.32 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 47.75 పాయింట్లు పెరిగి 26,033 వద్ద ముగిసింది. సెక్టార్ల వారీగా చూస్తే నిఫ్టీ ఐటీ సూచీ అత్యధికంగా 1.4 శాతం లాభపడింది. రియల్టీ, ఎఫ్ఎంసీజీ, ఆటో, ఫార్మా రంగాలు కూడా రాణించాయి. మరోవైపు, నిఫ్టీ మీడియా సూచీ 1.45శాతం నష్టపోయింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. బ్రాడర్ మార్కెట్లలో మాత్రం బలహీనత కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 స్వల్పంగా నష్టపోగా, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.24 శాతం క్షీణించింది. సెన్సెక్స్ షేర్లలో టిసిఎస్, భారత్ ఎలక్ట్రానిక్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్ ప్రధానంగా లాభపడగా రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్ నష్టపోయాయి. ఇక ఫారెక్స్ మార్కెట్లో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 28 పైసలు బలపడి 89.91 వద్ద ట్రేడ్ అయింది. ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై కొత్త ఆశలతో ఐటీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించిందని విశ్లేషకులు తెలిపారు.



## సిబ్బంది కొరతతో 170కిపైగా ఇండిగో సర్వీసులు రద్దు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** దేశంలోని అతిపెద్ద బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగోకు సిబ్బందికొరత కారణంగా సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. గురువారం కూడా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో పెద్ద సంఖ్యలో విమానాలను రద్దు చేయడంతో వేలాది మంది ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో ఇండిగో కార్యకలాపాలు స్తంభించాయి. గురువారం ఉదయం ఢిల్లీ నుంచి బయలుదేరాల్సి న 30కి పైగా విమానాలు, హైదరాబాద్‌లో సుమారు 33 విమానాలు రద్దయ్యాయి. నేడు దేశవ్యాప్తంగా 170కిపైగా ఇండిగో విమానాలు రద్దయినట్లు తెలుస్తోంది. అవకాశం ఉంది. ముందురోజు కూడా నాలుగు ప్రధాన నగరాల్లో కలిపి దాదాపు 200 సర్వీసులను నిలిపివేశారు. విమానాల రద్దుపై స్పందించిన ఇండిగో సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగిందని అంగీకరిస్తూ, ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. ఊహించని కార్యాచరణసవాళ్లు, సాంకేతికలోపాలు, శీతాకాలం షెడ్యూల్ మార్పులు, సిబ్బంది రోస్టరింగ్‌కు సంబంధించిన కొత్త నిబంధనలు కారణాలు తమ కార్యకలాపాలపై ప్రభావం చూపాయని తెలిపింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు రాబోయే 48 గంటల పాటు షెడ్యూళ్లలో సర్దుబాట్లు చేస్తున్నామని, త్వరలోనే సేవలను సాధారణ స్థితికి తీసుకొస్తామని పేర్కొంది. విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) రంగంలోకి దిగింది. విమానాల రద్దుకు గల కారణాలపై పూర్తి నివేదిక సమర్పించాలని, ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించాలని ఇండిగోను ఆదేశించింది. నవంబర్ నెలలో ఏకంగా 1,232 విమానాలను ఇండిగో రద్దు చేసినట్లు డీజీసీఏ తెలిపింది. వీటిలో 755 విమానాలు సిబ్బంది కొరత, ఎఫ్‌డిటిఎల్ నిబంధనల వల్లే రద్దయ్యాయని పేర్కొంది. 84.1 శాతంగా ఉన్న ఇండిగో ఆన్ టైమ్ పనితీరు నవంబరుకు 67.7 శాతానికి పడిపోయింది.



## 341% రిటర్నులు తెచ్చిన గోల్డ్‌బాండ్స్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** పసిడిబాండ్లలో పెట్టుబడులు పెట్టినవారికి ఇటీవలి కాలంలో పెరుగుతున్న పసిడిధరలు కనకవర్షం కురిపిస్తోంది. 8 ఏళ్లక్రితం పసిడిబాండ్లు కొన్నవారికి రికార్డుస్థాయి లాభాలు అందించాయి. రిడెంప్షన్‌కు వచ్చిన అన్నిబాండ్లదీ అదే తీరులోఉంది. 2017 డిసెంబరు 4న జారీచేసిన 2017-18 సిరీస్-10కు సంబంధించిన తుది రిడెంప్షన్ ధరను ఆర్బీఐ ప్రకటించింది. అప్పట్లో పెట్టుబడి పెట్టినవారికి 341శాతం రిటర్నులు వచ్చాయి. ఈ సిరీస్ బాండ్లు 2017 నవంబరు 27,28 తేదీల్లో కొనుగోలుకుతెచ్చారు. డిసెంబరు 4తేదీని సెటిల్‌మెంట్‌తేదీగావెల్లడించారు అప్పట్లో గ్రాము బంగారంధర రూ.2961గా నిర్ణయించారు. ఎనిమిదేళ్ల కాలపరిమితి పూర్తికావడంతో తాజాగా మెచూరిటీకి వచ్చిన ఈ బాండ్లు భారీ రిటర్నులు తెచ్చాయి. 999స్వచ్ఛత కలిగిన గ్రాము బంగారం రూ.12,820గా నిర్ణయించింది. కొనుగోలు ధరను మినహాయిస్తే ఒక్కో గ్రాముపై రూ.9901 రిటర్నులువచ్చాయి. అప్పట్లో రూ.1లక్ష పెట్టుబడిపెడితే వారికి ఇపుడు రూ.4.41 లక్షలు అవుతున్నది. భౌతికంగా బంగారం కొనుగోళ్లను తగ్గించే లక్ష్యంతో 2015 నవంబరులో కేంద్రం ఈ గోల్డ్‌బాండ్‌స్కీం తెచ్చింది. కాలపరిమితి 8 ఏళ్లు.గ్రాముధర నిర్ణయించేందుకు రిడెంప్షన్ ముందు వారం చివరిమూడు రోజులు ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ సగటుధరను పరిగణనలోనికి తీసుకుంటారు.

## అత్యంత సురక్షిత బ్యాంకుల్లో ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ!

### జాబితాను ప్రకటించిన రిజర్వుబ్యాంకు



**ముంబయి, డిసెంబరు 4:** ప్రస్తుతం ఆర్థికసంవత్సరంలో అత్యంత సురక్షితంగా పనితీరుకనబరిచిన బ్యాంకుల జాబితాను ప్రకటించింది. మరోసారి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ ఈ జాబితాలో చోటుసాధించాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన బ్యాంకులుగా దీనిని ఆర్బీఐ ధ్రువీకరించింది. అంటే వీటినే అత్యంత సురక్షితమైన బ్యాంకులుగా గుర్తించింది. దేశ ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమైనవని ఎలాంటి వైఫల్యాలు సంభవించినా,సమస్య తలెత్తినా అప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థపైనా తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపించగలదు. ఈ బ్యాంకుల స్థిరత్వం నిర్ధరించేందుకు, ఆర్థిక పరంగా అన్ని ఆటంకాల్ని తట్టుకునేందుకు రెగ్యులేటరీ నిబంధనలు కూడా వీటిల్లో కాస్త కఠినంగానే ఉంటాయి. 2014లో తొలిసారిగా ఆర్బీఐ ఈ డీ సిబ్ ఫ్రేమ్‌వర్క్ ప్రవేశపెట్టింది. 2015 నుంచి దేశంలోని కీలక సంస్థల్ని గుర్తిస్తూ వస్తోంది. బ్యాంకుల నుంచి సేకరించిన డేటా ఆధారంగా దీనిని ఆర్బీఐ రూపొందిస్తుంటుంది. మొదటిసారిగా ఇందులో ఎస్బీఐనే అదే సంవత్సరం చేరింది. తర్వాత 2016లో ఐసిఐసిఐ బ్యాంక్ చేరింది. 2017లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఈ లిస్టులో చేరింది.

ఇవి అధిక స్థాయి మూలధనాన్ని కలిగి ఉండాలి. ఇంకా ప్రత్యేకంగా అదనపు కామన్ ఈక్విటీ టైర్ 1 (సిఇటి1) మూలధనం నష్టాల్ని సమర్థంగా నిర్వహించేందుకు, రిస్క్‌ను తట్టుకునేందుకు ఉండాలి. అంటే సురక్షిత బ్యాంకులుగా ఉండాలంటే ఎలాంటి ఆర్థిక పర ఇబ్బందులు లేకుండా తగినంత మూలధనం కలిగి ఉండాలి. ఈ సిఇటి 1 ను బట్టే ఆర్థిక ఒత్తిళ్లను తటుకోగలిగి సురక్షితమైనవా కావా అనేది తెలుస్తుంది. ఆర్బీఐ డేటా ప్రకారం ఎస్బీఐ 0.80 శాతంతో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 0.40 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 0.20 శాతంతో ఉంది. ఇక ఈ బ్యాంకులే అత్యంత సురక్షితమైనవిగా నమ్మొచ్చు. దాని ప్రకారమే ఆ బ్యాంకుల్లో డబ్బు దాచొచ్చా వద్దా అనేది నిర్ణయించుకోవాలి. ఈ బ్యాంకులకే దేశవ్యాప్తంగా ఎక్కువగా కస్టమర్లు ఉంటారని చెప్పొచ్చు. కొన్ని బ్యాంకులు దివాలా తీస్తుంటాయి. అప్పుడు డబ్బు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps